స్థాపన 1925 జిల్లా నెం. H 15

# గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 13 సంచిక: 312 :: హైదరాబాద్ 14-12-1960 బుధవారం :: 6 పేజీలు: 7 నయాపైసలు

**శిశుసంక్షేమానికి పైలట్ ప్రాజెక్టు**

హైదరాబాద్, డిసెం 13: శిశువుల సంపూర్ణ సంక్షేమానికి ఒక పైలట్ ప్రాజెక్టును భారతీయ శిశు సంక్షేమమండలి ఆంధ్రప్రదేశ్ శాఖ వచ్చేసంవత్సరం పటంచెరువులో ప్రారంభిస్తుంది. 30 మైళ్ళ ప్రాంతంలోని సుమారు 10,000 మంది పిల్లల విషయమై యీ ప్రాజెక్టు శ్రద్ధ తీసుకొంటుంది. వైద్య, ప్రజారోగ్య, సంఘసేవ, ప్లానింగ్, విద్యాశాఖలు యీ కార్యక్రమాన్ని అమలుజరపడానికి సహకరిస్తాయి. ఈ ప్రాజెక్టు జయప్రదమైతే ఆ తరువాత మరికొన్ని చోట్ల అట్టి కేంద్రాలు నెలకొల్పబడుతాయి. శిశువు పుట్టినది మొదలు 16 వ ఏటవరకూ యీ ప్రాజెక్టులో శ్రద్ధ తీసుకోబడుతుంది. భారత ప్రభుత్వం వీటిని దేశమంతటా నెలకొల్పాలని సంకల్పిస్తున్నది. (ఎ. ఎస్. ఎస్)

**పశ్చిమ బెంగాల్ శాసనసభలో గందరగోళం**

కలకత్తా, డిసెం 13: సరిహద్దుల సూచీపిటిల్లు రాజ్యాంగ విరుద్ధమని సభ పక్షగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించినప్పుడు, ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్ యిప్పుడు భిన్నమైన మరో తీర్మానాన్ని తేవడంపై శ్రీ సిద్ధార్థ శంకర్ రే (స్వ) తెచ్చిన అభ్యంతరంపై జరిగిన చర్చలో ప్రతిపక్ష నాయకుడు జ్యోతిభాసు శ్రీ రే ముఖ్యమంత్రి డా॥ రాయ్‌పై కొన్ని పదాల్ని ప్రయోగించినందువలనంగా నేడు పశ్చిమబెంగాల్ శాసనసభలో కేకలు, పెడబొబ్బలతో కలత వాతావరణం ఏర్పడింది. ఆ మాటల్ని ఉపసంహరించుకోవాలని డా॥ రాయ్, కాంగ్రెసుసభ్యులు కోరారు. స్పీకర్ లోగడ తీర్మానం ఆమోదించబడిననాటి సభా కార్యక్రమాన్ని పరిశీలించి అప్పుడేమిజరిగిందో చూస్తానన్నారు.

# మూడో ప్రణాళికాంతానికి నాగార్జునసాగర్ ప్రధమదశ పూర్తి

## తెలంగాణాలో మద్యనిషేధం అమలు

### దశలవారీగా చేపట్టేఅవకాశాల పరిశీలన

హైద్రాబాదు, డిసెంబర్ 13

తెలంగాణా తొమ్మిది జిల్లాలలోను మద్యనిషేధాన్ని అమలు పరచడానికి తగుచర్యలతీసుకొనవలసినదిగా ఈప్రాంతంనుండిరాష్ట్ర శాసనసభకు ఎన్నికయిన 101 సభ్యులలో 51మంది తెలంగాణా ప్రాంతీయ కమిటీ చైర్‌మెన్‌కు ఒక మెమొరాండాన్ని అందజేశారు.

ఆంధ్ర ప్రాంతంలో మద్యనిషేధం అమలులో ఉన్నసంగతి పత్రికా పాఠకులు ఎరుగుదురు.

ఆంధ్రప్రదేశ్ ఏర్పరచబడిన అనంతరం తెలంగాణా ప్రాంతీయప్రయోజనాల పరిరక్షణకు ఏర్పరచబడిన ఈ కమిటీ ఈనెల తుదివారంలో సమావేశమైనప్పుడు ఈమద్యనిషేధ అంశం చర్చింపబడగలదు.

ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి అతి దీర్ఘకాలంనుండి తెలంగాణాలో కూడా మద్యనిషేధాన్ని అమలుపరచాలని కోరుతున్నది. ఆందోళన జరుపుకున్నది. మద్యనిషేధము సాంఘిక సమస్యలలో అతిప్రధానమైనది. సర్వోదయ మండలి తెలంగాణాప్రాంతంలో మద్యనిషేధాన్ని అమలు జరిపింపచేయుటకై తనఉద్యమాన్ని శీఘ్రతరం చేయడానికి ఈమండలి నాయకులలో ఒకరగు సాధుసుబ్రహ్మణ్యం ప్రజలను ఈసమస్యపై జాగరితం చేయడానికి విరళనదీతను బూసుటకు గూడా తమ జాంధను వ్యక్తీకరించారు. వచ్చేనెల రామన్న రిపబ్లిక్ దినోత్సవం నుండి జంట నగరాలలో త్రాగుడు ఉద్యమాన్ని మాన్పించుటకు ఈమండలి పానశాలలవద్ద పికెటింగ్ లాంటి కార్యక్రమాన్ని చేపట్టదలుస్తున్నదట. ప్రజలకు త్రాగుడువల్ల కలిగే బాధలు చెప్పి వారి మనస్సు మార్పించడానికి ప్రయత్నం జరుగుతుంది. సాధుసుబ్రహ్మణ్యం అధ్యక్షతన ఇందుకై ఒక సన్నాహక కమిటీ ఏర్పరచబడినది.

కృష్ణాజిల్లా నుండి నల్లగొండకు మార్చబడిన మునగాల పరగణాలో మద్యనిషేధాన్ని ఉంచుటకుమాత్రమే కాక ఆజిల్లాలోని మరో 25 గ్రామాలలో మద్యనిషేధం ప్రవేశపెట్టబడినది.

మద్యనిషేధం మంచి సాంఘిక సంస్కరణ. ఆహ్వానింపదగిన దేఅయినా దీని అమలుతో ప్రభుత్వ ఆదాయము తగ్గగలదు. తెలంగాణాలో త్రాగుడు కొనసాగుతున్నందున ప్రభుత్వానికి ఏటా రు.8 కోట్ల మేరకు ఆదాయమున్నది. మూడవ ప్రణాళికకై ఇంకా డబ్బు ప్రోగుచేసి అభివృద్ధి స్కీంల చేపట్టాల్సిన తరుణంలో ఇంతపెద్ద మొత్తంలోగల ప్రస్తుత ఆదాయాన్ని వదలుకొనడం శ్రేయస్కరం కాదేమో? అందువల్ల ఒకేమారుగాక దశలవారీగా ప్రభుత్వం ఈకార్యక్రమాన్ని చేపట్టడం సాధ్యమని ప్లానింగ్ కమిషన్ గూడా దీనికి అంగీకరించగలదని కేంద్రమద్యనిషేధ కమిటీ సభ్యులు శ్రీఉమ్మెత్తల కేశవరావుగారభిప్రాయ పడుతున్నారు. తొలుత ఈస్కీము పట్టణాలు నగరాలలో ప్రవేశపెట్టుతే వచ్చేనష్టం ఏటా రు. 2 కోట్ల మేరకు ఉండవచ్చును.

## శిఖరాగ్ర సమావేశం

### పునః ప్రారంభించ అమెరికా తీవ్రకృషి ?

హైద్రాబాదు, డిసెం 13

మద్రాసులోని అమెరికా కాన్సల్ జనరల్ డా॥ థామస్ సైమన్స్ నేడిక్కడఉస్మానియా విశ్వవిద్యాలయఆధ్వర్యంలోఏర్పాటు చేయబడిన ప్రాచ్య-పశ్చిమ వారోత్సవాల్ని ప్రారంభిస్తూ శిఖరాగ్రచర్చల్ని పునః ప్రారంభించడానికి తనదేశము తీవ్రకృషిని చేస్తున్నదన్నారు.

ఐక్యరాజ్య సమితిలో విశ్వాసం, ప్రపంచశాంతికయి కృషి విషయమై అమెరికా భారతదేశాలు ఒకేవిధమైన దృక్పథాన్ని కలిగిఉన్నవని ఆయన అన్నారు.

వైస్‌ఛాన్సలర్ శ్రీ డి. ఎస్. రెడ్డి అధ్యక్షత వహించారు.

ఈ వారోత్సవాల కార్యక్రమంలో భారతీయ సాహిత్యంపై చరిత్ర సంస్కృతి, అమెరికా చరిత్రలపై ఉపన్యాసాలు, బుద్ధుడు, అబ్రహాంలింకన్ జీవితాలపై ఫిల్ము ప్రదర్శనలు ఉంటాయి.

## అంతర్జాతీయ పరిస్థితిపై చర్చ

### రాజ్యసభలో డిసెంబరు 20న

న్యూఢిల్లీ, డిసెం 13

రాజ్యసభ అంతర్జాతీయ పరిస్థితిపై డిసెంబర్ 20న చర్చజరుపుతుంది. ప్రధాని నెహ్రూ 21వ తేదీన చర్చకు జవాబిసారు.

## ముందనుకొనుట్లు 1963 నాటికి ప్రాజెక్టు పూర్తికాదట

### నదికి ఇరువైపులా రెండు వ్యవసాయ పరిశోధనా కేంద్రాలు, 16 ప్రదర్శన క్షేత్రాలు నెలకొల్పనా సంకల్పం: వ్యవసాయ సంస్థ ఏర్పడాలని సూచన

హైద్రాబాద్, డిసెం 13

తృతీయ పంచవర్ష ప్రణాళికాంతానికి నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రథమదశ దాదాపు పూర్తిఅవుతుందని నేడిక్కడ అధికారికముగా తెలియజేయబడింది.

తృతీయ పంచవర్ష ప్రణాళికా కార్యక్రమంలో ప్రధానకుడికాలువను 135 మైళ్ళవరకూ, ప్రధాన ఎడమ కాలువను 108 మైళ్ళ వరకూ-పిల్లకాల్వలతోసహా-త్రవ్వాలనిసంకల్పించబడింది. పునాదులకు 864 అడుగుల ఎత్తుకు డాం ఉంటుంది.

1963-64 నాటికి ప్రాజెక్టునుపూర్తి చేయాలని ముందుఅనుకున్నారు. కానిడబ్బు సరిపోక ద్వితీయ ప్రణాళికా కాలంలో తగినంతమొత్తంకేటాయించబడక ఈఆశయం నెరవేరలేదు. అందువలన 1965-66 నాటికి ప్రాజక్టును పూర్తిచేసే కార్యక్రమం రూపొందించబడింది.

డాంలో నీరునిండగానే కాలువలు పొలాలకు నీటిని వెంటనే కొనిపోయే విధంగా డాం కాలువలు నిర్మించబడినవి.

ప్రస్తుత నిర్మాణ కార్యక్రమము ప్రకారం 1965-66నాటికి రెండుకాలువలకూ నీరు విడువబడుతుంది. ప్రాజెక్టు పూర్తయినప్పుడు 32 లక్షల ఎకరాల భూమిని సాగుచేస్తుంది. అందువలన ఎగువజిల్లాలలో 12 లక్షలటన్నుల ఆహారధాన్యాలు ఏటా ఉత్పత్తవుతాయి.

కాల్వలలోనికి నీటిని విడవడానికి చాలముందుగానే ప్రాజెక్టు ప్రాంతవ్యవసాయ సంస్థను ప్రత్యేకముగా నెలకొల్పాలని ప్రాజక్టు అధికార్లు సూచిస్తున్నారు. ఆ సంస్థ పంటల వ్యవస్థ, ఎరువుల సరఫరా, మంచి విత్తనాలు, ఆధునిక వ్యవసాయ పరికరాలు, క్రిమిహారులు, తిండిగింజల గోదాముల నిర్మాణం, పచ్చిఎరువుల ఉపయోగం, మార్కెటింగు సౌకర్యాల కల్పన మున్నగు అంశాల్ని గురించి ప్రచారం చేస్తుంది,

నదికి రెండువైపులా రెండు వ్యవసాయ పరిశోధనా కేంద్రాలనూ, 16 ప్రదర్శన క్షేత్రాల్ని నెలకొల్పాలని సంకల్పించబడుతున్నది. నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతానికి ఒక మాస్టర్ ప్రణాళిక అవసరమని ప్రాజెక్టు అధికార్లంటున్నారు. రాష్ట్రకార్యక్రమానికి సరిపడేటట్లు తృతీయ ప్రణాళికా కాలంలో వ్యవసాయశాఖ డైరెక్టర్ దానిని తయారు చేయాలని నిర్ణయించబడింది.

(పి. టి. ఐ.)

## పారిశ్రామిక సహకార శిక్షణ కోర్సు

### డిసెంబర్ 15 న రాజేంద్రనగర్‌లో ప్రారంభోత్సవం

హైద్రాబాద్, డిసెం 13

పారిశ్రామికసహకారం విషయమై నాలుగు మాసాల స్వల్పకాలిక శిక్షణ కోర్సుకు సహకార మంత్రి శ్రీకల్లూరి చంద్రమౌళి డిసెంబరు 15 వ తేదీన రాజేంద్రనగరు జిల్లాకు స్థాయి సహకార ఆఫీసర్ల శిక్షణ కేంద్రం వద్ద ప్రారంభోత్సవం చేస్తారు.

కేంద్ర వాణిజ్య పరిశ్రమలశాఖ ఏర్పాటుచేసే యీ కోర్సులో రాష్ట్ర పరిశ్రమలశాఖ, పారిశ్రామిక సహకార సంఘాల రిజిస్ట్రేషన్, అభివృద్ధికి సంబంధించిన శాఖలు, పారిశ్రామిక సహకార సంఘాలు నేరుగా నియమించిన సిబ్బందికి శిక్షణయిస్తుంది. కోర్సులో రెండు మాసాలు థియరీ, రెండు మాసాలు ప్రత్యక్ష శిక్షణ ఉంటుంది. సహకార చట్టం, సహకార సూత్రాలు, ఆచరణ, పారిశ్రామిక సహకారం, వ్యాపార నిర్వహణ, సహకార అకౌంట్స్ మున్నగు అంశాలు కోర్సులో ఉంటాయి.

ముందుగా 42 ఇద్దరు అభ్యర్థులు-34 గురు మద్రాసువారు, 8 మంది ఆంధ్రప్రదేశ్ వారు యీ కోర్సులో చేరుతారు. ఈ రెండూగాక మహారాష్ట్ర, గుజరాత్‌ల అభ్యర్థుల్నికూడ స్వీకరించాలని సంకల్పించబడింది.

## గృహ వసతికి రు. 140 కోట్లు

### తృతీయప్రణాళికలో కేటాయించ బడవచ్చు

న్యూఢిల్లీ, డిసెం 13

కేంద్ర గృహ వసతి మంత్రి శ్రీ కె. సి. రెడ్డి ఇక్కడ పార్లమెంట్ సలహా సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ తృతీయ ప్రణాళికా కాలంలో వివిధ గృహవసతి పథకాల అమలుకు రు. 140 నుండి 144 కోట్లు కేటాయించబడవచ్చునన్నారు. ఇదిగాక టౌన్ ప్లానింగ్, రాష్ట్రాల గృహవసతి పథకాల క్రింద రు. 3 కోట్ల 49 లక్షల మొత్తం ఖర్చవుతుంది.

ప్రథమ, ద్వితీయ ప్రణాళికలలో గృహవసతికి రు. 122కోట్ల 50 లక్షలే కేటాయించ బడినవి.

తృతీయ ప్రణాళికా కాలంలో సబ్సిడైజ్‌డ్ పారిశ్రామికగృహవసతి పథకానికి రు. 30 కోట్లు, తక్కువ దాయవర్గాల గృహవసతి పథకానికు రు. 31 కోట్లు కేటాయించ బడచ్చు.

## ప్యారిస్‌కు జనరల్ డిగాలీ ప్రయాణం

బోన్, డిసెం 13

ఫ్రాన్సు అధ్యక్షుడు డిగాలీ అల్జీరియాలో ఐదురోజులు పర్యటించి విమానంలో నేడు ప్యారిస్‌కు బయలుదేరారు. ఆయన తన పర్యటనను 24 గంటలు తగ్గించుకొన్నారు.

.....

## యు. పి. చెరకు సెస్ చట్టం

కొత్తఢిల్లీ, డిసెం 13

యు. పి. చెరకు సెస్ చట్టము రాజ్యాంగ వ్యతిరేకమైనదిగా సుప్రీం కోర్టు కాన్‌స్టిట్యూషన్ బెంచి తీర్పు ఇచ్చినది.

వివేకవర్ధిని కళాశాల ప్లానింగు ఫోరంకు చెందిన విద్యార్థులకు విద్యార్థులలో పొదుపుపథకాలను ఎక్కువగా అమ్మినందుకు జాతీయ సేవింగ్సు (ఆంధ్రప్రదేశ్) డైరెక్టర్ బహుమతులిస్తున్నప్పటి చిత్రం.

## దంపుడు బియ్యం ఆరోగ్యానికి మంచివి

### దంపుడు బియ్యం పరిశ్రమను ప్రోత్సహించడం వలన అనేక మందికి ఉద్యోగం కల్పించవచ్చునని శ్రీ టి. బి. భట్ వివరణ

హైద్రాబాద్, డిసెం 13

ఆంధ్రప్రదేశ్‌లో దంపుడు బియ్యం పరిశ్రమలో నిమగ్నమయిన సంస్థలప్రతినిధుల రెండు రోజుల సమావేశం నేడిక్కడ ప్రారంభమైనది.

ఖాది, గ్రామ పరిశ్రమల కమిషన్ (బొంబాయి)లో దంపుడు బియ్యం పరిశ్రమ డైరెక్టర్ శ్రీ టి. బి. భట్ అధ్యక్షతవహించారు. రాష్ట్రలఘుపరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ ప్రారంభోత్సవం చేశారు. 115 సహకార సంఘాలతో సహా 145 సంస్థలు రాష్ట్రంలో ఈ పరిశ్రమలో పాల్గొంటున్నవి.

ఈ సమావేశం పరిశ్రమకు ఆర్థిక సహాయం, పరికరాల సరఫరా, నిల్వ సౌకర్యాలు, గ్రామోద్యోగ భండారులు, మార్కెటింగ్ డిపోలఏర్పాటు, బియ్యపుమిల్లులకువర్మిట్లు, లైసెన్సుల్ని జారీచేయడం, ఆసుపత్రులు, ప్రభుత్వ శాఖలలో మిల్లు బియ్యం వాడకాన్ని తగ్గించి దంపుడు బియ్యాన్ని వాడేటట్లు చేయడంలాటి సమస్యల్ని చర్చిస్తుంది.

శ్రీ కొండా లక్ష్మణ్ సమావేశాన్ని ప్రారంభిస్తూ దేశంలోకెల్లా ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ బియ్యపు మిల్లులున్నవనీ, అదే రాష్ట్రములో దంపుడు బియ్యం పరిశ్రమకు అవరోధముగా ఉన్నదనీ అన్నారు. అయినా యీ పరిశ్రమ విషయమై తగినంత అభివృద్ధి జరిగింది. 1959-60 సంవత్సర కాలంలో లక్ష బెంగాల్ మండల బియ్యం దంపించబడినవి. అంతకు ముందు సంవత్సరం 90 వేల మండే దంపించబడినవి. ఈ పరిశ్రమ 3,168 మందికి పూర్తిగానూ, 1605 మందికి కొంతవరకూ పనికల్పిస్తుంది.

ఆయన పరిశ్రమను ఎదుర్కొంటున్నసమస్యల్ని క్లుప్తంగా ప్రస్తావించి ఖాది, గ్రామ పరిశ్రమల బోర్డు నిల్వ సౌకర్యాల్ని కల్పించాలన్నారు. పంచాయతీ సమితి జిల్లాకును ఒక యూనిట్‌గా స్వీకరించి దంపుడు బియ్యం ఉత్పత్తి, మార్కెటింగ్ పనుల్ని నిర్వహించాలన్నారు. ఈ పరిశ్రమలో నిమగ్నమై ఉండి ఇంతవరకూ సహకార వ్యవస్థలో లేని సంస్థలు క్రమేణా సహకార సంఘాలుగా మారగలవు.

శ్రీ భట్ తన అధ్యక్షోపన్యాసములో దంపుడు బియ్యం ఆరోగ్యానికి మంచిదన్నారు. దంపుడు బియ్యం పరిశ్రమను ప్రోత్సహించడం ద్వారా అనేక మందికి ఉద్యోగం కల్పించవచ్చునన్నారు.

## నాగ విప్లవ కార్లకు విదేశీ సహాయం

### పెకింగ్ నుండి లభిస్తున్నట్లు వార్త: అది సాధ్యమేననీ, అయితే సమాచారం తనవద్దలేదనీ నెహ్రూ

న్యూఢిల్లీ, డిసెం 13

విదేశాలనుండి నాగ విప్లవకారులకు ఆయుధాలు సరఫరా అవుతున్నవనే విషయమై తన వద్ద సరియైన సమాచారంలేదని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో అన్నారు.

అలా సరఫరా చేయడం సాధ్యమే కావచ్చునన్నారు.

బర్మా సరిహద్దుగుండా పెకింగు నుండి నాగ విప్లవకారులకు ఆయుధాలు సరఫరా అవుతున్నట్లు లండన్ "అబ్జర్వర్" పత్రికవ్రాసినవిషయాన్ని శ్రీమతి మఫిదా అహ్మద్ నెహ్రూ దృష్టికి తెచ్చారు. ఇటీవల ఢిల్లీలవచ్చిన బర్మాప్రధాని ఉను యీ అంశాన్ని భారతప్రధానికి చెప్పినట్లుకూడా ఆ పత్రికవ్రాసింది.

నెహ్రూ అందుకు జవాబిస్తూ బర్మాప్రధానిగాని ప్రమేయ్యరుగానీ ఆ విషయమైతనతోమాట్లాడలేదన్నారు.

## కాశ్మీర్ ప్రధాని బక్షీ సాదిక్‌ల కలయిక

### రాష్ట్రాభ్యుదయానికి దోహదం చేస్తుందని ప్రధాని నెహ్రూ

న్యూఢిల్లీ, డిసెం 13

కాశ్మీర్ ప్రధాని బక్షీ గులామ్ మహ్మద్, జి.ఎం. సాదిక్‌ల గౌరవార్థము కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ సన్మానాన్ని ఏర్పాటుచేసిన సందర్భములో నేడు ప్రధాని శ్రీ నెహ్రూ ప్రసంగిస్తూ వారుభయులూ తిరిగిసహకరించడం వలన ప్రభుత్వము బలపడి కాశ్మీర్ అభివృద్ధికి సూతన వాతావరణం ఏర్పడుతుందని అన్నారు.

కాశ్మీర్ భారతదేశ అంతర్భాగమనడంలో వారిరువురికీ అభిప్రాయ భేదాలు లేవు. ఏవోకొన్ని స్వల్పకారణాల వలన వారు విడిపోయారు. తిరిగి కలవడం సంతోషకరం అని నెహ్రూ అన్నారు

## సోవియట్ యువజన ప్రతినిధివర్గం రాక

హైద్రాబాద్, డిసెం 13

సోవియట్ రష్యాకుచెందిన యువజన ప్రతినిధివర్గం విజయవాడ నుండి పూరీ ప్యాసింజర్‌లో నేటి ఉదయం హైద్రాబాద్ వస్తున్నది. వారికి స్టేషనులో ఘనస్వాగతమివ్వడానికి ఏర్పాట్లు జరిగాయి. వారు ఉదయం 10 గంటలకు చార్మినార్ సందర్శించి 10-15 లకు ఆయుర్వేద కళాశాలలో సన్మానాన్ని స్వీకరించి సాలార్‌జంగు మ్యూజియం, సారథీ స్టూడియోస్ చూస్తారు. సాయంత్రం 5-30 లకు వారికి సాలార్‌జంగు మ్యూజియంలో ఘనమయిన సన్మానం జరుగుతుంది.

విమానదళంవారి పెరేడ్ డిసెంబర్ 15వ తేదీ గురువారము హైద్రాబాదులో జరుగుతుంది. ఏర్ వైస్‌మార్షల్ పింటో వందనాన్ని స్వీకరిస్తారు.

## లుముంబా ప్రభృతుల్ని విడుదలచేయాలి

### ఆఫ్రో- ఆసియా సమైక్యత భారతీయ సమితి అభ్యర్థన

న్యూఢిల్లీ, డిసెం 13

ఆఫ్రో- ఆసియా సమైక్యత భారతీయ సమితి కాంగోలో లుముంబాను యితర రాజకీయ ఖయిదీలందరిని వెంటనే విడుదలచేయాలని అభ్యర్థించవలసిందిగా దేశంలోని అన్ని పార్టీలు, సంస్థలకు విజ్ఞప్తి చేసింది.

ఆఫ్రో- ఆసియా సమైక్యత భారతీయసమితి అధ్యక్షురాలు శ్రీమతి రాజేశ్వరీ నెహ్రూ ఒక ప్రకటనలో యీ విజ్ఞప్తి చేశారు.

కల్నల్ మొబుటు సైన్యం చేస్తున్న దౌర్జన్యాలవల్ల భారతప్రజలు తీవ్ర వ్యతిరేకతను కలిగి ఉన్నారని ఆమె పేర్కొన్నారు. వెంటనే కాంగో పార్లమెంటును సమావేశ పరచాలనీ, బెల్జియన్ దళాల్ని కాంగోనుండి పంపివేయాలనీ మొబుటు సైనికుల్ని సమితి నిరాయుధుల్ని చేయాలనీ ఆమె కోరారు.

## ఏజన్సీప్రాంతంలో కాఫీ తోటలు

### 30 వేల ఎకరాలలో ప్రభుత్వపరంగా వేయాలనే పథకం పరిశీలించ బడుతున్నదట

బెంగుళూరు, డిసెం 13

ఏజన్సీ ప్రాంతంలోని గిరిజనులకు సహాయంచేసే ఆశయంతో అక్కడి 30 వేల ఎకరాల భూమిలో ప్రభుత్వంగా కాఫీతోటలు వేయాలనే పథకం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిశీలిస్తున్నదని కాఫీబోర్డుఅధ్యక్షుడు శ్రీ హెచ్. సీతారామరెడ్డి నేడిక్కడ విలేఖర్లకు చెప్పారు.

100 ఎకరాల భూమిలో త్వరలో పైలట్ ప్రాజక్టు ప్రారంభించబడుతుందనీ ఆయనన్నారు.

ఆ పథకం తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో అమలుజరుపబడవచ్చు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యింకా యీపథకాన్నిగురించి కేంద్రముతో చర్చలు జరుపుతున్నది.

## లారీ క్రింద పడి యువకుని మరణం

హైద్రాబాద్, డిసెం 13

నిన్న ఒక లారీ క్రింద పడిన ఒక 20 సంవత్సరాల యువకుడు ఉస్మానియా ఆసుపత్రిలో చేర్చుకోబడగా, ఆ గాయాలకు అక్కడేచనిపోయాడు, పాలారెడ్డిఅనే యీ దురదృష్టవంతుడు భువనగిరికి వెళ్ళే లారీక్రింద పడినాడు.

## రాతి క్రింద పడి యువకుని మృతి

హైద్రాబాద్, డిసెం 13

రాళ్ళను బ్రద్దలుకొట్టే పనిలో నిమగ్నుడైన ఒక యువకుడు గగన్‌పాడులో నిన్న ఒక రాతిక్రిందపడి చనిపోయాడు. అతనిని గాయాలతో ఉస్మానియా ఆసుపత్రిలో చేర్చగా అక్కడే చనిపోయాడు.

## ఆంధ్రప్రభ ఎడిటర్‌కు భద్రాచలంలో సన్మానం

### డిసెంబరు 22వ తేదీన

హైద్రాబాదు, డిసెం 13

ప్రముఖ దినపత్రిక "ఆంధ్రప్రభ" ద్వారా శ్రీ భద్రాచల సీతారామాలయ సముద్ధరణకయి నిధిని సేకరించి ఎనలేని సేవచేసిన "ఆంధ్రప్రభ" ఎడిటర్ శ్రీ నీలంరాజు వెంకట శేషయ్యకు డిసెంబర్ 22వ తేదీ సాయంత్రం 4 గంటలకు భద్రాచల శ్రీసీతారామాలయ సముద్ధరణ సంఘం వారు సన్మానం జరుపుతారు.

మద్రాసు ప్రభుత్వ దేవాదాయ మంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం అధ్యక్షత వహిస్తారు. రాష్ట్ర దేవాదాయ మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి ప్రభృతులు పాల్గొంటారు.

**అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము**

హైద్రాబాద్.

1961 జనవరి 1 నుండి ఫిబ్రవరి 10 వరకు

**ప్రకటన**

ఎగ్జిబిషన్ జరుగు 40 రోజుల గడువుకు, శాకాహార, మాంసాహార హోటళ్ళు, తలాన్‌ఘర్లు, ఐస్‌క్రీమ్, కూల్‌డ్రింక్ షాపులు, పాన్ దుకాణములు, సైకిల్ స్టాండులకు ప్రదేశములు ఎగ్జిబిషన్ కార్యాలయమునందు వేలం వేయబడును. దరఖాస్తులు పంపుటకు ఆఖరి తేది 15-12-1960 సా॥ 5-0 గం.

| వరుస సంఖ్య | ప్రదేశము | డిపాజిట్ పైకము | వేలంవేయు తేది. |
|---|---|---|---|
| 1. | తలాన్‌ఘర్ నెం. 1 & 2 | రు. 1,000/-ప్రతిది | 17-12-1960 సా॥ 4-30 |
| 2. | ఇతర తలాన్‌ఘర్లు | రు. 150/- ,, | ,, ,, |
| 3. | శాకాహార హోటళ్ళు | రు. 1,500/- ,, | ,, ,, |
| 4. | మాంసాహార హోటళ్ళు | రు. 1,500/- ,, | 18-12-1960 ,, |
| 5. | ఐస్‌క్రీమ్, కూల్‌డ్రింక్ షాపులు | రు. 200/- ,, | 19-12-1960 ,, |
| 6. | సైకిల్ స్టాండులు | రు. 1000/- ,, | ,, ,, |
| 7. | పాన్ దుకాణములు | రు. 50/- ,, | 20-12-1960 ,, |

1. పేరలడిన డిపాజిట్ పైకమును, వేలం ప్రారంభించుటకు 2 గం॥ ముందుగా ఎగ్జిబిషన్ కార్యాలయములో చెల్లించవలెను.
2. గెలుపొందిన పాటదారులందరు వేలంప్రదేశమున పూర్తిపైకం చెల్లించవలెను, లేని యెడల అట్టి ప్రదేశములకు తిరిగి వేలం జరుపబడును. రెండవసారి జరుపు వేలంలో ఏవిధమైన నష్టము వచ్చేయెడల మొదటి పాటదారే దాని బాధ్యత వహించవలసియుండును. వేలం నిబంధనలు, షరతులను ఎగ్జిబిషన్ కార్యాలయమునుండి పొందవచ్చును.

ఫోన్: 4553 గౌరవ కార్యదర్శి.




డిస్ట్రిబ్యూటర్లు:-
మెసర్స్:- ఇండియన్ కమర్షియల్ కంపెని, ప్రయివేట్ లిమిటెడ్.. కర్బలా మైదాన్, మహాత్మాగాంధిరోడ్, సికింద్రాబాద్. ఫోన్: 74774
సబ్ ఆఫీసు: రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్. ఫోన్: 6825.

## అల్లీపురంలో వెనుకబడిన తరగతుల సమావేశము

జగిత్యాల, డిసెంబర్ 13

జగిత్యాల తాలూకా అల్లీపురం గ్రామములో కరీంనగరం జిల్లా వెనుకబడిన తరగతుల సంఘ సభ్యులైన శ్రీ వనమాల లక్ష్మణ్ గారి అధ్యక్షతన వెనుకబడిన తరగతుల సమావేశము జరిగినది. జగిత్యాల వెనుకబడిన తరగతుల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ బాలె వీరేశం (బి.కాం.) గారుకూడా ఈసమావేశమునకు హాజరయ్యారు.

ఈ సమావేశమును జగిత్యాల తాలూకా పద్మశాలి సేవాసంఘాధ్యక్షులు శ్రీ కస్తూరి రాజనర్సిములుగారు ప్రారంభిస్తూ ప్రభుత్వము చేస్తున్న సహాయముతో మన పిల్లలను ఉన్నత విద్యావంతులచేసి దేశ సౌభాగ్యమునకు తోడ్పడాలన్నారు. వెనుకబడిన తరగతుల వారందరు ఐకమత్యముతో ముందుకు పురోగమించటం అవసరమని కోరారు.

తర్వాత శ్రీవనమాల లక్ష్మణ్ గారు అధ్యక్షోపన్యాసమిస్తూ స్వాతంత్ర్యముకు ముందున్న పరిస్థితులు ఈనాడు లేవు. దేశ ఆచార వ్యవహారములలో, సాంఘిక సామాజిక వ్యవస్థలో ఎన్నో మార్పులు వచ్చినవి కాని వెనుకబడిన వారిలో తగువిధమైనమార్పులుఇంకా రానందుకు విచారము కలుగుతున్నదని వెలిబుచ్చారు. ప్రభుత్వము పరిశ్రమల అభివృద్ధికొరకు పారిశ్రామిక సహకార సంఘాలకు తగినంత ఆర్థిక సహాయము చేయుచున్నది. కాబట్టి శ్రమజీవులమైన మనము సహకార సంఘాలలోచేరి శ్రమకు తగిన ఫలితం పొందటంఎంతేని అవసరము. తర్వాతా మన ఆర్థిక పరిస్థితులలో కొంతమార్పు రాగలదని ఆశించారు. సంఘం యొక్క ఉద్దేశ్యములు, ఆశయములు విశదీకరించిన తర్వాత ఈదిగువ సుదాహరించిన వారు సభ్య కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడిరి. అధ్యక్షులు: పొలాస దుబ్బయ్య, ఉపాధ్యక్షులు: గుగ్గిల సాంబయ్య, కార్యదర్శి: అనుమల్ల శంకరయ్య, కోశాధిపతి: అటుకాపురం చిన్నగంగారాం, సభ్యులుగా: శ్రీపలేశ్వరం బ్రహ్మయ్య, పేరూరు లక్ష్మీరాజం, దండెబోయిని గంగయ్య, తిరుమల్ల రాజం, అవదూర్తి రాములు, మాదాసు గంగారాం, సింగరాములుగార్లు ఎన్నుకోబడిరి.

---

## ఇండియాకు యు. ఎస్. సాయం

వికలాంగులగు బాలుర పునరావాసానికై

బొంబాయి, డిసెం 13

అంగవైకల్యంగల బాలుర పునరావాసానికై పరిశోధనల సాగించుటకు పి. ఎల్. 48 కార్యక్రమాన్ని అనుసరించి యునైటెడ్ స్టేట్స్ భారతదేశానికి 1.2 మిలియన్ రూపాయలను ఇవ్వనున్నది.

---

వైద్యశాఖలోని గొప్ప వ్యక్తి

## డాక్టర్ రూప్‌కరన్

(గుల్జార్ హౌస్-హైద్రాబాద్) వ్రాయుచున్నారు.

డాక్టర్ లుఖ్మాన్ గారితో ప్రథమ పరిచయములోనే నాకు చాల సంతోషము కలిగినది. ఇట్టి వ్యక్తితో పరిచయము నా భాగ్యము. (రెఫ్రాక్షన్) నేత్ర పరీక్షా నిపుణత్వములో అమోఘ శక్తికలవారు. ఒకరిద్వారా నేను కూడా వీరి వద్ద దృష్టి బాగు చేయించుకొను అవకాశము కలిగినది. డాక్టర్ లుఖ్మాన్‌గారు నా కంటి పరీక్షచేసి ఒక అద్దముల జోడు ఎన్నికచేసిరి. వీటిని నేను వాడుచున్నాను. కండ్లు బరువే కాని, కష్టమేకాని ఏ మాత్రము లేదు. మనక ఏ మాత్రం లేక కుభ్రముగా, వెలుతురుగా, సౌఖ్యదాయకముగా నున్నది. కావున ఎల్లరకు నా సలహా ఏమనగా డాక్టర్ లుఖ్మాన్‌గారి సేవలందితే కూడా లాభము పొందగలరు. వీరి సేవ మనకు చాల లాభదాయకము. వీరు విజయవంతమైన జీవితముతో చిరకాలము ఉండవలెనని ప్రార్థిస్తున్నాను.

(సం) ఎస్. రూప్‌కరన్

తేది 22-1-60.

మీరుకూడ మీ నేత్ర పరీక్ష కొరకు రాష్ట్రపు ప్రఖ్యాత అనుభవ నేత్ర పరీక్షకులు డాక్టర్ లుఖ్మాన్‌గారి సేవలందుడు.

---

## సవరణ

డిసెంబర్ 12 వ తేదీ సోమవారంనాటి గోలకొండ పత్రికలో 8వ పేజీ 1, 2 కాలములలో ప్రచురించిన ప్రకటనలో సయ్యద్ అమదుపాషా భాద్రి అని యున్నదానిని సయ్యద్ అమ్‌జద్ పాషా భాద్రిగా సవరించి చదువుకోగలరని మా పాఠకులను కోరనైనది.

---

కార్తీక సం॥ మార్గశిర బ॥ ఏకాదశి రా 8-21 చిత్త రా 8-40
రా వ 12-8 మేషం 1 95 వారము
(శాలివాహన శకము: 28 9-1882)
1960 డిసెంబరు 14 బుధవారము

"బలవంతుఁడైన శత్రుని
వలనఁ బ్రయోజనము గలిగి
వలను కలిమిఁ దాఁ
గలసియు నదిగడచనఁగాఁ
దొలఁగి వలయు నమ్మెనేనిఁ
దుదిఁగీడొలయున్."

—భారతము. (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం 35280

1960 డిసెంబర్ 14

బుధ వారము

## ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల సమావేశము

ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల సమావేశము మాస్కో నగరములో మూడు వారాలు జరిగి ముగిసినది. ఈ సమావేశములో సుమారు యెనుబది రాజ్యాల ప్రతినిధులు పాల్గొనినట్లు తెలియుచున్నది. భారత కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధులుకూడ యిందులో పాల్గొని వచ్చినారు. ఈ సమావేశము ముగిసిన తరువాత క్లుప్తమైన ఒక ప్రకటన జరిగినది. కాని ఆ ప్రకటనలో యేమియును స్పష్టముగా లేదు. సందిగ్ధమైన యీ ప్రకటనకు ఒకదానికన్న యెక్కువ వ్యాఖ్యానాలు గావించు అవకాశము కనుపించుచున్నది. అందుచేత యీ సమావేశములో తీవ్ర అభిప్రాయ భేదాలు ప్రకటితమై, సిద్ధాంత రాద్ధాంతాలు జరిగినవని ఊహించవచ్చును. ఇంతకు పూర్వము కొన్ని నెలలకు ముందుగూడ యిటువంటి సమావేశ మొకటి జరిగియుండెను. ఆ సమావేశములో ప్రపంచ రాజకీయ పరిస్థితిని కమ్యూనిస్టు పార్టీలు సమీక్షించి ఒక అభిప్రాయానికి రాలేకపోయినవి. గడచిన నెలలో జరిగిన మాస్కో సమావేశములో పరిస్థితుల యొత్తిడిని గ్రహించి, తాత్కాలికముగా ప్రపంచమునకు జూపించుట కొరకొక యేకాభిప్రాయము కుదిరించుకొనినట్లు తోచుచున్నది. సందిగ్ధమైన యీ ప్రకటన యీ సత్యమునే వెల్లడిజేయుచున్నది.

కొంతకాలమునుండి రష్యా, చైనాల మధ్య వైమనస్యములు పొడసూపి అభిప్రాయభేదాలు అతిశయించినట్లు రాజకీయవర్గాల అభిప్రాయమైయున్నది. ఈ అభిప్రాయభేదాలు మాస్కో సమావేశములోను, అంతకు ముందు జరిగిన సమావేశములోను ప్రధాన సమస్యగా పరిణమించినవి. అంతరంగికముగా యేమి జరిగినదో కాని, రష్యా అభిప్రాయాలనే అత్యధిక సంఖ్యాక కమ్యూనిస్టు పక్షాలు ఆమోదించి, చైనా అభిప్రాయాలు నిరాకరించినట్లు తెలియుచున్నది. ప్రస్తుత పరిస్థితులలో యుద్ధము అనివార్యము కాదనియు, కేపిటలిజంతోపాటు కమ్యూనిజంకు సహజీవనము సాధ్యమనియు, సోషలిజంను అనుసరించు రాజ్యాలతో మైత్రి పొసగవచ్చుననియు రష్యా అభిప్రాయమైయుండగా, చైనా యీ అభిప్రాయాలను వ్యతిరేకించి లెనిన్ సూత్రాలను తు. చ. తప్పక అనుసరించవలెననియు, యుద్ధము అనివార్యమనియు, కేపిటలిజంతో సహజీవనము సాధ్యము కాదనియు, సోషలిజంతో మైత్రి పొసగదనియు, రష్యా విప్లవాత్మకమైన దృక్పథము విడిచిపెట్టి సంస్కరణ దృక్పథము అభివృద్ధి చేసికొనుచున్నదనియు, ఇండియా మొదలైన దేశాలతో స్నేహము కుదురదనియు, హింసాత్మకమయిన పద్ధతుల ద్వారా ప్రపంచములో కమ్యూనిజం వ్యాప్తికి చర్యలు తీసికొనవలెననియు చైనా మొండిగా వాదించినట్లు తెలియుచున్నది. చైనా-రష్యా విభేదాల క్లుప్త స్వరూపము యీ విధముగా నున్నది. మాస్కో సమావేశములో అత్యధిక సంఖ్యాక కమ్యూనిస్టు పార్టీలు రష్యా అభిప్రాయాలనే బలపరచినట్లు కూడ తెలియుచున్నది. తాత్కాలికముగా చైనా మౌనము వహించినప్పటికిని తన అతివాదమును విడనాడగలదని చెప్పుటకు వీలులేదు. భారతదేశానికి గడచిన సంవత్సరము కృశ్చేవ్ రాకనుకూడ చైనా ఖండించినట్లు తెలియుచున్నది. అంతేకాదు భారత కమ్యూనిస్టుపార్టీ పూర్తిగా తన అడుగులకు మడుగులొత్తవలెననియు ఉద్ఘాటించి, భారత కమ్యూనిస్టు పార్టీలో చైనా అనుకూలురైన అతివాదులను దగ్గరకుదీసి భారత కమ్యూనిస్టుపార్టీ తనను అనుసరించునట్లు చైనా ఒత్తిడి తీసికొని వచ్చుచున్నదనుగూడ తెలియుచున్నది.

ఈ పరిస్థితులను గమనించినప్పుడు భారత కమ్యూనిస్టు పార్టీకి జ్ఞానోదయము కలుగవలసిన ఆవశ్యకత స్పష్టమగుచున్నది. విదేశాల ప్రభావాలకు లోనై వారి ఆదేశాలను శిరసావహించుటకు బదులుగా స్వదేశ ప్రయోజనాల దృష్ట్యా తమ విధానాలను రూపొందించుకొను సద్బుద్ధి భారత కమ్యూనిస్టులకు యెప్పుడు కలుగునో చూడవలసియున్నది. చైనా అతివాదము, దురాక్రమణ విధానము భారత కమ్యూనిస్టులకు కనువిప్పు కలుగజేయకపోవుట శోచనీయము. హింసాత్మకమైన విధానాలను, దౌర్జన్యయుత పద్ధతుల ద్వారా అధికారమును హస్తగతము గావించుకొనవలెనను ఆశయాలను కమ్యూనిస్టులు విడిచిపెట్టనంతవరకు, పరదేశ ప్రభావాలను నిరాకరించనంతవరకు వారికి రాజకీయముగా యెటువంటి స్థానమును భారత ప్రజలు యీయాజాలరు. దేశద్రోహకర విధానాలను భారత ప్రజలు సహించజాలరు; అన్య దేశము గావించిన దురాక్రమణను బలపరచు రాజకీయ పక్షాలనుగూర్చి సర్వదా జాగ్రత్తగానుండి విచ్ఛిన్నకర శక్తులు మరియు జాతి ద్రోహకర సంస్థలు గావించు చర్యలను అరికట్టి దేశ భద్రతకు, సమైక్యతకు గట్టి చర్యలను దీసికొనుటకు భారత ప్రభుత్వము, భారత ప్రజలు సర్వదా సంసిద్ధులై యుండక తప్పదు.

---

## సాంకేతిక శాస్త్రీయ పదాలు

రచనకు స్థాయీసంఘాన్ని ఏర్పరచే ఉద్దేశం

కొత్తఢిల్లీ, డిసెం 13

సాంకేతిక శాస్త్రీయ పారిభాషిక పదాల తయారీకి కేంద్ర ప్రభుత్వపు ఒక సీనియర్ మంత్రి అధ్యక్షతన స్థాయీసంఘము ఒకటి ఏర్పరచబడగలదని నేడు రాజ్యసభలో న్యాయ మంత్రి శ్రీ ఎ. కె. సేన్ తెలిపారు.

---

## మధూదయ కావ్య ప్రశంస

కాకినాడలో శ్రీ ఉప్పాడ గాజరావు సన్మాన సభ

కాకినాడ, డిసెంబర్ 13

కాకినాడ అన్నదాన సమాజ భవనమందు ఇటీవల శ్రీ ఉప్పాడ రాజారావు సన్మాన మహాసభ జరిగినది. డాక్టర్ యం. వి. కృష్ణారావు (డైరెక్టరు శ్రీ రంగారాయ మెమోరియల్ మెడికల్ కాలేజి) సభకు అధ్యక్షత వహించిరి. తూర్పు గోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ తోట రామస్వామి మహాసభను ప్రారంభించిరి.

ఆంధ్ర కళా పరిషత్ ప్రధాన కార్యదర్శి రమణశ్రీ శ్రీ రాజారాయ విరచితమైన "శశికళ" అను శ్రీ వేంకటేశ్వర స్తోత్రమునందలి కొన్ని పద్యములను చదివి ప్రార్థన గావించిరి. శ్రీ కొల్లూరి శ్రీరామమూర్తి వేదపఠనము గావించి ఆశీర్వదించి ఆదిత్య సౌభాగ్యలక్ష్మి గీతాపఠనము గావించిరి.

శ్రీ పత్రి సూర్యారావు శ్రీ రాజారావును పట్టు ధోవతులతోను, చందన తాంబూలాదులతోను సత్కరించి సన్మాన పత్రమును సమర్పించిరి.

ఆంధ్ర కళా పరిషత్తు పక్షమున ప్రధాన కార్యదర్శి శ్రీ రమణశ్రీ సన్మాన పత్రము సమర్పించి పుష్పమాలను వేసిరి.

విద్యార్థినీ సమాజ పక్షమున, కార్యదర్శిని శ్రీమతి వేమగంటి పాపాయమ్మ హిందీ ప్రేమిమండలి పక్షమున కార్యదర్శి శ్రీ కస్తూరి సుబ్బారావు ఆంధ్ర పోర్ట్రయిట్సు ఆర్టు అకాడమీ పక్షమున సి. వేంకట రమణ్ రాయ్ శ్రీ కోటిపల్లి సత్యనారాయణరావు (మున్సిపల్ కౌన్సిలర్), కూడా ఆయనకు సత్కారం చేశారు.

శ్రీకాకుళం ప్రభుత్వ కళాశాల ఆంధ్ర భాషా శాఖాధ్యక్షులు శ్రీ వి. రామకృష్ణారావు "మధూదయము-వర్ణనా వైచిత్రి"ని గూర్చి శ్రీ భాష్యం అప్పలాచార్యులు (సంస్కృత భాషోపన్యాసకులు) మధూదయ నామసార్థక్యమును గూర్చి ఉపన్యసించారు.

శ్రీ చిలుకూరి పాపయ్యశాస్త్రి ప్రభావతీ ప్రద్యుమ్నముతో మధూదయమునకు సాజాత్యము కలదన్నారు.

శ్రీ యస్. టి. రామానుజాచార్యులు గారు (అంధోపన్యాసకులు) "మధూదయము-ఉక్తి వైచిత్రి" అను శీర్షికపైన పిఠాపురం రాజా ప్రభుత్వ కళాశాల ఆంధ్ర భాషోపన్యాసకులు శ్రీ వి. వి. యల్. నరసింహారావు "మధూదయము-ధ్వని వైభవము" అను శీర్షికపైన రాజమహేంద్రవరం గవర్నమెంటు ట్రయినింగ్ కాలేజి హిందీ ఉపన్యాసకులు శ్రీ దేవరకొండ వేంకట రామకృష్ణారావు "మధూదయము కవి ఆత్మీయత" అను శీర్షికపైన ప్రసంగించారు.

అధ్యక్షులు శ్రీ యం. వి. కృష్ణారావు ఉపన్యసిస్తూ "కవులు జాతి సంస్కృతి ప్రతినిధులు, జాతి నిర్మాతలు కవులు. కవి సన్మానము సంస్కృతిని పోషించుటకు చిహ్నం అన్నారు.

శ్రీ రాజారావు ప్రత్యుత్తరమొసంగుచూ "శారదా కటాక్షమే మధూదయము జనించుటకు హేతువు. ప్రణాళికవైచుకొని ఉపక్రమించువరకే కృతికర్త బాధ్యత, ప్రయత్నలబ్ధముగ కావ్యోదాత్తశృంగారము నెలకొనజాలవు. కస్తూరి మృగము మదములోగల విశిష్టత నెరుగదు. దాని నిర్మాణమునందును దాని ప్రయత్నముండదు. అట్లే కవితావాణి సహజ సిద్ధము, రసజ్ఞులు విమర్శకులు కవితా మూల్యమును నిర్ణయింతురు. శారదా సత్కారదక్షులు, రసజ్ఞులు మధూదయమును గౌరవించుట వారి విజ్ఞతకు తార్కాణ మాత్రమే. సాహిత్యమున కంకితమైన జీవితమును ప్రలోభముల పాలొనర్పకుండుటయే సరియైన సత్కారము. సంఘర్షణ లేనిదే కవిత ప్రభవింపదు. మధూదయము నా జీవిత సమస్యల మధనమునందు ప్రభవించిన నవనీతము మాత్రమే అన్నారు.

---

## దాద్రానాగర్ హవేలీలు

భవిష్యత్ పరిపాలనా వ్యవస్థ గూర్చి సిఫారసులు

కొత్తఢిల్లీ, డిసెం 13

1954లో పోర్చుగల్ నుండి విముక్తమైనదాద్రానగర్ హవేలీలలో ప్రజాప్రతినిధులతో కూడుకొన్న పరిపాలన మరియు శాసన నిర్మాణ వ్యవస్థను ఏర్పరచడం తగు అధికారాలతో పరిపాలకుని నియమించడం, క్రమంగా భారత శాసనాల అమలు జరిపించడం అవసరమని కేంద్రప్రభుత్వం ఆ ప్రదేశాలకు పంపిన అధికారి సిఫారసు చేశారు.

నేడు ప్రధానినెహ్రూ లోకసభకు ఈ సిఫారసుల అందచేశారు.

---

# భరత నాట్యం కూచిపూడినృత్యాలు

## కేంద్ర కళాశాలలుండాలని శ్రీ స్థానం నరసింహారావు

హైద్రాబాద్, డిసెం 13

బెంగాల్ నృత్యనాటక అకాడమీకి చెందిన శ్రీ అహీంద్ర చౌదరి నిన్న ఇక్కడ, ఎగ్జిబిషన్ థియేటర్‌లో "నాటక కళ"పై గోష్ఠిని ప్రారంభిస్తూ నిర్మించబడుతున్న జాతీయ థియేటర్లు ప్రభుత్వ శాఖగా పనిచేయడము గాని, ఒక కార్పొరేషన్‌కంట్రోలులో నిర్వహించబడటం కాని వాంఛనీయం కాదన్నారు.

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ అధ్వర్యంలో థియేటర్ కార్యకలాపాల్ని పెంపొందించే ఆశయంతో నాల్గురోజులపాటు యీగోష్ఠిఏర్పాటు చేయబడింది.

థియేటర్ ఏ ప్రజా సంస్థ ఆధ్వర్యములో అయినా నిర్వహించబడితేఅది ఆసంస్థ ప్రచార కార్యక్రమాలకు సాధనగా పరిణమిస్తుందని శ్రీ చౌదరి అన్నారు.

ఆయన ఎమెచ్యూర్, వృత్తి థియేటర్ల సమస్యల్ని ప్రస్తావించారు.

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ అధ్యక్షుడు శ్రీ ఆర్. బి. రామకృష్ణ రాజు, (ఎం. ఎల్. ఏ.) స్వాగతం చెప్పారు. కన్వీనర్ ఎ. ఆర్. కృష్ణ నివేదిక చదివారు.

అధ్యక్షత వహించిన శ్రీ స్థానం నరసింహారావు కూచిపూడి నృత్యానికి కేంద్రసంస్థను నెలకొల్పాలని సూచించారు. మునిసిపాలిటీలు నాటకశాలల్ని అధమం బహిరంగ థియేటర్లను నెలకొల్పాలన్నారు. భరతనాట్యానికి, నాటక కళకు కూడ కేంద్ర కళాశాల ఉండాలన్నారు.

తమ ప్రసంగములో శ్రీ అహీంద్ర చౌదరి స్టేట్ నేషనల్ థియేటర్ల ఏర్పరచాలన్నారు. ప్రదర్శన సామర్థ్యాన్ని పెంచవలసి ఉన్నందున ప్రజల బాధ్యతలుగూడా పెరుగగలవని అభిప్రాయపడినారు.

మనదేశానికి నాటకాలుగాని థియేటర్ గాని క్రొత్త అంశాలు కావని ప్రతి రాష్ట్రములోను ఎమెచ్యూర్ మరియు వృత్తిథియేటర్లు ఉన్నాయని ఎమెచ్యూర్ ల స్థితిక్రమబద్ధముగా సంఘటితముగా లేదని ఇది దురదృష్టకరమైన విషయమని పేర్కొన్నారు. ఇందువల్ల వీరు దెబ్బ తింటుంటావని థియేటర్ల నిర్వహణకు ఒక నియమావళిని ఏర్పరచుకోవాలని నాటకరచనకుగాని ప్రదర్శనకుగాని ఒక పద్ధతి విధానము లేవని శాశ్వత థియేటర్లుగాని తగినట్లు శిక్షణ బడిన స్టేజి ఆర్టిస్టులుగాని లేరని వివరించారు.

"ప్రొఫెషనల్ థియేటర్లకుగూడా ఇబ్బందులు ఉన్నాయి. ప్రదర్శన ఉత్పత్తి నిర్వహణలో క్రొత్తరీతుల క్రొత్తభావాలను ప్రవేశ పెట్టవలెను అప్పుడే బాక్స్ ఆఫీసును ఆకర్షించగలుగుతవి. ఇదే నేటి కీలక సమస్య" అని వర్ణించారు శ్రీఅహీంద్ర చౌదరి

ఆంధ్రప్రదేశ్‌లో థియేటర్ కార్యక్రమాల అభివృద్ధి పరచుటకు తగు కృషి జరుగవలెనని తెలుగు నాటకానికి ఉత్తమ సంస్కృతి సాంప్రదాయాలు ఉన్నాయని వీని అభివృద్ధి పరచాలని కోరారు.

---

## 'శీర్షాసనం' ప్రమాదకరం

సోవియెట్ ఆరోగ్యపత్రిక సూచన

లండన్, డిసెం 13

యోగసనాలలో ఒకటగు "శీర్షాసనం" తలక్రిందికి కాళ్ళు పైకి పెట్టి నిలబడటం ప్రమాదకరమైదని రష్యన్ ఆరోగ్య పత్రిక ఒకటి వ్రాసినటుల మాస్కోరేడియో ఒక వార్తను ప్రసారం చేసినది.

సోవియెట్ ఆరోగ్యమంత్రాగజట్టు ఒకటి యోగాసనములపై ప్రత్యేక పరిశీలనల జరిపినది; ఇది శిక్షణకు మరియు ఆరోగ్య పరిరక్షణకు అనుగుణమైనది కాదని అభిప్రాయపడినది.

హృదయ వ్యాధి గ్రస్తులు లేక గుండెబలహీనత ఉన్నవారలు శీర్షాసనం వేయడం కూడనిది.

---

## లుముంబా విడుదలకు విజ్ఞప్తి

భారత పార్లమెంట్ సభ్యులు వంద మందిచే

కొత్తఢిల్లీ, డిసెం 13

పార్లమెంట్ సభ్యులు వంద మంది సంయుక్తరాజ్యసమితిచేసిన ఒక విజ్ఞాపనలో కాంగోలో ఐదవీభష్టం చేయబడిన ప్రధాని లుముంబాను వెంటనే విమదల చేయించాలని కోరారు.

---

## ఖిడుకుని అనుమానించి చావగొట్టిన తీరు!

బొంబాయి, డిసెం 13

ఇక్కడికి ఉత్తరాన 40 మైళ్ళదూరములోగల కాందిశీకులవాడ ఉల్లాస్ నగర్ లోగతఆదివారం దాదాపు 8వేల ఒక భిక్షుకుని పిల్లల లేవనెత్తుకొని వెళ్ళేవానిగా భావించి చావగొట్టారు.

ఒకబాలిక కొన్ని రోజుల నుండి ఈ కాలనీలో కాన్పించడంలేదు. దీనిపై పిల్లల ఎత్తుకొని వెళ్ళేవారు తిరుగుతున్నారని పుకార్లు బయలుదేరాయి. ఈభిక్షుకుడు అనుమానించదగిన పరిస్థితుల్లో తిరుగుతుంటే ఆతన్ని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. తర్వాత ప్రజ గుమిగూడి పోలీస్ స్టేషన్‌పై దాడిచేసి భిక్షుకుని బయటికి లాగి చనిపోయే వరకు కొట్టారు. ఈ సంఘటన సందర్భంగా 24 మంది అరెస్టుచేయబడినారు. తప్పిపోయిన దన్న బాలిక శవం ఒక కొలనువద్ద కాన్పించినది. ఆ బాలిక కాలు జారి పడి చనిపోయినదట.

---

## "నత్తివారు" మాట్లాడేందుకు సాధనం

లండన్, డిసెం 13

స్వరపేటిక, తత్సంబంధమైన నాళాలూ-నరాలూ బాగా దెబ్బతిన్న కారణంగా కొంతమంది బాగామాట్లాడలేక పోతారు. ఉచ్చారణ సరిగ్గా ఉండదు. పుట్టుకతోనే "నత్తి" వస్తుంది కొంతమందికి. ఇటువంటివారు బాగా మాట్లాడగలిగేట్టు చేసేసాధనం ఒకటి లండనులోతయారైనది. మధ్యకంపన నాళం ఉండే బిళ్ళఒకటి ఉంటుంది. కృత్రిమ దంతాల మాదిరి దీనిని దంతాలమధ్యఅమర్చాలి. ట్రాన్సిస్టర్ స్వరపేటికలోంచి ఓచిన్నవంపు తీగె నోట్లోకిఉంటుంది. ఉచ్చారణ-కంపనం జరిగినప్పుడు పుప్పో శబ్దతరంగాలను ఈ పేటిక చక్కటిమాటలుగా మార్చుతుంది. పెదవులూ, నాలుకా ఆరోగ్యవంతునిఅవయవాలమాదిరిగానే కదిలి కంఠంలోంచివచ్చేమాటలు మామూలు మాటలుగానే వినిపిస్తయ్. పెద్ద హంగామా యేమీ వుండదు. ఇవన్నీ ఓ నిప్పుపెట్టెలో నాలుగో వంతుంటాయి. మూగవారికికూడా బాగా ఉపయోగపడుతుంది.

---

## డాక్టర్ అంబేడ్కర్ చతుర్థ వర్ధంతి

విజయవాడ, డిసెం 13

కృష్ణా జిల్లా రిపబ్లికన్ పార్టీ ఆధ్వర్యమునగన్నవరమతాలూకా అల్లాపురములోడాక్టర్ అంబేడ్కర్ చతుర్థవర్ధంతిమహాసభజరుపబడెను. జిల్లారిపబ్లికన్ పార్టీ అధ్యక్షులు శ్రీ లంకపల్లి గోపాలరావు అధ్యక్షతన వహించిరి. శ్రీ తుర్లపాటి కుటుంబరావు (ఆంధ్రజ్యోతి అసిస్టెంట్ ఎడిటర్) సభను ప్రారంభించిరి. జిల్లా రిపబ్లికన్ పార్టీ కార్యదర్శి శ్రీ బి. రామకృష్ణ వందన సమర్పణతో సభ ముగిసెను. సంభాషణతరము అంబేడ్కర్ నాట్యమండలి అల్లాపురము వారిచే నందనారు నాటకము ప్రదర్శించబడెను.

---

## టిబెట్ సమస్యపై ఇండియా విధానం

మార్పు లేదని లోక సభలో ప్రధాని నెహ్రూ వివరణ

కొత్తఢిల్లీ, డిసెం 13

సంయుక్త రాజ్య సమితి క్రితం మారు సర్వసభ్య సమావేశం జరిపినప్పటికి ఇప్పటి సర్వసభ్య సమావేశం నాటికి టిబెట్‌లో ఎన్నో మార్పులు వచ్చాయని అక్కడ మానవ హక్కులకు భంగం వాటిల్లినదని పెకింగ్ ప్రభుత్వం తనఅధికారాన్ని స్థిరపరచుకొంటున్నదని ఈ మారిన పరిస్థితుల దృష్ట్యా సమితిలో టిబెట్ సమస్య చర్చకువచ్చిన భారత ప్రభుత్వం ఎట్టి వైఖరిని అవలంబించగలదని పార్లమెంటు సభ్యులు వేంటనే ప్రశ్నించినారు.

లోకసభలో ఈప్రశ్నకు సమాధానమిస్తూ టిబెట్ సమస్యపై ప్రతిపాదింపబడే తీర్మానాన్ని బట్టి భారత దేశం దానిపట్ల ఎట్టి విధానాన్ని అవలంబించేది ఆధారపడి ఉండగలదని ప్రధాని నెహ్రూ అన్నారు. టిబెటుపై భారతప్రభుత్వ విధానం సభ్యులకు పార్లమెంటుకు తెలుసని మన విధానంలో ఎట్టిమార్పులేదని వివరించారు.

---

## మధిర తాలూకాలో కాపుసారాయి ఉత్పత్తి

అరికట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

మధిర, డిసెం 13

మధిర తాలూకా సరిహద్దు గ్రామాలలో కాపుసారాయి రోజు రోజుకు అధికంగా తయారు అవుచున్నది. మద్యపాన నిషేధచట్టము అమలులో ఉన్న ఆంధ్ర పట్టణాలకు, పల్లె గ్రామాలకు మధిర తాలూకా గ్రామాలకు ప్రతి రోజు వందల గ్యాలంల్ల కాపుసారాయిని చేరవేసి, పెద్దు పాలను అమ్మినట్లుగానే అమ్ముచున్నారు మధిర తాలూకా బార్డర్. గ్రామాలలో కాపుసారాయి గృహపరిశ్రమగా అభివృద్ధి చెందుచున్నందువల్లనే వ్యవసాయ పనులకు కూలీలు దొరకక రైతులు నానా బాధలు పడుచున్నారు. కొందరు రైతులు వ్యవసాయమే మానుకోవలసిన పరిస్థితులు ఏర్పడినవి. కాపుసారాయి వండటానికి పొయ్యి కర్రలకై వ్యవసాయ పని ముట్లు, బిడి పిల్లల గంట కర్రలను, రాత్రులందు దొంగతనముగా తెచ్చి ఉపయోగిస్తున్నారు. కాపుసారాయి తయారు చేయుచున్న గ్రామాలలో దొంగ తనాలు, జగడాలు, హత్యలు, కూనీలు జరగటము ఆచారమై పోయింది. "చట్ట" మన్నా "లా" అన్నా "ఆర్డరన్నా" ఏమిటి? అనే అడిగే దుస్థితి ఏర్పడింది.

తెలంగాణా మొత్తంలో అబ్కారీ ఆదాయము పెరుగుచున్నది. మధిర తాలూకా అబ్కారీ ఆదాయము సంవత్సరానికి కొంత తగ్గుతూ వస్తున్నది. ప్రతి సంవత్సరము కొందరు అబ్కారీ కంట్రాక్టర్లు నష్టపడి పోతున్నా మంటూ మధిర తాలూకా అబ్కారీలు కంట్రాక్టర్లు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి సుదీర్ఘమైన మెమోరాండము సమర్పించుకొన్నారు.

ప్రభుత్వము వారు వెంటనే జోక్యము కలిగించుకొని యీ తాలూకాలో కాపుసారాయి దార్లపై తగు చర్యలు తీసుకొన్నచో ప్రభుత్వం వారి అబ్కారీ ఆదాయం పెరుగుతుంది. ప్రజలకు రైతులకు అబ్కారీ కంట్రాక్టర్లకు ఎంతో మేలు జరుగుతుందని, మద్యపాన నిషేధచట్టము అమలులో ఉన్న ఆంధ్ర ప్రాంతములో కూడా కాపుసారాయి అమ్మకం తగ్గిపోయిస్కీము జయప్రదమౌతుందని కూడా మెమోరాండములో వివరంగా వ్రాసి ఇయ్యటము జరిగింది.

---

## చాటపర్రు మత్స్య పెంపకక్షేత్రం

రెండవ కొలనుకు ప్రారంభోత్సవం

ఏలూరు, డిసెం 13

ఆంధ్ర ప్రదేశ్‌లో మత్స్య పరిశ్రమకైశ వావస్థలో ఉన్నది. చేపల పెంపకానికి రాష్ట్రంలో ప్రారంభించిన పెద్ద క్షేత్రమల్లా ఇదే. 120 యకరాలు; ఈ క్షేత్రాన్ని పెంపొందించి, ఒక ప్రమాణ స్థాయికి తేవడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహాయపడుతుంది అని చాటపర్రులో ఆదివారమునాడు శ్రీ జ్యోతిమత్స్య క్షేత్రానికి సంబంధించిన రెండవ కొలనులో చేప గుడ్లను ప్రవేశ పెడుతూ మత్స్యశాఖా డైరక్టరు డా. వి. జాన్ చెప్పారు.

ఈ ప్రారంభోత్సవానికి అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ జె. లక్ష్మన్న అధ్యక్షత వహించారు. చాటపర్రు పంచాయతీ అధ్యక్షులు శ్రీ కె హరిహర బ్రహ్మం జాతీయ జెండాను ప్రతిష్ఠించారు. శ్రీ జ్యోతి మత్స్య క్షేత్రంతరపున మేనేజింగ్ పార్టనరు శ్రీ ములకల దేవేంద్రరావు డైరక్టరు వి. జాన్‌కు ఒక స్వాగత పత్రాన్ని సమర్పించారు.

ప్రారంభంలో రెండవ కొలనుకు జిల్లా కలెక్టరు శ్రీ వై. ఎ. సర్దార్ ఖాన్ ప్రారంభోత్సవము చేస్తూ, ధనికులకు, బీదలకు, అందరకూ అందుబాటులో వుండే పుష్టికరమైన ఆహారాన్ని సమకూర్చే మత్స్య పరిశ్రమ అభివృద్ధి అవశ్యకతను వివరించారు. కేంద్ర నిర్వాహకులు కోరిన మేరకు 200 యకరాల భూమిని ఈ కేంద్రాభివృద్ధికి ఇవ్వడానికి అభ్యంతరంవుండబోదని, దీని అభివృద్ధి నిమిత్తం అన్ని సదుపాయాలు, ఏర్పాట్లు, అన్ని విధాలా క్షేత్రానికి సహాయ పడగలమన్నారు.

పెదపాడు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ వి. దశరథ రామయ్య మత్స్య రవాణా వాన్‌కు ప్రారంభోత్సవం చేశారు. ఈ వాన్ ఏలూరు మార్కెటుకు చేపలు చేరవేతకు గాను, గొల్లనాని కుంట (క్షేత్రం) నుండి ఏలూరు మార్గములో నడపడానికి గాను మత్స్యశాఖవారు ఈ వాన్‌ను యిచ్చిరి.

డైరక్టరు శ్రీ వి. జాన్ స్వాగత పత్రానికి సమాధానమిస్తూ ఆంధ్ర ప్రదేశ్‌లో ఇంత పెద్ద కేంద్రంలేదని చెప్పారు. జపాన్, కేరళ మొదలైన దేశాలతో పోల్చి చూస్తే మన దేశములో చేపల పరిశ్రమ ఎంతో వెనుకబడి వున్నదనీ, ఇటీవలనే మన ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ వహించి ఈ పరిశ్రమను వృద్ధిలోకి తె

# మరుగుపడిన మాణిక్యాలు

## 4

# శేషభట్టరు సింగరాచార్యులు

గద్వాల, వనపర్తి మున్నగు సంస్థానాధీశ్వరులవలెనే జట్రపోలు సంస్థానాధిపతులగు సురభివారును పండిత కవిపోషణమునకు ప్రసిద్ధికెక్కినవారు. ఈ సంస్థానము మిక్కిలి ప్రాచీనమైనది. మొదట కాకతి సామ్రాజ్యమునకును, తరువాత విజయనగర సామ్రాజ్యమునకును, ఆటు తరువాత గోలకొండ సుల్తానులకును నిది సామంత మండలముగా నుండినది. శ్రీ. శే. వెల్లాల సదాశివశాస్త్రిగారు "జట్రపోలు రాజులవంశ చరిత్రము"ను రచించినారు. అందులో 21 వ తరమునకు చెందినట్లుగా చెప్పబడిన చిన్న మాధవరావు భూపాలుని యాస్థాన పండిత కవియే ఈ శేషభట్టరు సింగరాచార్యులు. ఈతని కృతి "శూద్ర ధర్మోత్పల ద్యోతినీ స్మృతి కౌముది" యను ధర్మశాస్త్ర గ్రంథము. దీనికి సంస్కృతమున మూలము మదనపాల విరచితము. ఈ మదనపాలుడు పదునాల్గవ శతాబ్దమత్తర భాగమున నున్నవాడు. శేషభట్టరు సింగరాచార్యులు చినమాధవ రాయల కాలమువాడు కనుక నీరాజు కాలమిదమిత్థముగా తేల్చుకొన్నచో కవి కాలముకూడ తెలిసికొనవచ్చును. చంద్రికా పరిణయమను ప్రౌఢ ప్రబంధమును రచించిన సురభి మాధవరాయల కనిష్ఠ పుత్రుడగు నరసింగ రాయల కుమారుడీ చిన మాధవరాయలు. ఈతడు 1151 ఫసలీలో నిజాము వారిచే సన్నదు పొందినట్లును, ఈతని కుమారుడు బారిగడుపులరావు 1281 ఫసలీలో నిజామువారిచే సన్నదు పొందినట్లును సురభివారి వంశ చరిత్రమున గలదు. తండ్రి కొడుకుల మధ్యన నూటముప్పది యేండ్ల యంతరముండునా? ఇది యచ్చు పొరపాటును కొందును. బారిగడుపుల రావు సన్నదు పొందినది 1181 ఫసలీలో కాబోలును చిన మాధవరావు సన్నదు పొందినది క్రీ. శ. 1742 ఆగుచున్నది. అనగా తదాస్థాన విద్వాంసుడగు సింగరాచార్యులుకూడ పదునెనిమిదవ శతాబ్ద పూర్వార్ధమునను ఉత్తరార్ధమునను ఉండిన వాడనుకొనవచ్చును.

ఈ శాఖచత్ర గ్రంథము గద్వాల సంస్థానాధీశ్వరులు ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమీ వారికిచ్చిన కానుక. గ్రంథము మిక్కిలి శిథిలావస్థలో నున్నది. ఈ గ్రంథమునకున్న పీఠిక యమూల్యమైనది. సురభివారి చరిత్రమును దెలిసికొనుటకే కాక సమకాలీన చరిత్రమును దెలిసికొనుటకు గూడ ఈ ధర్మశాస్త్ర గ్రంథపీఠిక మిక్కిలి యుపకరించును. తాను రచింప దొరకొన్నది ధర్మశాస్త్రము గనుకను, అందులోను అనువాదము గనుకను, కవితా కళనుగాని తన శక్తి సామర్థ్యములనుగాని సమగ్రముగా ప్రదర్శించుకొను నవకాశముండదనుకొని కాబోలు సింగరాచార్యు డీగ్రంథమునకు దీర్ఘమైన పీఠికను తూర్చినాడు. సురభిరాజుల వంశావళిని విపులముగా వర్ణించినాడు. సామాన్యముగా ప్రబంధములందు కాననగు పురవర్ణనము చాతుర్వర్ణ్య వర్ణనము చతురంగ బలముల వర్ణనము మున్నగు వానిని కూడ అవకాశము కల్పించుకొని పీఠికలో చేర్చినాడు.

గ్రంథము సంస్కృత శ్లోకముతో నారంభ మైనది. ఆ శ్లోకముగూడ కొంత శిథిలమైనది.

శ్లో॥ శ్రీరాజ శేఖరః పాయాద.....త్మ భవాన్వితః।
శ్రీ మన్మాధవ రాజేంద్రం పంటవల్లి పురాధిపం॥

కా॥ శ్రీరామా చరిరంభ (జృం)భణమునం జెన్నొందు వక్షంబునన్
దారంబూనని తారహారమ మహోద్యల్లీలలం దాల్చి భో
గారూఢిందగు సింగభట్టన నృసింహస్వామి బ్రోచుందయం
సూరేంద్రా వనశీలునిన్ సురభివంశ్యున్ మాధవోర్వీశ్వరున్.

తరువాత పద్యములందు లక్ష్మి, శివ, పార్వతీ, వృషాకపి (శ్లేష), వృషాకపాయి (శ్లేష), బ్రహ్మ, సరస్వతి, విఘ్నేశ్వర, ఆంజనేయాదులను మాధవరాయలకు సకల సంపద లొసగుటకై క్రమముగా ప్రార్థించినాడు. ఈ స్తోత్రాలందు పూర్వులైన ప్రౌఢ ప్రబంధ రచయితల గడుసుపోకలన్నియు కనుపించును. ఆటు తరువాత పూర్వకవి స్తుతి సుకవి వందనము సుకవి నిందయొనర్చినాడు. ఆపైన నొక వచన మీరీతిగానున్నది.

"అని ఇవ్విధంబున ఇష్టదేవతా భజనంబును, సుకవి స్తోత్రంబును సుకవి నిరాకరణంబును గావించి వివిధ (కవి?) పుంగవానందకంబయిన యొక్క మహాప్రబంధంబు వినిర్మింపబూనియున్న సమయంబున"..... ధర్మశాస్త్ర గ్రంథానువాదముకూడ మహాప్రబంధ నిర్మాణమనియే చెప్పినాడీతడు. ఇబ్బట మాధవరాయల కనికిపట్టగు పంటవెల్లి పురవర్ణనము చాల విపులముగా నున్నది. పూర్వపు పంటవెల్లి ఈనాడు పెంట్లెల్లిగా మారిపోయినది. సురభివారికి ప్రస్తుతము రాజధానిగానున్న కొల్లాపురమున కేవల ఐదు మైళ్ళ దూరమున నున్నదీ గ్రామము. ఈ పురవర్ణనమును సాకుగానొని సింగరాచార్యులు ప్రబంధములోని వర్ణనములను చాలవరకిట సాధించినాడు. ఈ పురాధి నేతయగు మాధవరాయలను, ఆతని గుణగణములను వర్ణించుపట్ల చలుపోకలు పోయినాడు. ఉదా॥

క॥ నరసింగ మాధవేంద్రుని
స్థిరతర సత్కీర్తి చెలగ దిశలన్ మిగులన్
కరిభిద్ధర గిరిభిచ్ఛర
కరిభిద్వార శైలతుల్య కాంతి స్ఫురణన్.

మాధవరాయల గురువుల ప్రసక్తి ఈ సందర్భమున నిట్లున్నది.

సీ॥ వేద వేదాంతార్థ వేత్తయై మిక్కిలి
విశ్రుత బుధజన వినుతి గనుచు
గురు పట్టభద్రుడౌ నర(సి)ంహ యజ్వకు
ఘనతకెక్కిన యగ్రతనయుండగుచు
మహితమై విలసిల్లు మంత్ర సారజ్ఞుడై
మహిలోన సతతంబు మాన్యుడగుచు
పావన శీలయౌ భాగీరథీనామ
పద్మగంధికి ప్రాణ భర్తయగుచు

నలరుచున్నట్టి యలస్వామి (యార్య? యప్ప?) గురుని
పాద నీరేరు హంబులు భక్తితోడ
చెలగి భజియించునే వేళ చిత్తమునను
నురభి నరసింహ మాధవ ధరణి విభుడు.

మాధవరాయలను వర్ణించు సందర్భమున నొకచో "బిజ్జల నారసింహ పృథివీ పతికిన్ సఖుడై గుణాఢ్యుడై"యని కలదు. అనర్ఘ రాఘవము నాంధ్రీకరించిన బిజ్జలతిమ్మ భూపాలుడు తన వంశావతారమును చెప్పిన సందర్భమున ఐదు తరముల పూర్వము వారి సేకాక తన పుత్ర పౌత్రులను కూడ పేర్కొన్నాడు. అందులో తిమ్మభూపాలుని ద్వితీయ భార్య యగు పౌరమాంబ కగ్రసుతుడు నరసింహ నాముడొకడు మాత్రమే యున్నాడు. ఈ నారసింహ ప్రభువే మాధవరాయలకు స్నేహితుడై యుండునని సేనూహించుచున్నాను.

ఇబట నొక దీర్ఘమైన వచనమున మాధవరాయల బిరుదములు సభా విశేషములు విపులముగా వర్ణించినాడు. సభాసదులైన పండితులు మాధవ రాయలతో పూర్వులగు సురభివంశీయుల సాహిత్య సేవ నిట్లుగ్గడింతురు.

సీ॥ నెరి నిజాంకంబుగా నిర్మింపజేసె సన్మతి భర్తృహరి ముదిమల్ల నృపతి
కృష్ణవిజయ నామకృతికర్త తానయ్యె భూరిముమ్మడిమల్ల భూవిభుండు
ప్రౌఢ(మా)చంద్రికా పరిణయంబనుకృతి రచియించె మాధవరాయమౌళి
మేలిమా నక్షత్ర ఖేలపర్ణియొనర్చె మీతండ్రి నరసింగ మేదినీంద్రు

డనఘు భవదీయ వంశధరాధి పతులు
విశ్వ విఖ్యాతి గనిరిట్లు వేడ్కతోడ
ఆటుల నీవును శ్రీ మాధవాననీంద్ర
కృతి వినిర్మింప జేయుము కీర్తి కెక్క.

అప్పుడు మాధవరాయలీ సింగరాచార్యులను కృతి నిర్మించుమని కోరును. ఈ సందర్భమున కవి తన్నుగూర్చిన వివరములను మాధవరాయల నోట బలికించినాడు. కవి రామభట్టుడనియు, శేషభట్టరు వంశము కౌండిన్య గోత్రమువాడనియు, వెంకటార్య పుత్రుడనియు తెలియజేయు నొక నీస పద్యముగలదు. కవి తాత ముత్తాలను చెప్పుకొనలేదెందులకో! ఆటు తరువాత మరి మూడు నాల్గు పద్యములున్నవి. వానివలన సింగరార్యుడు గడియను నూరు పద్యములను గ్రక్కున చెమరుగుడు లాడునట్లు చెప్పగలవాడనియు, ఏకైక దిన ప్రబంధ నిర్మాణ దక్షుడనియు తెలియుచున్నది. ఇటనొక దీర్ఘవచనమింకను కవినిగూర్చిన వివరములను ప్రస్తుత గ్రంథమునుగూర్చిన విశేషములును చెప్పునట్టిది కలదు.

"మరియును నిదిగాక శ్రీ కేశవ విలాసాది ప్రబంధంబులనేకంబులు రచియించి విబుధ సంస్తుతులుగాంచి విద్యా ధన ధాన్య పుత్ర పౌత్రాది విభవ సమృద్ధుల విశ్రుతి వహించితివి నీవెంత ధన్యుండవని పచియించి యంతట లోకోపకారంబుగా శ్రీ రాయమదనపాల విరచిత శూద్ర ధర్మోత్పల ద్యోతినీ స్మృతి కౌముది యను గీర్వాణ మహాగ్రంథంబునందు మనుస్మృత్యాది స్మృతి శ్లోకంబుల కావస్తంబ సూత్రాది (సూ)త్రంబులకు బహుపురాణేతిహాస శ్లోకంబులకు పద్యంబులదిగాక గ్రంథకార (గ్రంథంబున కాక కొన్నిచోట్ల పద్యంబు లొకకొన్ని చోట్ల వచనంబులు మేధాతిథి ప్రభృతులచేత పచియింపబడిన శ్లోక వ్యాఖ్యానంబులకు ప్రయోగంబునకు వచనంబులునై విలసిల్లునట్లుగా తూచా మొదలైన ఏతద్వర్ణంబుల యందొకటైనా విడిచిపెట్టక విద్వజ్జనంబులెనని యభినుతింపనట్ల సర్వంబును సత్కృ(తి)గా నాంధ్రభాషను నిర్మింపు"మనియు "బారిగడుపుల నృసింహ స్వామి కంకితంబు గావింపు"మనియు తాంబూలమిచ్చినట్లు గలదు.

ఇచ్చటినుండి సురభివంశావతార వర్ణనముకలదు. ఇది సుమారురువది పద్యములదున్నది. సర్వజ్ఞ సింగభూపాలుడు మొదలుకొని సురభివారి వంశచరితము విపులముగా చంద్రికాపరిణయములో నున్నటు లేకలదు. ఇందనేక చారిత్రక విషయములును గలవు. ఈ మాధవరాయల తండ్రియగు నరసింగరావునుగూర్చి

"హరుల సామజముల నవరంగ పాచ్చావు
(పా)సగంగ నెవ్వని కొసగె మిగుల" అని యున్నది. నరసింగరాయలు ఢిల్లీపాదుషాయగు ఔరంగజేబుచే సత్కృతుడైనట్లు దీనివలన దెలియుచున్నది.

"సురభివారి వంశ చరితము"న నీ నరసింగరాయలకు మాధవరాయ డొకడే పుత్రుడున్నట్లు వ్రాయబడినది. కాని ఈ గ్రంథమువలన మాధవ రాయలకన్న పెద్దవాడగు బిరిసింగరాయ డొకడుండినట్లు తెలియుచున్నది. ఒక సీసమాలికలో కాకతీయులనాటినుండి సురభివంశ ప్రాభవముగడింపబడినది. ఆ సీసమాలికలోని కొన్ని పాదము లుదాహరింతును.

"కాకతీయ నృపాల ఘనరాజ్య సంస్థాపనాచార్య వరబిరుదాంకుడగుచు
పద్మనాయకులకు ప్రఖ్యాతిగావించె శ్రీరావు సర్వజ్ఞ సింగనృపతి
రాజిల్లు (స)ద్రాయ రాజ్యపద ప్రౌఢి భూప సమాజైక పూజ్యులగుచు
రమణ సాహసవృత్తి రణములు గుడిపిరి నేటుగా మేటి వెల్గోటివారు
ఇల గోలుకొండలో నిభరాము శపవద్ద విశ్రుత వీరాధి వీరుడగుచు
అసమాన చర్యల నారూఢికెక్కుచు రంజిల్లె.....ణ రావుఘనుడు
రాజాధిరాజా వరంగ శాహాదత్త గజఘోటక స్తోమకలితుడగుచు
నాంధ్రభూపతులలో నారూఢికెక్కును జట్రపోలి నరసంగజనవిభుండు

ఈ సీసమాలిక తరువాత మరిమూడు నాల్గు పద్యములందు మాధవ రాయలను నాశీర్వదించుటయు, భగవంతుని మాధవరాయల కక్షైశ్వర్యము లిచ్చుటకు వేడుకొనుటయు కలదు. ఆటుతరువాత షష్ట్యంతములు చెప్పి గ్రంథమారంభించినాడు. ఆశ్వాసాంత గద్యములందాయా ఆశ్వాసము లందున్న విషయములను సంగ్రహముగా నుట్టంకించినాడు. ప్రథమాశ్వాసాంత గద్యమిట్లున్నది.

"ఇది శ్రీమదుజ్జ్వల సీతారామ చంద్రాంఘ్రి సరోరుహ సేవా మరంద పానమత్త మిళిందాయమాన మానస మహా దివ్య చరవర శరన్నీరద నారదాభ్రధునీ శుభ్ర సరసీరుహ సమానకీర్తి నికరోల్లస త్పంటలవెల్లి శ్రీ నురభి మాధవరాయ భూవలేంద్ర ప్రదత్త ప్రకట సకల సౌభాగ్య సాంబ్రాశేష విశేష గుణోల్లస చ్ఛేషభట్టరు వేంకటార్య తనూభవచంద్ర శ్రీ సింగరార్యకవి ప్రణీతంబైన శూద్ర ధర్మోత్పల ద్యోతినీ స్మృతికౌముదియను మహా సత్కృతియందు శూద్రునకు గర్భాదానాది సంస్కార విషయాధికారా నధికార చింతా నిరూపణంబున నగ్న్య భావచింతా నిరూపణంబును, సంధ్యా వందనాధికారాభావ నిరూపణంబును, దీక్షాధికారంబును, బ్రహ్మజ్ఞాన నిరూపణంబును, వివాహ భేద వివరణంబును, వివాహేతి కర్తవ్యతా ప్రతిపాదనంబును వివాహ నిరూపణంబును, నామసంస్కారాది నిరూపణంబును ధర్మనిరూపణంబును నన్నది ప్రథమాశ్వాసము"—

దీనిక్రింద "విక్రమ సం॥ ఆషాఢ శు॥ ౨ భానువారం రెండుఝాముల వేళకు వ్రాశినది" అని కలదు. ఇది క్రీ. శ. 13-7-1760 తో సరిపడును. ఇది స్వయముగా కవి వ్రాసిన తేదియైనను కావచ్చును లేదా యనతికాలము నకే వెలువడిన రెండవప్రతి వ్రాయబడిన తేదియైనను కావచ్చును. ద్వితీయాశ్వాసమందున్న విషయములివి.

"శూద్రాశుచి నిరూపణంబును, శూద్రాశుచి పద్ధతియు, నేకోద్దిష్ట విహితా విహిత నిర్ణయంబు, నేకోద్దిష్ట శ్రాద్ధ పద్ధతియు, సపిండీకరణ పద్ధతియు, పార్వణ శ్రాద్ధ విధానంబును ....."

తృతీయాశ్వాసమందున్న విషయములివి.

"బ్రాహ్మము హూర్తాదారభ్య (శౌచ) విధ్యాదిక నిరూపణంబును, దంత ధావన విధియును, దంతధావన పూర్వక ప్రాతస్స్నాన విధి నిరూపణంబును, శూద్రమాధ్యాహ్నిక స్నానవిధి ప్రకారంబును, శూద్రబ్రహ్మ యజ్ఞపూర్వక తర్పణాదిక విధానంబును, శ్రాద్ధపద్ధతియును, భోజన పద్ధతియును, శయనాది నియమ ప్రకారంబునన్నది"—

ధర్మశాస్త్ర గ్రంథమందలి వచనము లాటి వ్యావహారిక భాషకు చక్కని యుదాహరణములు. పీఠిక ఆనాటి సాంఘిక చారిత్రక విషయములకు దర్పణము.

[ఆంధ్రప్రదేశ్ సాహిత్య ఎకాడమీ వారి సౌజన్యంతో]

---డాక్టర్ బి. రామరాజు

## నౌకాదళ శిక్షణలో స్వయంపోషకత్వం

### భారతదేశములో యుద్ధ నౌకల నిర్మాణం: అడ్మిరల్ కటారీ ప్రసంగం

న్యూఢిల్లీ, డిసెంబరు 13

నౌకాదళప్రధాని వైస్ అడ్మిరల్ ఆర్. డి. కటారి ఇటీవల 15 వ సీనియర్ నౌకాదళాధికారులమహాసభను ప్రారంభిస్తూ, స్వదేశంలో నౌకాదళానికి కావలసిన నౌకలను విరివిగా ఉత్పత్తిచేయడమేగాక, ఉత్పత్తి ప్రమాణాలను పెంచడంకూడా అవసరమని ఉద్ఘాటించారు. నౌకాదళానికి కావలసిన నౌకలను నిర్మించడం విషయంలో ఇటీవల నాందీప్రస్తావన జరిగిందనీ, కొన్ని చిన్నతరహా నౌకలను నిర్మించి ఇదివరకే జలప్రవేశం కూడా చేయించడం జరిగిందనీ ఆయనఅన్నారు. కలకత్తాలోని గార్డెన్ రీచ్ వర్కుషాపులు, బొంబాయిలోని మజగాన్ డాకులు ఈ రెండు పైపేటు నౌకా నిర్మాణ యంత్రాగారాలను ప్రభుత్వం ఇటీవల స్వాయత్తం చేసుకోవడంతో స్వదేశములో యుద్ధనౌకల నిర్మాణానికేమి నౌకల మరమ్మతుకేమి కొంతవరకు అవకాశాలు ఏర్పడ్డాయని చెప్పారు

సమావేశానికి ఉపరక్షణమంత్రులు సర్దార్ సుర్జిత్‌సింగ్ మజీథియా, శ్రీ కె. రఘురామయ్య, రక్షణశాఖకార్యదర్శి శ్రీ ఓ. పుల్లారెడ్డి, ఆర్థిక సలహాదారు శ్రీ ఎస్. జయశంకర్, నౌకాదళానికి రక్షణ, ఆర్థిక మంత్రిత్వశాఖలకుచెందిన సీనియరు ఆఫీసర్లు హాజరైనారు. నౌకాదళం ఆధునికీకరణ, వైమానిక శిక్షణ, ఇండోనీషియా, బ్రిటను, ఫ్రాన్సులలో ఇటీవల తన పర్యటన, నావికులు, వారి కుటుంబాల యోగక్షేమాభివృద్ధికితీసికున్న చర్యలు మొదలైన విషయాలనుగురించి అడ్మిరల్ కటారీ ప్రస్తావించారు. వచ్చేపడు విమానవాహకనౌక "విక్రాంత్" భారతదేశానికి రావడంతో నౌకాదళ ఆధునికీకరణలో ప్రస్తుతం సాగుతున్న ఘట్టం పూర్తిఅవుతుందనీ, అప్పటికి బ్రిటనులో భారత నౌకాదళంకోసం నిర్మించిన 2 ఫ్రిగేట్లుకూడా స్వదేశం వచ్చి నౌకాదళంలో చేరుతాయని అన్నారు.

శిక్షణ సౌకర్యాల విషయం ప్రస్తావిస్తూ మనసిబ్బందికి ప్రారంభశిక్షణ, ప్రత్యేకశిక్షణాకూడా స్వదేశంలోనే ఇవ్వబడుతోందనీ, ఇండోనీషియా, సింహళం, ఎథియోపియాలకుచెందిన నౌకాదళ సిబ్బందికికూడా కొంత మందికి స్వదేశంలో శిక్షణసౌకర్యాలు కల్పించడం జరుగుతోందనీ చెప్పారు.

## శరీరావయవాల పునరుద్ధరణ

మాస్కో, డిసెం 13

అనుకూల పరిస్థితులలో సప్త జీవుల అవయవాలన్నింటిని గుండెతో సహా, పునరుద్ధరించవచ్చుననిసోవియట్ శాస్త్రజ్ఞులు అభిప్రాయపడుతున్నారు.

మాస్కో జీవశాస్త్రజ్ఞుడు ప్రొఫెసర్ లెవులియొజ్నర్ తన పరిశోధనాలయంలో యీ విషమై ముఖ్యమైన వివరాలను సేకరించారు. ఉదాహరణకు ఒక ఎలుక నుండి ఒక కిడ్నీ, రెండవ కిడ్నీలో ఒక భాగమూ తీసివేయబడ్డాయి. కొంతకాలానికి రెండవకిడ్నీలో మిగిలినభాగం పెరిగిపెద్దదై రెండింటిపనినీ చేసింది. అలాగేపందులు కోతుల అవయవాలపై జరిగిన పరిశోధనలు మంచి ఫలితాలిచ్చాయి.

మాస్కోలో జరుగుతున్న కణాల పునరుద్ధరణగురించిన రెండవవైజ్ఞానిక సభలో ప్రొఫెసర్ లియొజ్నర్ యీ విషయమై ప్రసంగించారు.

చుంచెలుకల స్ప్లీన్ పునరుద్ధరణ విషయంలో తానూ, తన సహచర శాస్త్రజ్ఞులు అద్భుతమైన ఫలితాలు సాధించినట్లు ఆయన తెలియజేశారు. ఈ అవయవంలో పదోవంతుమాత్రమే వదిలివేయబడిందనీ, పక్షంరోజులలో అదిపెరిగి మామూలుగా పని ప్రారంభించిందనీ ఆయనన్నారు.

ఈఫలితాలు శస్త్రవైద్య యితోధి కాభివృద్ధికి అత్యంత ముఖ్యమైనవని ప్రవీణులు అభిప్రాయ పడుతున్నారు. (టాస్).

---

మహబూబ్‌నగర్ తాలూకా యువజన కాంగ్రెసు ప్రచారం

జడ్‌చర్ల, డిసెం 13

మహబూబునగర్ తాలూకాలో గల గ్రామాలలో శ్రీయుతులు బి. జంగయ్య (ప్రధానకార్యదర్శి) జి. వెంకట్రావు (జిల్లాయువజనకాంగ్రెసు ప్రతినిధి) ఆయా గ్రామాలలో పర్యటించి యువజన సమావేశాలుజరిపి తాలూకాకుగాను యూనిటు కమిటీలను ఏర్పాటుచేస్తూ యువజనులను వెంటనే యువజన కాంగ్రెసులో చేర్పిస్తూ గ్రామగ్రామాన యువజన కాంగ్రెసు ప్రచారంసల్పిరి. తాలూకా యువజనకాంగ్రెసు కార్యాలయం జడ్‌చర్లలో స్థాపించుటకు కార్యాలయము ప్రారంభోత్సవం జరుపుటకు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. శిద్దిలింగప్ప, పి. హన్మంతరావు (యం పి.) లనుఆహ్వానించుటకు తీర్మానించబడినది.




"మనకు ఎన్నిరకాల డాక్టర్లున్నారురా" అని ప్రశ్నఅడిగితే, వారపత్రికలలో కార్టూను వాక్యాలు చదవడం అలవాటైన ఒకపిల్లవాడు వెంటనే లేచి "అల్లోపతిక్, ఆయుర్వేదిక్, యునానీ- అని మూడురకాల డాక్టర్లున్నారుసార్" అని జవాబిచ్చాడట. వెంటనే తనకున్నానుమనుకున్న తెలివి తేటలన్నీ ముఖంలోకి చొప్పించుకొని లేచి ప్రక్కపిల్లవాడు "ఇంకోటిమర్చిపోయాడుసార్, హోమ్యోపతిక్ కూడానండి" అన్నాడట. ఆ మేష్టరు క్కూడా హోమ్యోపతిక్ డాక్టర్ల తెగనుగురించి జ్ఞానకములేదల్లేఉంది. "బొనర్రా" అని అప్పుడు డాక్టర్ల తెగలు నాలుగుఅని తేల్చాడట. ఎందుకంటే, ప్రభుత్వం గమనించకపోవడం అలాఉంచినా, పేద్ద లేబరేటరీలాగా సీసాలు, మందులు, కత్తెర్లు, చాకులు, జేనినులు, దూది, బాండేజిక్లాత్-యీ సరంజామా హంగు లేకుండా మొత్తం ఎంతపెద్ద ఆసుపత్రివైనా సూటుకేసు అంత పెట్టిలో యిమిడ్చివేయగల హోమ్యోపతివిధానం ఎలాకంటికి కనిపిస్తుంది చెప్పండి!

ఈ తర్జనభర్జన లేమిటిగానీ, ఒక్క విషయం! ఇంతలో మరోపిల్లవాడు లేచి "మనకు ఉన్న డాక్టర్ల రకాలు రెండేరెండండి" అన్నాడట. దానితో మేస్టరు కంగారుపడి ఛరునచూచి ఏమిటో చెప్పమన్నాడు. ఆపిల్లవాడు బొన్సులకొద్దీ ప్రాగిన లోకజ్ఞానాన్ని నెమరుకు తెచ్చుకుంటూ "సరుకు డాక్టర్లు, విరుదుడాక్టరు" అన్నాడట!

బొను! ఉన్నమాట చెప్పాడు ఆపిల్లవాడు. డబ్బువెచ్చించి ఏళ్ళతరబడి శ్రమపడి చదివి డాక్టర్లయ్యేవాళ్ళు ఏకతగ; నలుగురి మంచితనాన్ని సంపాదించడం ద్వారానో నలుగురికి మంచిచేయగల స్థానంలో ఉండడము ద్వారానో ఒకానొక అనుభవ విజ్ఞానాన్ని సంపాదించి డాక్టర్లయ్యేవాళ్లు మరోతగ. అశుభంశుభం ఎరగని పిల్లవాడొకడు డా॥ రాజేంద్రప్రసాద్ నిజంగా ఎం.బి.బి.యస్, ప్యాసయారనుకున్నాడట. కాదురా, ఆయనకది గౌరవ విరుదురా అనిచెపితే డా॥ కేస్కార్ అంటారుకదా మరి ఆయన గౌరవ డాక్టరే అవుతారుగా అన్నాడట. అందుకే మన నాయకుల జీవితాలు మనంచదవాలనడం. వాళ్ళు ఎన్నెన్ని కష్టాలుపడి ఎన్నెన్ని త్యాగాలుచేసి ఏయే గౌరవాలుపొంది ఎలా దేశనాయకులయ్యారో తెలిస్తేనవ్వు మన డాక్టర్లలో సరుకుడాక్టర్లెవరో, విరుదు డాక్టర్లెవరో - మన సంగతి అలా వుంచండి-మన పిల్లతరంవాళ్ళకు తెలియదు.

కాని సరుకు డాక్టర్లలోకూడా సరుకు తక్కువైపోయే యుగమిది. అంశా కండెన్స్‌డ్‌కోర్సులు, ఇంటెగ్రేటెడ్‌కోర్సులు, భారీవిరాళమిస్తేనే సీట్లుగామారిపోయి డాక్టరీచదువులు వ్యాధుల్ని ఎక్కువచేయగలవారిని ఉద్యోగాలలోనము ఉన్న ఉద్యోగాల్ని నిలబెట్టుకోవడం కోసమూ తాపత్రయ పడగలవారినీ తయారు చేస్తున్నట్లు అపప్రథ ఒకటివుందినుమండి! తరువాత ఇన డాక్టరేటు పట్టాలు పొందడానికిథీసిస్‌లు తయారుచెయ్యడంకూడా "పైరవీల" స్థాయిలోకి వచ్చిందని మరోఅపప్రథ! యూనివర్సిటీల్లోడాక్టరేట్లు బహుళార్థ సాధకంగా ఉంటున్నాయనీ డాక్టరేటు పట్టాలకు యూనివర్సిటీలు చౌక దుకాణాలు గామారుతున్నాయనీ "కూసే"వాళ్ళ కుమనం చెప్పగలిగింది ఏమీ లేదనుకోండి! అయితే మనదేశానికి విదేశీయులు వస్తుంటారా, వాళ్ళందరు కూడా ప్రతివాడూ డాక్టరేటు పట్టాదారుడే! కాని మన డాక్టరేట్లకు వాళ్ళడాక్టరేట్లకు ఒక్కతేడాఉందిట. వాళ్ళు ఏవిషయంలోకృషిచేసి డాక్టరేటు సంపాదించారో ఆవిషయంలోనే వాళ్ళు తమజీవనాన్ని గడుపుతూ ఆ రంగంలో నిపుణులయ్యేఅవకాశాలుంటాయనీ మన డాక్టరేట్లుమాత్రం పట్టాపొందేవరకే తప్ప ఆపిమ్మట జీవితంలో తన థీసిస్‌నుగురించిన అభివృద్ధి కృషి, నిపుణదీక్ష అవసరమేలేని పరిస్థితులలో జీవిస్తుంటారని ఒకవాదం వుంది. (డాక్టరేటు పొందజాలని వాళ్లెవళ్ళో లేవదీసి ఉంటారు, యీ వాదాన్ని.) అయినా (ఆహారరంగంలోవలె) విద్యారంగంలో మేధావుల అధికోత్పత్తి తప్పకుండా అభిలషించవలసిందే.

కాని వీళ్ళకన్న విరుదు డాక్టరే కొంతనయం. ఎందుకంటారా, వాళ్ల వల్ల దేశానికేదోకొంత ఏదోరంగంలో లాభం ఉండివుంటుంది. లేదా ఆడాక్టరేటువిరుదు ప్రసాదించిన యూనివర్సిటీకైనా వాళ్ళుమేలుచేసిఉంటారు. వీళ్లని పెట్టుడాక్టర్లని కొందరుతుస్కారించివేస్తారుగాని, అది నాకునచ్చదు. పెద్దల్నిగానీ, అనుభవజ్ఞుల్నిగానీ, ఉత్తముల్నిగానీ, ఉపకారపరుల్నిగానీ గౌరవించడం మనభారతీయసంప్రదాయం. మహామహోపాధ్యాయ, కళాప్రపూర్ణ విరుదులిలాంటివేకదండి. ఇంగ్లీషువాడు అలవాటుచేసిన రావుబహద్దర్, రావుసాహెబులూ అలాంటివే. సామ్రాజ్యం లేకపోయినా సమ్రాట్టుపదవి లేకపోయినా ఫలానా సమ్రాట్టు అనడమూ మన భక్తిప్రపత్తుల్ని తెలుపడానికి ఒక నిదర్శనం. ఈ విరుదు డాక్టరులు వాళ్ళవాళ్ళవ్యక్తిత్వాల పొన్నత్యానికి అంతస్తుకు ఈనాడు నిదర్శనాలనవచ్చు. నిలిచివున్న కాంగ్రెసు కుర్రవృద్ధుల్లో ఘటికుడైన అయ్యదేవర కాళేశ్వరరావుగారికి ఆంధ్ర యూనివర్సిటీ మొన్ననే డాక్టరేట్ ఇచ్చి గౌరవించిందంటే, అదినిజంగా గర్వదాయకం. అలాగే మన ఆంధ్ర పితామహులకూఉస్మానియాయూనివర్సిటీ డాక్టరేట్ యిచ్చి గౌరవిస్తే వద్దంటామా? పొనండోయ్ ఇంకోవిషయం. ఇప్పటివరకూ మన ఆంధ్ర ముఖ్యమంత్రులందరూ డాక్టర్లే. పూర్వ హైదరాబాదు ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావుగారు డాక్టరే. అలాగే ప్రథమాంధ్ర ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి స్వర్గీయ టంగుటూరి ప్రకాశంగారు డాక్టరే(ఆఫ్‌లెటర్స్). గోపాలరెడ్డిగారిని ఆంధ్రవిశ్వవిద్యాలయము డాక్టరేట్ ఇచి సత్కరించింది. సంజీవరెడ్డిగారికి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ విరుదుప్రసాదించింది. మరి యువకుడు కళాభిజ్ఞుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి అయిన సంజీవయ్యగారికి డాక్టరేట్ విరుదునిచ్చి సత్కరించే అవకాశాన్ని మన ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎందుకు వినియోగించుకోరాదు? ఈ నెల్లోనే 20వ తారీఖునేగా స్నాతకోత్సవం!

ఇంతలో ఏమూలనుంచో "డబుల్ కాలం పెడ్డింగుతో పత్రికలు చెయ్యదగినంత గొప్ప స్టేటుమెంటురా నీది" అంటూ వాజమ్మలేచాడు. ఇక వాడు నోరువిప్పాడంటే నేను గప్‌చుప్. "ఇంతెందుకు? పైన పెద్దవాళ్ళు లేరూ, అంతా మనదేనా యేమిటి" అని వాడిని కూచోపెట్టి మైఅయిపోయిందన్న మిషతో అప్పటికి క్లబ్ తలుపులు మూసివేశాం.

—సాధారణుడు.

ఇప్పుడు
గోద్రెజ్ క్షౌరపు రౌండ్
ఆకర్షణీయమైన ప్లాస్టిక్ బరిణెలో వున్నది.

ఎక్కువ లాథెండర్ పరిమళము, చాల బాగుగా చిక్కదనము నిలవుండును. సౌగసైన దంతం, నీలం, ప్లాస్టిక్ బరిణెలో నున్నది—ఐనను చాలా—నేపు నిలవుండే మీగడ వంటి నురుగును రగిలించే గోద్రెజ్ క్షౌరపు రౌండ్, ఇటు వంటి యితర క్షౌరపు రౌండ్ల కంటె తక్కువ ధర గలది.

ఉచితం
ఒక అపోలో బ్లేడ్ ప్లాస్టిక్ బరిణెలో నున్న ప్రతి గోద్రేజ్ క్షౌరపు రౌండ్‌తో

గోద్రెజ్ శ్రేష్ఠమైన సబ్బులను రయారు చేయును

స్నానమునకు, బట్టలు తుడుచుటకు—క్షౌరమునకు కూడ!

# చిత్తశుద్ధితో కర్మానుష్ఠానం

## గద్వాల గీతాజయంతి సభల్లో శ్రీ శిష్టా సుబ్బారావు ప్రసంగం

(మా. వి.)

గద్వాల, డిసెం 13

అలంపురంలోని సంస్కృత కళాశాల అధ్యాపకులు, తర్క శిరోమణి శ్రీ వేంకటేశ్వరశాస్త్రి అధ్యక్షతన స్థానిక గీతా జయంత్యుత్సవాల సందర్భంగా శ్రీ శిష్టా సుబ్బారావు రచించిన "అనుష్ఠానము" అను గ్రంథ ఆవిష్కరణ యీ నెల 1వ తేదీన గద్వాల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సూర్యనారాయణచే జరుపబడింది. శ్రీ సుబ్బారావును గీతా ప్రచారక సమితివారు నూతన శాలల్లాలు, రు. 100/- లు ఇచ్చి సన్మానించినారు. గీతావ్యాసరచన పోటీలో ప్రథమ, ద్వితీయులుగా నెగ్గిన విద్యార్థులు విఠోబా, ముకుందరావులకు- గీతా పఠనలో శ్రీనివాసాచారి, విఠోబా అను విద్యార్థులకూ, చిత్రలేఖన (గీతా పురుషుడు-గోమాత) లో మధుసూదనరావు, వేంకటేశ్వరరావులకు, "బుఱ్ఱకథ" చెప్పిన విద్యార్థినులు మాకురి ప్రభావతి, శాంత, నుజాతలకు బహుమతులను (గీతా ప్రచారక సమితి అధ్యక్షులు; గద్వాల శాసన సభ్యులు శ్రీయుత ధర్మవరం సత్యారెడ్డి చే బహూకరింపబడినవి). శ్రీ వేంకటేశ్వరశాస్త్రి అందజేశారు.

అధ్యక్షులు శ్రీ శాస్త్రి "శాస్త్రమే కున్న. అది లేనివాడే గుడ్డివాడు. సుబ్బారావుగారికి చర్మచక్షువులు గాజు కళ్లు పోయినా శాస్త్ర నేత్రమున్నది. దానికి కనబడని వస్తువే లేదు. ఈ జీవిత యాత్ర సాగుటకు శక్తి, యుక్తి రెండూ కావాలి. ఈ శరీరం నశించేది. ఇది రథము. ఇంద్రియాలు గుఱ్ఱాలు, మనస్సు పగ్గము వాటిని బిగపట్టేది బుద్ధి. ఇంద్రియాలను ఉచ్ఛృంఖలముగా పరుగెత్తనీయకుండా మనో నిగ్రహము కలిగివుంచుతుంది బుద్ధి. అట్టి బుద్ధి గలవాడే బుద్ధిమంతుడు" అన్నారు.

శ్రీ శిష్టా సుబ్బారావు తమ ప్రసంగంలో, తాము తెనిగించి, సభలో ఆవిష్కరింపబడిన "అనుష్ఠానము"ను గ్రంథమును గురించి పరిచయం చేస్తూ సాకోరిలో స్థానమేర్పరచునట్లు శ్రీ ఉపాసనీ బాబాగారి వాక్సిద్ధ అయిదు సంపుటాలుగా మహారాష్ట్రంలో ప్రచురితమైనది. ఈ అనుష్ఠానమనునది అందరికొరకటి, వారి ఉపన్యాస సారము. ఈ గ్రంథము భగవద్గీతలోని ఆరవ అధ్యాయమునకు అనుగుణంగా వుంటుంది. సాధకులకు మనోనిగ్రహము చేయుటకు పుపకరిస్తుందీగ్రంథమని అన్నారు.

"జ్ఞానషట్కము"ను గురించి ప్రసంగిస్తూ శ్రీ సుబ్బారావు "ఈ జ్ఞానయోగానికి సంబంధించిన ఆరధ్యాయాలలో మొదటి మూడధ్యాయాలు కేవలం వేదాంతమయము. రెండవ మూడధ్యాయాలు ప్రపంచ విషయ సంబంధములైనవి. ఇందులో వైశ్యాలన్నీ కలిస్తే పురుషుడు, క్షేత్రజ్ఞుడు అవుతుంది. పైన్సులన్నీ యీ క్షేత్రాన్ని గురించే తెలుపును. ఈ ప్రకృతి త్రిగుణాత్మకము. ఇవి యేలా మోహపాశమున బంధింపబడునో వివరించబడింది. ప్రకృతి భ్రమకు లోనైతే జనన మరణ ప్రవాహానికి గురి అవుతామని తెలుసుకోడమే జ్ఞానము. చివరన గుణాతీత లక్షణం తెల్పబడింది. 15వ అధ్యాయంలో దేవుడు, జీవుడు, ప్రపంచముల గురించిన్నీ, 16వ అధ్యాయంలో మానవ జాతిని దైవ - అసురులుగా విభజించి ఆ లక్షణాలూ వివరించబడినవి. దైవత్వము అంటే సత్వ గుణము. రజో గుణము రాక్షసులలో, తమోగుణము మానవులలోవుంటవి. ఆరిషడ్వర్గము నాశయించి బ్రతికే వారు చివరకు నరకం చేరుతారు. నియమబద్ధమైన ప్రవర్తన వలన జ్ఞానం, తద్వారా మోక్ష సాయుజ్యం లభించగలవు అన్నారు.

కర్తవ్య నిర్వహణలో ఏమి చేసినా తప్పుకాదు కాని, స్వార్థంతో పరులకు బాధాకరంగా చేయడం దోషం. కర్మ కేవలం పొట్టకేగాక చిత్తశుద్ధికి అవసరము. భ్రమను మాత్రం వదలించుకోవాలి. అది వదలితే వైరాగ్యము. ఆ వైరాగ్యం నిష్కామంతో లభిస్తుందన్నారు.

ఈశ్వరుడు సర్వభూతముల్లోనూవున్నాడు. ఆ భావనతోనైనా ఆరాధించాలిలేదానాలో నేవున్నాడు అనైనా ఆరాధించాలి. సర్వధర్మములను వదలి తననే ఆశ్రయిస్తే గోపికల మాదిరి, ఆ భగవంతుని పొందగలము. జ్ఞానము, చైతన్యం, ఆచరణ యివి వున్నచోట న్యాయ ధర్మములు అన్నీ వున్నవి. తెలివి అనేదే ఆత్మ. దాని చైతన్యమే భగవంతుడు. పరమాత్మ అంతఃకరణలో వుంటాడు. ఈ కంటికగపడే వస్తువులను చూడడము మానితే అంతర్వస్తు గోచరమవుతుంది. స్థూల నేత్రంతో చూడలేము. మనో నేత్ర శక్తి కావాలి.

పురుష సంపర్కం లేకుంటే ప్రకృతి జడమవుతుంది. సంపర్కముతోనే చైతన్యవంతమవుతుంది. పటు శక్తిమంతమవుతుంది. వాసన త్రయమే సంసార బంధాలు. దాని నిజం తెలుసుకుంటే దానినుండి విముక్తి.

తమోగుణమనేది పరాకు, సోమరితనము, నిద్ర అని మూడు రూపాలుగావుంటుంది. సత్వ గుణములో పుణ్యకర్మాచరణ, రజో గుణములో ఆశ వుంటవి. మబ్బు సూర్యుని కప్పలేదు. మన కంటిని కప్పడంతో అలా కనిపిస్తుంది. అలాగే ఆత్మను బంధించగలిగేది"అని శ్రీ సుబ్బారావు వివరించారు. కార్యదర్శి అభివందనలతో మూడు రోజుల గీతా యజ్ఞ కార్యక్రమం పరిసమాప్తమైనది.

### గద్వాల కళాశాలలో గీతోపన్యాసము

గద్వాల ఆర్టు మరియు సైన్సు కళాశాలలో కూడా హైదరాబాదు దివ్యజీవనసంఘ అధ్యక్షులు శ్రీ శిష్టా సుబ్బారావు గీతోపన్యాస కార్యక్రమము యేర్పాటు చేయబడినది. కళాశాల ప్రిన్సిపాలు శ్రీ సూర్యనారాయణ అధ్యక్షత వహించారు. శ్రీ సుబ్బారావు విద్యార్థులనుద్దేశించి "అర్జునుడిని నరుడన్నారు. అంటే అతడు మానవులందరి ప్రతినిధి. గీతలు సార్వజనీనమైనవి. మనలో నే కౌరవ పాండవ యుద్ధం జరుగుతుంది. ధర్మబద్ధమైన జీవితం పాండవులది. అధర్మప్రవర్తన కౌరవులది. ధర్మానుసరణే భగవద్దర్శనం కలిగిస్తుంది. మనసులోని సత్సంకల్పాలు పాండవులు. దుర్వాసనలు కౌరవులు దుర్యోధనుడు అంటే దుర్మార్గుడు అని మనలో జరిగే యుద్ధచిత్రప్రదర్శనే భగవద్గీత.

విద్యార్థులలో ఉపాధ్యాయుని యందు గౌరవము, విద్యయందు ఆసక్తి వుండాలి. కర్తవ్యాచరణ ముఖ్యము. ఫలితాలవంక ధ్యాసపెట్టకుండా పని చేయాలి విద్యార్జన చేయాలి. పక్షపాతబుద్ధి వదులుకోవాలి.

భగవంతుని యీ మన లేబరేటరీలలో యెంత పరిశోధించినా చూడలేము. అతడు అణుస్వరూపుడు. అతని ప్రేమించడమే పూజించడం. మనను చంచలం. దాన్ని స్థిరం చేసుకోడానికి విజ్ఞానం కావాలి. స్థిర మనసుకు ప్రాధాన్యం ఇవ్వడము లేదు మన జీవితం ఎలాగుండాలి అన్న సమస్యే లేదు!

పాశ్చాత్య విద్యా విధానమంతా చీకటిలో పరుగెత్తడం లాంటిది. జ్ఞానజ్యోతి పట్టుకొని చేస్తే పని సాఫీగా జరుగుతుంది. కర్తవ్య నిర్వహణ- విద్యార్జన- భగవంతుని(గురువు) యందు భక్తివిశ్వాసాలు ప్రాపంచిక విషయాలకు ప్రాముఖ్యం యివ్వకుండుట ఇవే విద్యార్థిదశలో ఆచరించవలసిన ముఖ్యధర్మాలు" అన్నారు.

### గీతాప్రచారక సమితి నూతన కార్యవర్గం

గద్వాల గీతాప్రచారక సమితి కార్యవర్గ సమావేశము డిసెంబరు 2వ తేదీన శ్రీ శిష్టా సుబ్బారావు అధ్యక్షతలో జరిగినది. నూతన కార్యవర్గ నిర్మాణం జరిగినది.

అధ్యక్షులు: శ్రీ నంద్యాల అనంత రాఘవాచార్యులు. ఉపాధ్యక్షులు: శ్రీ టి. నాగప్ప, శ్రీ కె. ప్రభాకర వర్ధన్ కార్యదర్శి. శ్రీ డి. కె. సత్యారెడ్డి శాసనసభ్యులు. శ్రీ గొట్టిముక్కుల కృష్ణమూర్తి, శ్రీ మతి లక్ష్మీపురం శివమ్మ, శ్రీ గుడి వెంకటరోబాచార్యులు, శ్రీ గట్టు నరసింహయ్య, శ్రీ పల్లెపాడు జనార్దనరెడ్డి శ్రీతిప్పారెడ్డి, ఆడ్వోకేటు. శ్రీ డాక్టరు పి.ఆర్. రాయ్ సభ్యులు.

ఈ నూతన కార్యవర్గము యీ కింది తీర్మానముల గావించినది;

(1) ప్రతి ఏకాదశినాడు శ్రీకృష్ణ మందిరమున వయోజనులకు గీతా తరగతుల నిర్వహించుట.

(2) ప్రతి శని, ఆదివారములు విద్యార్థులకు గీతా తరగతుల నిర్వహణ.

(3) సమితి నిర్వహణకై సభ్యులు నెలకొక రూపాయి చందానిచ్చుట.

(4) ముఖ్యమైన పండుగలు, పర్వదినములు, మహాపురుషుల జన్మ దినములలో సభలు జరిపి, వాని ప్రాముఖ్యములను ప్రబోధించుట.

(5) ఆధ్యాత్మిక గ్రంథ ప్రచురణ. ప్రచారములద్వారా భగవద్భక్తి ప్రబోధము గావించుట.

# లేఖావళి

### నిర్వసమెట్లలో గంగాదేవి చెరువు పునరుద్ధరణకు విజ్ఞప్తి

ఆర్యా!

మా గ్రామములో ప్రజలు వెనుకబడిన జాతులు మొదలగువారు చాలా బీద స్థితిలో ఉన్నారు. ముందు మా గ్రామము జాగీరు కావటమువలన ఆ జాగీరుదారుగారు మా గ్రామము తెగిపోయిన చెఱువులను బాగు చేయించలేదు. అట్టి చెఱువులు తెగిపోయి దాదాపు 40 సంవత్సరములు అవుచున్నవి. ఇట్టి ఆర్థిక కొరతవలన గ్రామ ప్రజలు "గ్రామ జన సేవా సంఘం" తేది. 10-12-1953 వ రోజున స్థాపించినాము. ఆరోజునుండి పై చూపిన చెఱువుల కార్యాయిసాగింపుచు నేయున్నాము. తేది. 8-11-1960వ రోజున ప్రభుత్వమువారు జిల్లా సర్వే పార్టీని సర్వే చేయుటకై పంపించినారు. సర్వే మదద్ గారు శ్రీ టి. శ్రీరాములుగారు తేది. 12-11-1960వ రోజు మా గ్రామము వచ్చి మా "గంగదేవి" చెఱువు మొత్తము తిరిగి చూచి అయినంతవరకు తొందరలో "గంగదేవి" చెరువును బాగు చేయించే ప్రయత్నము చేస్తానని వాగ్దానము చేసినారు. మరియు తేది.28-11-1960వ రోజు సర్వేడి విజన్ మహబూబ్ నగరు నుండి శ్రీ మొహెత్ మీన్ గారు మా గ్రామము వచ్చినారు. వారుకూడ మా "గంగదేవి" చెరువు మొత్తం తిరిగి చూచినారు. తర్వాత ప్రజలందరు "ఈ గంగదేవి చెరువుకు పూర్వము ఏటి కాల్వ ఉన్నది, యిప్పుడుకూడ అదే కాలువను బాగు చేయించినట్లయితే చెరువులో ఎల్లప్పుడు నీరు ఉండును"ని శ్రీ మొహెత్ మీన్ గారితో చెప్పినారు.

శ్రీ మొహెత్ మీన్ గారు పూర్వపు కల్లెడ తిరిగి చూచినారు. వారు కూడ సర్వే ఓర్సియల్ గారితో కల్లెడ కాల్వసర్వే చేయుమని అనుమతి యిచ్చినారు. మా ప్రజలందరితో కూడ శ్రీ మొహెత్ మీన్ గారు సంపూర్ణ హృదయముతో మాట్లాడి "మీ చెరువును యీ కొద్దిరోజులలో బాగుచేయించుతామ"ని చెప్పినారు. మాపై దయదలంచి పైఅధికారులు కూడ చెరువుకు తొందరగా మంజూరు ఇచ్చి మా బీద ప్రజల అభివృద్ధి చేస్తారని ఆశించుచున్నాము.

ఇట్లు

ఆర్. రాములు, ప్రు॥ కార్యదర్శి, గ్రామ జనసేవ సంఘం, నిర్వసమెట్ల-తా॥ మ॥ జి॥ నల్లగొండ.

---

### నందికొట్కూరు బ్లాకు ప్రగతి

కర్నూలు, డిసెంబరు 13

కర్నూలుజిల్లా నందికొట్కూరు ప్రథమశ్రేణిబ్లాకుగా 1958 ఎప్రిల్ లో ప్రారంభమై 1959 నవంబరున పంచాయతీసమితిగా రూపొందినది. శ్రీ ఐ. తిమ్మారెడ్డి అధ్యక్షునిగా ఎన్నికైనారు 4751 మణుగుల మంచి విత్తనాలు. 19,127 మణుగుల రసాయనిక ఎరువులు. 461 వ్యవసాయ పరికరాలను దాదాపు 8,049 ఎకరాల భూమిని జపానువరిసాగుపద్ధతిని ప్రవేశపెట్టినారు. రెండు పశువుల పరిశోధన ప్రాథమిక కేంద్రాలు, బ్రాహ్మణకొట్కూరు, పారమంచాలగ్రామంలో ఏర్పాటుచేశారు. మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలన్నీ పారుమంచాలలో ఏర్పాటుచేశారు. మరియు చర్మాగారపరిశ్రమ కేంద్రము. రహదారులు, ప్రాథమిక పాఠశాలలు; భవనాలు; రైతులకు రు. 3.18 లక్షల ధనాన్ని ఋణాలనిచ్చింది.

ఇంకా నందికొట్కూరు పంచాయతీలోని ప్రతిగ్రామాభివృద్ధి జరుగాలని ఉద్యోగస్థులు, విస్తరణ ఉద్యోగస్థులు ప్రజలు పరస్పర సహకారాలతో అభివృద్ధి చేస్తున్నారు. పరిపాలన వికేంద్రీకరణ ఉద్దేశాలను; ఆశయాలను అందరూ అర్థంచేసుకొన్నారు.

(మా. వి.)

---

# చిత్రసీమ

## ఉజ్బెక్ - భారత సంయుక్త చలన చిత్ర నిర్మాణం

తజిక్ తత్వవేత్త, కవి అయిన మీర్జా చేదిల్ ఐద్య కావ్యం ఆధారముగా ఎస్.రషిదోవ్, వి.విరోవిచ్‌లు తయారు చేసిన స్క్రిప్టును చలన చిత్రముగా, సమష్టిగా నిర్మించడానికి సోవియట్ ఉజ్బెకిస్తాన్, భారతదేశ ఫిల్ము వర్కర్లు సంప్రదింపులు జరుపుతున్నారు. మధ్య ఆసియా గాయకుడు మదాన్ భారతీయ నర్తకి కోమ్‌దేల ప్రేమ గాథ దీని ఇతివృత్తం.

ఈ సంప్రదింపులకోసం మాస్కోకు వచ్చిన అఖిలభారత చిత్ర నిర్మాతల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. ముఖర్జీ యిచ్చిన ఒక ఇంటర్వ్యూను "సోవియట్ సంస్కృతి" అనే పత్రిక ప్రచురించింది.

శ్రీ ముఖర్జీ యిలా తెలియజేశారు: ఈ చిత్ర నిర్మాణాన్నిగూర్చి సంప్రదింపులు జరుగుతున్నాయి. మున్ముందు యింకా యిలాంటి సంయుక్త చిత్ర నిర్మాణాలు జరుగుతాయని ఆశిస్తున్నాను. ఫిల్ములో కొంతి భాగం ఉజ్బెకిస్తాన్ లోనూ, మిగిలినది భారతదేశంలోనూ నిర్మించబడుతుంది.

సోవియట్ పక్షం నుండి కమిల్ యెర్మతోవ్ యీ చిత్రానికి దర్శకత్వం వహిస్తారు. నేను బాంబాయి వెళ్ళాక భారతీయ దర్శకుడిని ఎంచుకోవడం జరుగుతుంది.

నటీనటులు గురించి యిప్పుడే చెప్పడము సాధ్యం కాదు. తన సోవియట్ దేశ పర్యటనలో గొప్ప సదభిప్రాయములు ఏర్పడ్డాయని శ్రీ ముఖర్జీ అన్నారు.

"మీ దేశం ప్రపంచంలో అగ్ర రాజ్యం. ఇది అందరికీ నుస్పష్టం; ఒట్టి మాటలుకాక, వాస్తవ పరిస్థితే దీనిని ధ్రువపరిచింది. విశాలకరమైన పోటీ అన్నది లేకుండా శ్రమ పట్ల నిజాయితీ భావంతో కూడిన ఉత్తమ మానవుణ్ణి మీ దేశం రూపొందించింది" దన్నారాయన. (టాస్).

### "బొమ్మలాటలు": డాక్యుమెంటరీ చిత్రం

రాజస్థాన్ లోనూ, దక్షిణ భారత దేశంలోనూ గ్రామీణ ప్రజలను రంజింప చేస్తున్న "బొమ్మలాటల" ప్రదర్శనలను గురించి ఫిల్ము శాఖ ఒక డాక్యుమెంటరీ చిత్రాన్ని నిర్మించి యీ వారాంతంలో దేశ వ్యాప్తముగా విడుదల చేస్తోంది.

ఇతర ప్రాంతాలలో యీ కళ త్వరితంగా నశించిపోతున్నా రాజస్థాన్, దక్షిణ భారతదేశాలలో మాత్రం మారుమూల ప్రాంతాలలో యిలా యింకా మన గ్రామీణులకు విశేద కాలక్షేపం కలిగిస్తున్నాయి. ఈ ప్రదర్శనలను సమర్థించేవారిని గురించికూడా యీ చిత్రంలో వివరాలున్నాయి.

### ఫిల్ముస్ డివిజను కొత్త వార్తా చిత్రం

జపాన్ యువరాజు దంపతులకు భారతదేశ పర్యటన సందర్భములో యిచ్చిన స్వాగత దృశ్యాలు ఈ నెల 9వ తేదీన దేశ వ్యాప్తంగా విడుదల కానున్న ఫిల్ముస్ డివిజను వార్తా చిత్రంలో ముఖ్యంగా చూడవచ్చును.

ఢిల్లీ లోనూ, కొన్ని రాష్ట్ర రాజధానులలోనూ జరిగిన ప్రాంతీయ సైన్యం, సహాయ వైమానిక దళ దినోత్సవం, మధురలో జరిగిన దక్షిణ భారత వర్తకుల సభ, మహారాష్ట్రలోని ఆనంద్‌లో గల కుష్ఠు చికిత్సా కేంద్రం, హర్యార్డులో ప్రపంచ మతాల పరిశీలన కేంద్రానికి భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో దృశ్యాలు, జపానులో పాలక పక్షం ఎన్నికలలో గెలుపు మొదలైనవాటికి సంబంధించిన దృశ్యాలుకూడా యీ చిత్రంలో వున్నాయి.

---

# బస్తేరియాలో అద్భుతమైన గుహలు

బస్తేరియా సుందరమైన దేశం. మనోహరమైన దృశ్యాలేకాక, అనేక సున్నపురాతి కొండలలో సుమారు 1800 అద్భుతమైన గుహలున్నాయి. వీటి సైజు, వైవిధ్యమూ విచిత్రమైనవి.

లోవిచ్ పట్టణానికి సమీపంలో గల లెపెటాస్కా గుహ, వ్రాత్సా పట్టణానికి సమీపంలో గల లెదెనికా గుహ, సోఫియా జిల్లాలో లకాత్నిక్ గ్రామం వద్ద గల 27 గుహలు, కర్లాకోవో గ్రామం వద్ద 37 గుహలు— యివి అన్నిటికంటె ఎక్కువగా శాస్త్రజ్ఞుల, యాత్రికుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి.

రాబిస్కా గ్రామానికి సమీపంలో గల మగారా గుహ చాల విచిత్రమైనది. మానవుని అవతరణకు పూర్వం యీ గుహలో నివసించిన ఎలుగుబంట్లు, దుమ్ములగుండ దంతాలు అనేకము యిక్కడ కనుగొనబడ్డాయి. శిలాయుగంలో మానవుడిక్కడ నివశించాడు. రోన్ కాలంనాటి అవశేషాలిక్కడ లభించాయి.

ప్రాచీన మానవుడు చిత్రించిన చిత్రాలు యీ గుహలో మొదట కనుగొనబడ్డాయి. అవి కాంచ్య యుగానికి చెందినవి. ప్రాచీన మానవుడు యీ గుహ కుడ్యాలపై కొన్ని జంతువుల చిత్రాలు, వేట దృశ్యాలు చిత్రించడంలో గబ్బిలాల పేడను (నల్ల రంగుగా) వుపయోగించాడు.

బల్గేరియాలో మానవుని చరిత్రలోని తొలి పుటలు యీ గుహలు. లక్షలాది సంవత్సరాల క్రితం హిమయుగంలో యీ గుహలలో మొదట జంతువులు నివసించేవి; ఆతరువాత మనిషి వాటిలో ప్రవేశించాడు. ఈ గుహలు తరుగులేని సమాచారాన్ని అందిస్తూ, వేలాది సంవత్సరాల క్రితం నాటి మానవ జాతి సంస్కృతిని వెలికి తెస్తున్నాయి.

ఆ యుగంలో మనిషి వుపయోగించిన పరికరాలు, ఆయుధాలు, నగలు, కుండలు, మనిషి దైనందిన జీవితానికి అవసరమైన తదితర వస్తువులు యీ గుహలలో లభించాయి.

ఇంతవరకు యీ గుహలలో గుహ ఎలుగుబంటి అవశేషాలు చాలా దొరికాయి. గుహలలో నివసించే దుమ్ములగుండు ఎముకలు కూడా కనుగొనబడ్డాయి.

అంతేకాకుండా గుహలలో తోడేళ్లు, పురాతనపు ఏనుగులు మొదలగు జంతువుల ఎముకలుకూడా కనుగొనబడ్డాయి.

ఈ గుహల ద్వారాలకు దూరంగా లోపల యీనాటికీ అనేక జీవులు, మొక్కలు జీవిస్తున్నాయి; అక్కడికి సూర్యరశ్మి సోకదు. కాని అవి నశించిపోతున్నాయి. దీనివల్ల జంతువుల పరిణామం గురించి చాల విషయాలు వెల్లడవుతున్నాయి.

రాబెటెవెన్ పట్టణానికి సమీపంలో గ్రాడిష్‌నిత్సా గ్రామం వద్ద ఒక సుందరమైన గుహ వున్నది. చిత్ర విచిత్ర రూపాలతో యీ గుహను మలచింది ప్రకృతి.

బల్గేరియాలోని గుహలలో లోహయుగానికి చెందిన రహస్యాలెన్నో దాగివున్నాయి.

---

## క్రొత్త గ్రంథాలు

### 'టాల్‌స్టాయ్ - ప్రాచ్యదేశాలు' ఒక కొత్త పుస్తకం

అలెగ్జాండర్ ఫిఫ్‌మన్ రచించిన "టాల్‌స్టాయ్-ప్రాచ్యదేశాలు" అనే 500 పేజీల గ్రంథాన్ని ప్రాచ్య సారస్వత ప్రచురణాలయం ప్రచురించింది ఈ రష్యన్ మహారచయితకూ, చైనా ఇండియా, జపాన్, ఇరాన్, టర్కీ తదితర దేశాలలోనిసాంస్కృతి ప్రముఖులకూ మధ్య వుండిన సంబంధబాంధవ్యాలగురించి యీగ్రంథం తెలియజేస్తుంది. సైనికవాదాన్ని వలసవిధానాన్నీ, వ్యతిరేకిస్తూ టాల్‌స్టాయ్ రచించిన వ్యాసాలను ఫిఫ్‌మన్ సమీక్షించారు. ప్రాచ్య సంస్కృతిపై ఆయన భావాలను విశదీకరించారు.

ఈ రచయిత సృజనాత్మక కృషిని గురించీ, తాత్విక భావాలనుగురించీ అప్పుడూ ఇప్పుడూవున్న వేదాభిప్రాయాలను తెలియజేశారీ గ్రంథకర్త.

ఈరచయిత లిఖితపత్ర భాండారం నుండి చాలా పత్రాలు తొలిసారిగా యీగ్రంథంలో ప్రకటించబడ్డాయి.

### కురుక్షేత్ర ప్రత్యేకసంచిక

పబ్లికేషన్సు డివిజనువారు ఈ నెలలో సమాజ వికాస సహకార మంత్రిత్వశాఖ తాలూకు మాసపత్రిక "కురుక్షేత్ర" ప్రత్యేక "సహకార సంచికను"ప్రచురించారు. ఈ సంచికలో అనేకమంది ప్రముఖ సహకారవేత్తలు ఆర్థికవేత్తలు ప్రాసిన వ్యాసాలు అనేక చిత్రాలు ఉన్నాయి.

కేంద్ర సమాజ వికాస సహకార మంత్రి శ్రీ ఎస్.కె. డే పంపిన సందేశంలో ఇలావుంది;-

సహకార రంగంలో ఒక నూతన దృక్పథాన్ని పెంపొందించడానికి ప్రభుత్వంకృతనిశ్చయమైఉంది. జనజీవనములకు తోడ్పడుతూ వక్ర ప్రవర్తనలకు దూరంగాఉండడానికి ప్రయత్నిస్తుంది. క్రిందినుంచిపైదాకా సహకార సంస్థలలో ఆత్మావలంబనశక్తినిపెంపొందించడానికిప్రభుత్వంపాటుపడుతుంది.

---

### విజయవాడ ఛాంబర్ ఎన్నికలు

విజయవాడ, డిసెం 13

విజయవాడ వాణిజ్యపారిశ్రామిక మండలి సర్వసభ్యసమావేశం ఈనెల 5న జరిగినప్పుడు శ్రీ బచ్చు వెంకటేశ్వర్లు అధ్యక్షులుగాను, శ్రీయుతులు చెరుకూరిఅంజయ్య, పచ్చిపులుసు వెంకట సుబ్బారావుగార్లు ఉపాధ్యక్షులుగాను, శ్రీ ఎస్. ఆంజనేయులు పంతులు కార్యదర్శిగానూ, శ్రీ యద్దనపూడి రామబ్రహ్మం సహాయ కార్యదర్శిగానూ, శ్రీ మాజేటి రామమోహనరావు కోశాధికారిగాను ఎన్నికైనారు. (స్వ.వి)

---

### ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్

కలకత్తా, డిసెం 13

కలకత్తా హైకోర్టువారి ఆదేశానుసారం బొంబాయిలోని ఆస్లర్ ఎలక్ట్రిక్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ యొక్క స్థలము, భవనాలు, యంత్రసామగ్రి ఫిలిప్సుఇండియా లిమిటెడు కలకత్తావారు పొందుతున్నారు.

ఫిలిప్సుఇండియా లిమిటెడువారు త్వరలో దీనిని పునర్నిర్మించబోతున్నారు. దీనితో భారతదేశంలో విద్యుత్‌లైట్ల, పరికరాల అవసరాలు చాలభాగం తీరగలవు. బహుశా వచ్చే సంవత్సరం రెండోభాగంలో దీనిని ప్రారంభిస్తారు.

---

### రొంపేరులో 10 పుట్ల ధాన్యం దోపిడి

ఇల్లెందు ప్రాంతంలో మరికొన్ని నేరవార్తలు

ఇల్లెందు, డిసెం 13

ఇల్లెందు తాలూకా రొంపేరు అనే గ్రామంలో స్థానిక వాస్తవ్యులైన శ్రీ జగన్నాథోకోరి పరదేశివారిదాదాపు 10 పుట్ల ధాన్యం రైతులు అక్రమముగా దోచుకొనినట్లు తెలుస్తుంది.

× × ×

ఇల్లెందు 15 నెంబరు బస్తీలో శ్రీ ఛేదిబయ్యా అను పరదేశివారి గృహములో దొంగలుపడి దాదాపు రూ. 1100/ విలువగల వెండి, బంగారువస్తువులు దోచుకొనినారు. కొంత నగదు కూడా దొంగిలించ బడినట్లు తెలుస్తున్నది.

+ × ×

ఈ తాలూకా అళ్లపల్లి పెంబెన వజ్జయ్య- అనువారు అక్రమముగా కాపుసారాయి తయారు చేయించినందున స్థానిక కోర్టులో 8 మాసాలశిక్ష మరియు 100 రూపాయల జరిమానా వేయబడినది.

---

### పశ్చిమజర్మనీలో టాగూరు శతవార్షికోత్సవాలు

బాన్, డిసెం 13

వచ్చేసంవత్సరం మే నెల ఆరవ తారీఖున విశ్వకవి రవీంద్రుని శతవార్షికోత్సవాలు తగురీతిని జరపటానికి పశ్చిమజర్మన్ ప్రభుత్వం ప్రయత్నాలు ఆరంభించింది.

పశ్చిమజర్మనీలో 15 ముఖ్యమైన నగరాలలో వున్న ఇండో - జర్మన్ సంఘాలు, ప్రత్యేక సమావేశాలు సభలు, ఉత్సవాలు జరిపి రవీంద్రనాథ టాగూరు నాటకాలు ప్రదర్శించడానికీ, అతనిరచనలు అందరికీ చదివి వినిపించటానికీ, ఉపన్యాసాలిప్పించడానికీ ఏర్పాట్లు చేస్తున్నారు. వివిధ విశ్వవిద్యాలయాలలోనూ ప్రాచ్యవిషయాలు బోధించేశాఖలవారు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటుచేస్తున్నారు. "పోస్టుఆఫీసు"-"కింగ్ ఆఫ్ ది డార్క్ ఛాంబరు" అన్న రచనలని గెయిటింజన్ థియేటర్ వారు సుప్రసిద్ధ జర్మన్ డైరెక్టరు హెయింజ్ హాల్‌ఫర్టు దర్శకత్వంక్రింద ప్రదర్శించబోతున్నారు.

జర్మనీలో సుప్రసిద్ధగ్రంథప్రచురణ సంస్థ "ఫ్రీబర్గు" టాగూరు రచనల సంపుటి ఒకటి ప్రకటించడానికి సంకల్పించింది. భారతదేశానికి జర్మనీకి మధ్య స్నేహసౌహార్దాలు పెంపొందించడానికి పాటుపడుతున్న "ఇండో ఆసియా" పత్రిక ఆనందదర్శంలో ఆంగ్లములోనూ, జర్మన్‌లోనూకూడా ప్రత్యేక సంచికలుప్రకటించబోతోంది.

---

# నౌకాదినోత్సవం

భారత ప్రభుత్వము 15_12_1960 తేదీ నౌకా దినోత్సవముగా ఏర్పాటు చేసిరి. భారతదేశములో అతి ప్రాచీన కాలములో అనగా యిప్పటికి అయిదువేల సంవత్సరములకు పూర్వమే నౌకాయానము. నౌకల నిర్మాణము సాగర విశాసము, సాగర సాంప్రదాయము వర్ధిల్లినట్లు అనేక నిదర్శనములు కలవు. ప్రాచీన కాలములో భారతీయులు సముద్రయానము విరివిగాచేసి అనేక దేశములతో వర్తక వాణిజ్యములు సరుకుల ఎగుమతులు, దిగుమతులు చేయుటయేగాక, భారత విజ్ఞానము, శిల్ప కళ మతము విదేశములకు అందజేసినట్లు స్థిరమైన చిహ్నములు యిప్పటికిని పలు దేశములగలవు.

బ్రిటిష్ యీస్టిండియా మొదలగు పాశ్చాత్య సంస్థలు మన దేశముతో వర్తక వ్యాపారములు చేసిన కాలములో భారతదేశములో తయారు చేయబడినట్టియు, భారతీయులచే నడుపబడినట్టియు ఓడలపై విరివిగా సరుకుల రవాణా జరుగుచుండెడిది. అట్టి భారతీయ నౌకా పరిశ్రమ 19 వ శతాబ్దములో ఆంగ్ల ప్రభుత్వ నిరాదరణ,విరోధములవల్ల క్రమేణా క్షీణించినది. ప్రథమ ఐరోపా సంగ్రామాంతమువరకు భారత నౌకా పరిశ్రమ ఇట్టి క్షీణ దశలోనే వుండెను. ప్రథమ ఐరోపా సంగ్రామానంతరము కొందరు దూరదృష్టిగల దేశాభిమానుల నిరంతర కృషి ఫలితముగా తిరిగి భారతదేశములో నౌకా పరిశ్రమ, నౌకా వ్యాపారము ప్రారంభమైనది. భారతదేశమునకు స్వాతంత్ర్యము లభించిన తర్వాత సహకార ప్రభుత్వ యాజమాన్యము క్రింద భారత నౌకా పరిశ్రమ దిన దినాభివృద్ధి నొందుచున్నది.

సింధియా స్టీము నేవిగేషను కంపెనీవారు విశాఖపట్టణములో ఓడల నిర్మాణము ప్రారంభించుటతో భారత నౌకా పరిశ్రమ చరిత్రలో ఒక నూతన అధ్యాయము ప్రారంభమయినది. ఈ నౌకా నిర్మాణ కేంద్రము 1952 సంవత్సరములో ప్రభుత్వమువారు తమదిగా స్వీకరించి నవీన నౌకల నిర్మాణము జాతీయ పరిశ్రమగా చేయుట ఎంతయు స్తవనీయము.

ప్రథమ పంచవర్ష ప్రణాళిక ప్రారంభించు నాటికి 372000 టన్నుల ఓడలు మాత్రమే భారతీయులకు ఉండెను. ప్రథమ పంచవర్ష ప్రణాళికా కాలము పూర్తి అగుసరికి భారత దేశమునకు ఆరులక్షల టన్నుల ఓడలు చేకూర్చబడినవి. రెండవ పంచవర్ష ప్రణాళికాంతమునకు భారతదేశమునకు తొమ్మిది లక్షల టన్నుల ఓడలు ఉండాలని అంచనా వేయబడినది. ఈ అవధి తుదకు మీరునని యిప్పటివరకు జరిగిన కృషిఫలనను, ఫలితములవలనను ఆశ కలుగుచున్నది.

భారతదేశముయొక్క మొత్తపు ఎగుమతి దిగుమతి వ్యాపారములలో సుమారు పదవ వంతు మాత్రమే మన జాతీయ ఓడలమీద జరుగుచున్నది. దేశము సౌభాగ్యవంతమని ఎంచుటకు ఈ వ్యాపారములో సగమైనను మన ఓడలు మీదే జరుగుట అవసరము. గత దశాబ్దములో కలిగిన అభివృద్ధి ముదావహమైనప్పటికి మన అవసరములకు తగినట్లు మన నౌకా పరిశ్రమ అభివృద్ధి చెందవలెనంటే ప్రభుత్వము పరిశ్రమాధి నేతలు, ప్రజలు ఈ రంగములో యింకా విస్తారమ

## ఆకాశవాణి

### హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

గురువారం డిసెంబర్ 15

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-40 భక్తి రంజని, 7-00 తె-వా, 7-15 విజయవాడ వలె, 7-45 సంగీతశిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ఇండియన్ మార్కెట్యూన్స్, 8-35 సంగీత పరిచయ కార్యక్రమం 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 శ్రీ సంసార్ (ఉర్దూ), 1-30 విజయవాడవలె, 1-50 తె-వా, 2-00 బాపూరావ్: ఖయాల్, 2-10 ఉ-వా, 2-20 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 2-50 వాతావరణ సూచన, సమాప్తి.

3-45 మాధ్యమిక పాఠశాలలకు, (విజయవాడనుండి రిలే), 4-15 ప్రసార ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 మరాఠీ ప్రోతలకు, 7-00 తె-వా, 7-15 బాపూరావ్: ఖయాల్, 7-30 నేనునాదైవము ప్రసంగము, 7-40 విరామ సంగీతం, 7-45 రాగం, తానం, పల్లవి 8-30 రేడియో న్యూస్ రీల్, 8-40 విరామ సంగీతం, 8-45 ఢిల్లీనుండి రిలే 9-00 అం- వా, 9-15 ఉ- వా, 9-30 తెలుపు, నలుపు నాటిక ఉర్దూ మాతృక: రేవతీ శరణ్ శర్మ 10-15 బాపూరావ్: ఖయాల్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

### హయిదరాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 4-5 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె, 1-00 అలమేలూ వెంకటేశన్, 1-30 హైద్రాబాద్ ఎ వలె, 2-10 శాస్త్రీయ సంగీతం, 2-20 అలమేలూ వెంకటేశన్, 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 హైద్రాబాద్ ఎ వలె, 4-15 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-00 అం-వా, 9-15 నౌకాదళ దినోత్సవం రూపకము (విజయవాడనుండి రిలే), 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-3, వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

### విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-40 భక్తి రంజని, 7-00 తె-వా, 7-15 వాసా కోదండపాణి: నాదస్వరం 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, (హైదరాబాద్ నుండి రిలే). 1-00 వాసా కోదండపాణి: నాదస్వరం, 1-30 విశ్వవిద్యాలయాలకు (ఆంగ్లంలో) 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

3-30 వయొలిన్, 3-45 మాధ్యమిక పాఠశాలలకు 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాదు వలె, 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్ నుండి రిలే), 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-40 విరామ సంగీతం, 8-45 నౌకాదళ సందేశము, (ఆంగ్లంలో) 9-00 అం. వా, 9-15 నౌకాదళ దినోత్సవం, రూపకము, 9-30 జాతీయ నాటక కార్యక్రమము, (హైదరాబాద్ నుండి రిలే) 10-15 ప్రకటింపబడును, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

---

### పర్కాలకు దంతవైద్యుని రాక

పర్కాల, డిసెం 13

శ్రీమతి డాక్టర్ అచ్చమ్మజార్జి, దంతవైద్యురాలు ఈమధ్యపంచాయతీ సమితిబ్లాకు పర్కాలయందు క్యాంపు చేసిరి. వారి క్యాంపు కాలములో పంచాయతీ ప్రెసిడెంటు పి. ధర్మారెడ్డిగారు, బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారు కొన్ని గ్రామములకు తీసుకొనిపోయి దంత రోగులను పరీక్షింపచేసి తగిన చికిత్సచేయించిరి.

## రామన్నపేట తాలూకా యువజన కాంగ్రెసు కమిటీ

వివిధ నిర్మాణాత్మక పనులు చేపట్టబడుతున్నందుకు హర్షం

రామన్నపేట, డిసెం 13

రామన్నపేట తాలూకా యువజన కాంగ్రెసు జనరల్ బాడీ సమావేశము ఈ మధ్య జరిగినది.

సమావేశ ప్రారంభములో ఇటీవల సంభవించిన భారత వైమానిక దళాధిపతి ఎయిర్ మార్షల్ సుబ్రతో ముఖర్జీగారి హఠాన్మరణము పట్ల సంతాపము ప్రకటింపబడినది. చర్చలలో పాల్గొన్న పలువురు కార్యకర్తలు తాలూకాలో యువజన కాంగ్రెసు నానాటికీ బలపడుతున్నందుకు వివిధ నిర్మాణాత్మకమైన పనులను చేపట్టుతున్నందుకు తమ హర్షాన్ని వెలిబుచ్చారు.

సమావేశములో దిగువ తీర్మానములు ఏకగ్రీవముగా చేయబడినవి:

ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ జగన్మోహనరెడ్డిగారు ప్రస్తుత ప్రధాన కార్యదర్శి శ్రీ జె. రాధాకృష్ణరెడ్డిగారి ఎన్నిక చెల్లనేరదని చేస్తున్న వాదన ఆధారంగా ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ పి. వెంకట్రావుగారు తమ కార్యాలయము నుండి పై ఉభయులు పనిచేయరాదని ఉత్తర్వుచేసినట్లు తేది 26-11-60 న "ఆంధ్రప్రభ" దినపత్రికలో వెలువడిన వార్త అత్యంత ఆందోళనకరముగా నున్నది. ప్రదేశ్ కాంగ్రెసులో వున్న గ్రూపు తగాదాలను చివరకు యువజన కాంగ్రెసులో కూడా ప్రవేశ పెట్టడం విచారకరమైన విషయం. ఈ సందర్భంలో పై ఉత్తర్వులను ఖండిస్తూ తిరుపతిలో ప్రదేశ్ యువజన కాంగ్రెసు కార్యవర్గము వారు చేసిన తీర్మానాన్ని మేము పూర్తిగా బలపరుస్తున్నాము.

"యువజన కాంగ్రెసుఉద్యమాన్ని గ్రామ, గ్రామానికి విస్తరింప జేయడమే కాక, బ్లాకులలో జరుగుతున్న వివిధ అభివృద్ధికర, నిర్మాణ కార్యక్రమాలనుసమీక్షించి, వాటిలో ప్రత్యక్షపాత్ర వహించుటకు వీలుగా బ్లాకువారి అర్గనైజేషను అవసరమని ఈ విషయాన్ని పరిశీలించి, సముచిత నిర్ణయాలు తీసుకోవలసినదిగా ప్రదేశ్ యువజన కాంగ్రెసు కమిటీవారు అఖిల భారత కాంగ్రెసు కమిటీ యాక్టివ్‌పార్టు మెంటువారిదృష్టికితీసుకొనిరావలసినదిగాకోరుచున్నాము."

మా తాలూకా యువజన కాంగ్రెసు కమిటీ ఆధ్వర్యములో చేయబడుతున్న వివిధ నిర్మాణాత్మక కార్యక్రమాలకు, నిర్వహిస్తున్న పనులకు అకారణద్వేషంతో, కాంగ్రెసు సంస్థలోనే బాధ్యతగల పదవులను నిర్వహిస్తున్న కొందరు పెద్దలు ఆటంకములు కల్పిస్తున్నందుకు, మాపై నవతి తల్లి ప్రేమను చూపిస్తున్నందుకు బాధ పడుతూ, వారి చర్యలను తీవ్రముగా నిరసిస్తున్నాము.

...—

## కన్నెపల్లి పంచాయతీ అభ్యుదయము

కన్నెపల్లి, డిసెం 13

గత సంవత్సరంలో పంచాయతీ ఎన్నికలు జరిగినవి. యీ సంవత్సరాంతం వరకు మా పంచాయతీ సాధించిన అభ్యుదయమేమన,

పోస్టాఫీసు స్థాపింపబడి నడుచున్నది. సోమవారం అంగడిబజారు శ్రీయుత పి. నర్సారెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్‌గారి ఆధ్వర్యమున ప్రారంభమై దినదినాభివృద్ధి గాంచుచున్నది. 1950లో కన్నెపల్లిలో అసలేలేని పాఠశాల యీ సంవత్సరము మాధ్యమిక పాఠశాలయై ముమ్మందు ఉన్నత పాఠశాల అయ్యే సూచనలు కనపడు చున్నవి. ముత్తాపూర్ మరియు రెబ్బెన గ్రామాల చెర్వులమరమ్మతుకొరకు పి.డబ్ల్యు.డి. తరపున స్యాంక్షన్ గైకొని కన్నెపల్లిలోని మొత్తంనాలుచెర్వులమరమ్మతు కొరకు సర్వేగావించుకొని స్యాంక్షన్ కొరకు నిరీక్షింపనగుచున్నది. లోకల్ ఫండు తరపున నిర్మాణమైన స్కూలు భవనం సంపూర్ణ శిథిలావస్థలోనికి వచ్చుటచే జిల్లాపరిషత్ ఆదిలాబాద్ నుండి 1470/- రూపాయల స్యాంక్షన్ రిపేరింగు కొరకు గైకొని కంట్రాక్టు కొరకు నిరీక్షింపనగుచున్నది. ప్రజలు ఉత్సాహోల్లాసములతో ముందుకు వచ్చి (1000/-) వెయ్యి రూపాయల విరాళములు పోగుచేసి పాఠశాలకై ప్రత్యేక గృహనిర్మాణము గావించి మళ్ళీ రెండవ గుడిసె వేయుటకు గట్టి ప్రయత్నములు జరుగుచున్నవి. పాఠశాల కొరకు ప్రత్యేకముగా రెండెకరాల తరిపొలం నిర్ణయింపనైనది. ముఖమునకు ముక్కు ఎంత శోభ గూర్చునో గ్రామమునకు పాఠశాల అంతవికాసవంతమైనది. కావున ముఖ్యంగా పాఠశాలవిషయమైగ్రామస్థులు శ్రద్ధ వహించినారు. గ్రామ మంతటా రోడ్లకొరకు తగురీతి ప్రయత్నములు జరుగుచున్నవి. రోడ్ల కార్యక్రమము సహితము 1961-62 లో పూర్తి గావించవలెనని దృఢముగా నిశ్చయింపనైనది.

## గద్వాల వార్తలు

(మా. వి.)

గద్వాల, డిసెం 13

గద్వాలలోని అమృత ఆయుర్వేద విజ్ఞాన మండలి కార్యవర్గ పునర్వ్యవస్థీకరణ సమావేశము రామకృష్ణ ఆయుర్వేద ఆశ్రమములో జరిగినది సమావేశమునకు గద్వాల, అలంపురం, ఆత్మకూరు తాలూకాల గ్రామాల నుండి దాదాపు ముప్పదిమంది ఆయుర్వేద వైద్యులు వచ్చి పాల్గొన్నారు.

గద్వాల అమృత ఆయుర్వేద విజ్ఞాన మండలికి యీ క్రింది కార్యవర్గము యేకగ్రీవముగా యెన్నుకొనబడినది.

అధ్యక్షులు శ్రీ డాక్టరు పి. ఆర్. రాయ్‌గారు ఉపాధ్యక్షులు శ్రీ గొట్టిముక్కుల సోమసుందరశర్మగారు; ప్రధాన కార్యదర్శి శ్రీ డాక్టరు కె. ప్రభాకరవర్ధన్ గారు; సహాయ కార్యదర్శులు శ్రీ ఆర్. నారాయణరెడ్డి, మానవపాడు; శ్రీ యం. రత్నయ్య వనపర్తి; శ్రీ పి. నరసింహరావు, శ్రీ వెంకోబరావు, శ్రీ యం. యల్లప్పగారలు, కార్యవర్గ సభ్యులుగా శ్రీ అమరచింత వేంకట్రాములు, శ్రీ నంబి వేంకటస్వామి, శ్రీ ఆర్. బుచ్చన్న, శ్రీ అలంపురం నారాయణరావు, శ్రీ యం. చిన్నయ్య, శ్రీ జల్లాపురం లింగమూర్తి, శ్రీ వెంకటస్వామి గంగనపల్లి, శ్రీ కృష్ణమూర్తి యలుకూరు, శ్రీ పి. రహిమాన్ సాహెబు అమరవాయి, శ్రీ యల్. నారాయణ లంగనవాయి గారలు. మండలిగౌరవ అధ్యక్షులుగా శ్రీ టి. నాగప్ప వకీలు, శ్రీ డాక్టరు ప్రతాపగిరి వెంకట సుబ్బయ్యశర్మ గారలు యెన్నుకొనబడినారు.

గౌరవ అధ్యక్షులు అధ్యక్షులవలెనే అవసరమునుబట్టి స్వతంత్రముగా కార్యవర్గ సమావేశముల నిర్వహించుటకు అధికారమునిస్తూ తీర్మానింపబడినది.

అవసరానవసరములదృష్ట్యాకార్యవర్గములోనికి మరికొందరు కొత్త సభ్యులను తీసుకొనుటకు యెన్నికల తతంగములేకుండగనే, కార్యవర్గమున కధికారమిస్తూ తీర్మానింపబడినది.

అమృత ఆయుర్వేద విజ్ఞానమండలి ఆర్థిక స్థితిని అభివృద్ధి పరచుటకు సభ్యులను విరివిగా చేర్పించ తీర్మానింపబడినది సభ్యత్వ రుసుము ఒక రూపాయకు బదులు రెండు రూపాయలు చేయుటకు, అభిమానులనుండి అయిదు రూపాయలు, పోషకులనుండి 10 రూపాయలు, దాతలనుండి 58 రూపాయలు, మహాదాతలనుండి 116 రూపాయలు వసూలు చేయుటకునూ దాతలూ మహాదాతలూ మినహాయించిమిగతా వారు ప్రతి సంవత్సరము చెల్లించాలనీ తీర్మానింపబడినది.

మండలి రిజిస్ట్రేషన్ గావించు విషయముల చర్చించి ఒక పథకమును సిద్ధపరచుటకు నిశ్చయింపబడినది. మండలి కార్యక్రమము 1 పరిశోధన, 2 శిక్షణ, 3 ప్రచురణ, 4 ప్రచారము, అను నాలుగుశాఖల క్రింద విభజింపబడినవి.

పరిశోధనశాఖ క్రింద చికిత్స, ఓషధులు, అముద్రిత వైద్య శాస్త్ర గ్రంథములు, ఔషధ నిర్మాణము, అనుభవయోగావళి, పంచభూత చికిత్స, దైవ వ్యపాశ్రయ చికిత్స, గ్రహభూత చికిత్స, జ్యోతిష ఆయుర్వేద పరస్పర సంబంధములు, వగైరాలలో పరిశోధనలు జరుపుటకు వేర్వేరు కమిటీలను నియమించి కార్యక్రమము సాగించుటకు అధికారమును కార్యవర్గమునకిస్తూ తీర్మానింపబడినది.

శిక్షణశాఖ క్రింద స్వల్పకాలశిక్షణ తరగతులను ఆయుర్వేదమున నిర్వహించుటకూ, ఉచితములైన వివిధ ఆయుర్వేద పరీక్షలకు విద్యార్థులకు తర్ఫీదు చేయుట వగైరా కార్యక్రమములు నిర్వహింప కార్యవర్గమునకు నిర్ణయిస్తూ తీర్మానింపబడినది

ప్రచురణ కార్యక్రమములో, పరిశోధన మండలిద్వారా పరిశోధింపబడి విద్యార్థులకు పనికి వచ్చునవియూ ఉత్తమమైనట్టివియునగు అముద్రిత గ్రంథములూ అలభ్య గ్రంథములూ ప్రచురించుటకునూ, మండలి చేసెడి కార్యక్రమములూ పరిశోధనలు వగైరాలను, మండలి అభివృద్ధిని వ్యాప్తి చేయుటకై ఒక మాసపత్రిక నిరహించుటకునూ, ఆయుర్వేద ప్రచారార్థము, ప్రజారోగ్యము, వ్యాధినిరోధన, వ్యాధి నిర్మూలన, సామాన్య ఔషధి విజ్ఞానము అందరికి కలుగచేయుట మొదలగు వానిని కరపత్రములద్వారా ప్రజలలో వ్యాప్తిచేయుటకునూ, ఆరోగ్య ప్రబోధయాత్రలు, సంచార వైద్యశాలలు, సహకార వైద్యములాంటి కార్యక్రమాలు చేయ తీర్మానింపబడినది.

మండలి ఆర్థికస్థితిని బాగుచేసుకొనుటతోపాటు "తెలంగాణ వైద్యసంచికను" ప్రచురించుటకు తీర్మానించనైనది.

— —

### కాంగోలో సమితి దళాలు

న్యూయార్క్, డిసెం 13

కాంగోలో సమితి దళాలనుండి తమ యూనిట్ల ఉపసంహరణకు గినియా నిర్ణయాన్ని సమితిలోని గినియా ప్రతినిధి వెల్లడించారు.

## ఉపాధ్యాయుల జీతాల సవరింపు

హైద్రాబాద్, డిసెం 13

ఉపాధ్యాయుల జీతాల సవరింపు జేస్తూ, ప్రభుత్వం గైకొన్న నిర్ణయాలపై, ఉపాధ్యాయ సంఘం చేసిన పత్రికా ప్రకటనలో ఇలా కలదు. ప్రభుత్వం ఈమధ్య తీసుకున్న నిర్ణయాలవల్ల 154-275 గ్రేడులో ఉన్న టైగ్రేడ్ గ్రాజువేట్లలో 25శాతి 150-280 గ్రేడుకు, 180-190 లో ఉన్న వివిధ విద్యార్హతలు గల వారిలో 25 శాతి 90-200కి, అలాగే 81-130 లోని 25 శాతి 75-150 కి వచ్చేటట్లు అవకాశం కల్పింపబడినది.

ప్రాథమిక పాఠశాలల్లో 42-81 లో పని చేస్తున్న గ్రాడ్యుయేట్లకు 50-100 గ్రేడు ఇవ్వబడును. కేంద్ర ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు రు. 5 అలవెన్సు, తెలంగాణా గ్రేడులో ఉన్న మాధ్యమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులకు 15 రు. ల అలవెన్సు, ఉన్నత పాఠశాల నాన్ గెజిటెడ్ హెడ్మాస్టర్లకు విద్యార్థుల సంఖ్యనుబట్టి రు. 25, 40 ల అలవెన్సు, తెలింగుస్కూళ్ల హెడ్మాస్టర్లకు రు. 25 అలవెన్సు వర్తింపచేయబడును. ఆంధ్ర, తెలంగాణా రెండు ప్రాంతాలలోని గ్రేడు గ్రాజువేట్లకు రు. 102 ప్రారంభ వేతనం ఇవ్వబడుతుంది. 1-11-1956 తర్వాత 85-175 లో పనిచేస్తున్న అంగ్లేతర గ్రాజువేట్లకు 90-200 గ్రేడు అప్పు చేసికోవచ్చును. కాని వారి ప్రారంభ వేతనం రు. 90 దాటరాదు. (లోగడ వారికి రు. 85 ప్రారంభ వేతనం, 5 అడ్‌హాక్ పే, మొత్తం రు. 90 ప్రారంభ వేతనం లభిస్తూనే ఉంది. కొత్త గ్రేడులో రు. 90 ప్రారంభ వేతనం లభించడంతో అడ్‌హాక్ పే ఇవ్వబడదు కనుక ఈతరగతి ఉపాధ్యాయులకు ప్రారంభ వేతనం రు. 90 కి మించరాదని నియమం విధించడంవల్ల ఏమీ లాభం దొరుకడం లేదు.)

రు. 81-130 లో ఉండి ఇదివరకు రు. 45-120 గ్రేడు స్వీకరించడంవల్ల రు. 75-150 పొందనున్న రు. 25 శాతి ఉపాధ్యాయులు ఇప్పటినుండే కొత్త గ్రేడ్లకు రాగలరు. 1-11-1958 నుండి కాదు.

రు. 154-275 లో ఉన్నవారిలో 25 శాతి మాత్రమే. రు. 150-280 పొందడాని కర్హులని నిర్ణయించడంవల్ల మిగిలిన 75 శాతి వారికి పే కమిటీవల్ల ఏమీలాభం కలుగదు అట్లే రు. 180-190 లో ఉండే 75 శాతికి లాభం కలుగకుండా పోతున్నది.

1-11-1958 తర్వాత నియమింపబడిన మెట్రిక్యులేటు ఉపాధ్యాయులకు రు 45ల ప్రారంభ వేతనంవర్తింపు వలంటరీ పాఠశాలల ఉపాధ్యాయులకు కొత్త స్కేలు వర్తింపుచేస్తూ ఉత్తర్వులు వెలువడవలసి ఉన్నది. ఈ విధముగా ఇంకాసుమారు 3, 4 వేలమంది తెలంగాణా ఉపాధ్యాయుల సమస్య పరిష్కారం కావలసి ఉన్నది.

## ఏకాదశాంధ్రాభ్యుదయోత్సవములు

హైద్రాబాద్, డిసెం 13

ఉస్మానియా విశ్వ విద్యాలయ, అఖిల కళాశాలల ఆంధ్ర విద్యార్థి సమష్టి సంఘముచే నిర్వహింపబడుచై ఉత్సవముల సందర్భంగా వివిధ పోటీల కార్యక్రమములు జరుపబడగలవు. వానివివరాలు ఇవి:-

కళాశాల వక్తృత్వము: ఆర్.వి.వి. ఆర్. కళాశాల 17-12-60 సా॥5గం॥ సంచాలకు: సి వసుంధరారెడ్డి, నర్సింహారెడ్డి. కళాశాల వ్యాసరచన: న్యూసైన్సు కళాశాల 16-12-60 సా॥ 5 గం॥ సంచాలకులు డి. భాస్కర్‌రావు. సంగీతము: నిజాంకళాశాల 14-12-60 సా॥ 4-30 సంచాలకులు: నిప్పాణి మంగపతిరావు సీతామాణిక్యం. ఉన్నత పాఠశాలలవ్యక్తృత్వము: న్యూసైన్సు కళాశాల 15-12-60 సా॥ 5 గం॥ సంచాలకులు: సుజాత రెడ్డి కె రాములు. ఉన్నత పాఠశాలల వ్యాసరచన: న్యూసైన్సుకళాశాల 18-12-60 సా॥3గం॥ సంచాలకులు కుమారి స్వర్ణకామేశ్వరి, సుదర్శనరెడ్డి. ఆంధ్రేతరుల వక్తృత్వము: న్యాయ కళాశాల 17-12-60 సా॥ 4 గం॥ సంచాలకులు సింగయ్య. కథానిక, గేయ రచన: ఆర్ట్సు కళాశాల, సంచాలకులు: టి. సత్యనారాయణ నృత్యము, చిత్రలేఖనము: వివేకవర్ధని కళాశాల 16-12-60 సా॥ 5 గం॥ సంచాలకులు: యం. రామ్‌రెడ్డి, లక్ష్మీనారాయణరావు. చిత్రలేఖనము: ఫైన్ ఆర్ట్సు కళాశాల సంచాలకులు: యన్. జానకిరామ్. నాటికలపోటీ: ఉస్మానియా మహిళా కళాశాల జనవరి 3, 4, 5 తేదీలలో సా॥4గం॥నుండి 9గం॥ వరకు జరుగును. సంచాలకులు: ఇ. శాయిలీల, యం. రామ్‌లింగారెడ్డి.

— —

## ఆచార్యవినోబభావే

వారణాసి, డిసెం 13

ఇక్కడికి 14 మైళ్ళ దూరంలో గల సేవాపురికి భూదాన నాయకుడు ఆచార్య వినోబభావే వచ్చారు. వీరికి జయప్రకాశ్ నారాయణ, శంకర్ రావుదేవ్ స్వాగతం చెప్పారు.

మొట్టమొదటగా తయారైన ఆంధ్రాభ్యుదయోత్సవాల మోనోగ్రాం. అధ్యక్షులు శ్రీ ఎం. రఘురామారావు. స్థానిక కార్యదర్శి శ్రీ పి రాఘవరెడ్డి ప్రోత్సాహముతో శ్రీ గుమ్మలూరు రామకృష్ణ (ఇంజనీరింగ్ కళాశాల) దీన్ని తయారుచేశారు. ఆంధ్రాభ్యుదయోత్సవాల సందర్భంగా గత రెండేళ్ళుగా శ్రీరామకృష్ణ చిత్రలేఖన పోటీలో బహుమతులు అందుకొన్నారు.

— —

## "జాతీయ పొదుపు ఉద్యమాన్ని వ్యాప్తిలోనికి తీసుకొని రావాలి"

శ్రీ ఉన్నితన్ ఉద్బోధ

హైద్రాబాద్, డిసెంబర్ 13

రెవిన్యూబోర్డు వ్రిధమ సభ్యుడు నేషనల్ సేవింగ్స్ ఆర్గనైజేషన్ డైరెక్టరు అయిన శ్రీ కె. యం. ఉన్నితన్ నేషనల్ సేవింగ్సు ఉద్యమంలోవిద్యార్థుల పాత్రను గురించి వివేకవర్ధనీకాలేజీలో బహుమతి ప్రదానము గావించుతూ ఉద్బోధించారు.

కాలేజీ విద్యార్థులలో అధికంగా స్మాల్ సేవింగ్స్ ప్రోగుచేసిన వారికి బహుమతులను కాలేజీ ఆవరణలో పంచారు. రెండు మాసాలలోగా 45 వేల రూపాయలను ప్రోగు చేశారు విద్యార్థులు.

శ్రీఉన్నితన్ మాట్లాడుతూ విద్యార్థులుచేసిన సేవను శ్లాఘించారు. సేవింగ్స్ ఉద్యమంతో ప్రజలవద్దనుండి గడించిన ధనమును అభివృద్ధి కార్యకలాపాలకు వినియోగపరచడం, విద్యార్థులు తమ బాధ్యతను గుర్తెరింగి ఉద్యమపు వుద్దేశ్యాలను వ్యాప్తిలోనికి తీసుకొని రావడం గొప్ప విషయమన్నారు. వివేకవర్ధనీ కాలేజిని ఇతర కాలేజీలవాళ్ళు కూడా ఆదర్శంగా తీసుకొనగలరని ఆశిస్తున్నామన్నారు.

కళాశాల ప్రిన్సిపాలు బహూమతులకు స్వాగతం చెప్పారు.

— —

### వెనుకబడిన జాతుల వారిసదస్సు

హైద్రాబాద్, డిసెం 13

గాంధీ భవన్‌లో హైద్రాబాదు వెనుకబడిన జాతుల వారి సదస్సు జరిగింది. శ్రీ కె. లక్ష్మీనారాయణ దీనికి అధ్యక్షత వహించారు.

శ్రీ పి. వి. నరసింహారావు యం. ఎల్. ఏ. మాట్లాడుతూ అంటరానితనం అనేతత్త్వం పొందేదేశంసామ్యవాద సిద్ధాంతానికి అనుగుణంగా పురోగమించ లేదనీ, యీ వెనుకబడిన జాతుల వుద్యమం వివిధ జాతుల వర్గాల మధ్యనుండే భిన్నాభిప్రాయాలను పరివేయటానికని అన్నారు.

సభలో శ్రీ బి. వెంకటస్వామి, శ్రీ బి. యన్. రాజు కూడా ప్రసంగించారు.

— —

## ఇండియా-చైనా సరిహద్దు సంప్రదింపులు

అధికారబృందాలచేనివేదిక పూర్తి

కొత్తఢిల్లీ, డిసెంబర్ 13

ఇండియా-చైనా సరిహద్దు వివాదాన్ని గూర్చి రంగూన్‌లో ఉభయ దేశాల అధికార బృందాలు సంప్రదింపుల పూర్తిచేశాయి. ఇవి తయారు చేసిన రిపోర్టుపైసంతకాలుగూడ పూర్తి అయినవి. ఆ రిపోర్టు ఉభయ దేశాల ప్రభుత్వాలకు అందచేయ బడగలదు.

— —

## కాంగోకు సమితి సాంకేతిక సహాయం

తాత్కాలికంగా నిలుపుదల

లియోపాల్డువిల్లి, డిసెం 13

సమితిపట్ల కాంగో ప్రభుత్వవైఖరి ఏమిటో తేల్చబడనంత వరకు సమితి తాను ఇస్తున్న మూడు మిలియన్ డాలర్ల సాంకేతిక సహాయాన్ని ఆపివుంచుటకు ఉత్తర్వు చేసినది. యీ డబ్బు కాంగో సైన్యానికి శిక్షణ ఇచ్చుటకు ఉద్దేశింపబడినది.

— —

## సమితిలో చైనాసభ్యత్వ సమస్య

లండన్, డిసెంబర్ 13

అమెరికా నూతన ప్రభుత్వంతో సంయుక్త రాజ్యసమితిలో చైనా ప్రవేశ సమస్యను గూర్చి బ్రిటన్ చర్చింప వచ్చునన్న ఆశాభావాన్ని కల్గి ఉన్నదని కామన్స్‌సభలో బ్రిటిష్ విదేశాంగ సహాయ కార్యదర్శి జోసఫ్ గాడ్‌బెర్ ప్రకటించాడు.

## అల్జీరియా గ్రామ రెఫరండం

ఆఫ్రికాఆసియన్ జ్యాతీయ [illegible]

న్యూయార్క్, డిసెం 13

సంయుక్త రాజ్య సమితి ఆధ్వర్యములో అల్జీరియాభవితవ్యతానిర్ణయానికి రెఫరెండాన్ని జరుపాలని 22 [illegible] మిటీ [illegible] అల్జీరియా ప్రాతీయ సంఘటితత్వం ఐక్యత ప్రాతిపదికపై స్వయం నిర్ణయ హక్కులు అనులువరచబడేలాచూడాలని ఈ రాజ్యాలు తమ తీర్మానంలో కోరాయి.


## ప్రకటన

ప్రభుత్వ ముద్రణశాల-కర్నూలు

కర్నూలులోని ప్రభుత్వ ముద్రణశాలలో యీ క్రింద పేర్కొనబడిన ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. సీనియర్ మెషిన్ మైండర్సు:-స్కేలు రు. 50-2-64-3-85 ఖాళీలు-4

యోగ్యతలు:-

(అ) అన్ని విధములైన మెషినులను నడపగలిగి వుండవలెను.

(ఆ) కలర్, హాఫ్‌టోన్ పనులతోసహా అన్ని విధములైన పనులను సిద్ధము చేయగలిగివుండవలెను.

2. జూనియర్ మెషిన్ మైండర్సు:- స్కేలు రు. 41-2-65 ఖాళీలు-13

యోగ్యతలు:-

(అ) అన్ని విధములైన మెషినులను నడపగలిగి వుండవలెను.

(ఆ) హాఫ్‌టోన్ బ్లాకులతోసహా సింగిల్ కలర్ పనులను సిద్ధము చేయుట, ప్రింట్ చేయుట తెలిసి వుండవలెను.

3. లేయర్సుఆన్ మరియు ఫార్మ్ కేరియర్సు:- స్కేలు రు. 41-2-65 ఖాళీలు-53

యోగ్యతలు:-

(అ) అన్ని విధములైన మెషినులపై షీట్లు అందించుట బాగా వచ్చియుండవలెను. రోలర్సువాష్ చేయుటకు మరియు ఫారమ్సులను మోయగలిగి వుండవలెను. మెషిన్ చక్రములకు నూనెవేసి శుభ్రంగా వుంచుటలో మెషిన్ మైండర్లకు తోడ్పడవలెను.

4. జూనియర్ బైండర్సు:- స్కేలు రు. 41-2-65 ఖాళీలు-48

యోగ్యతలు:-

(అ) అకౌంట్ పుస్తకములతోసహా అన్ని విధములైన బైండింగు పనులు చేయుటలో ప్రత్యక్ష అనుభవముకలిగి వుండవలెను.

ఈ అన్ని ఉద్యోగములకు అభ్యర్థుల వయస్సు వారి నియామకపు తేదీ నాటికి 18 సం॥ లకు లోపుగా నుండవలెను. మూడవ ఫారం చదివిన అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వబడును.

దరఖాస్తులను కర్నూలులోని ప్రభుత్వ ముద్రణశాల అసిస్టెంటుడైరెక్టర్ గారికి 31-12-60 తేదీనగాని, అంతకు పూర్వంగాని దాఖలు చేయవలెను. దరఖాస్తులతోపాటు అభ్యర్థి వయస్సు-విద్య, సాంకేతిక యోగ్యతలు అనుభవం మొదలైన విషయములను తెలుపు సర్టిఫికెట్లయొక్క ప్రతులను జతపరచవలెను. దరఖాస్తులను తెల్ల కాగితంపై వ్రాయవలెను. వాటిలో అభ్యర్థియొక్క కులము, జాతి, జన్మస్థానం, మాతృభాష, పూర్తి చిరునామాకు సంబంధించిన వివరములను పేర్కొనవలెను. ఇంటర్వ్యూ లేదా పరీక్షకు ఎన్నిక చేయబడిన అభ్యర్థులు అందు నిమిత్తం తమ స్వంత ఖర్చుతో కర్నూలులో హాజరు కావలెను. జులై నెలలో చేయబడిన యీ ఆఫీసుప్రకటనను అనుసరించి పై ఉద్యోగములకు దరఖాస్తుచేసినవారు మరల దరఖాస్తు చేయవలసిన అవసరములేదు.

సం॥ ఆర్. సిద్దిక్,

స్పెషల్ ఆఫీసర్



## అమ్మకం

బాగా నడుచుచున్న స్థితిలోగల రెండు కార్లు ఒకటి ఆస్టిన్ సెడన్ కార్ 1952 మోడల్, రెండవది వాన్‌గార్డు 1955 మోడల్ కార్లను కొనుటకుగాను సీల్డు టెండర్లు దిగువ సంతకముచేసినవారికి 21-12-1960 సా॥ 3-00 గంటలవరకు అందునట్లు పంపవలెను. ఈ కార్లను హైద్రాబాద్ ఫతేమైదాన్ రోడ్డులోగల మా కార్యాలయములో ఆఫీసు పని వేళలలో తనిఖీ చేసుకోవచ్చును. ఏ కారణముచూపక ఏ టెండరైన అంగీకరించుట లేక నిరాకరించుటకు మేము హక్కు కలిగియున్నాము.

ఫతేమైదాన్‌రోడ్, హైద్రాబాద్-దక్ష. } సేల్స్ అండ్ పర్చేజ్ ఆఫీసర్, నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్.



తామర, గజ్జి, తదితర చర్మవ్యాధులకు శక్తివంతముగా పనిచేయు

రింగోజోన్

ఆయింట్‌మెంట్ లేక లోషను

RINGOZONE

RINGWORM OINTMENT... LOTION

జోన్ కెమికల్ కంపెనీ, బొంబాయి-13



నేడే చూడండి! నేడే చూడండి!!

పద్మిని ప్రదర్శించిన దశావతార నృత్యమును కనులార గాంచి తరించండి!

కృష్ణా పిక్చర్సు

దేసింగురాజు

కథ

దీపక్ మహల్ హైద్రాబాద్. — రాజేశ్వర్ సికింద్రాబాదు

ఆటలు: 6-00 మరియు 9-30 గం॥

(Trupix) —శ్రీ ఫిలింస్ రిలీజ్.



నేటిరాత్రి నేటిరాత్రి

# గ్రామ వార్తలు

## శ్రీ త్యాగరాజ తృతీయ ఉత్సవాలు

హుజూరునగర్, డిసెం 13

హుజూరునగరు ఫిర్కాసంఘ కార్యాలయంలో శ్రీ నార్సరాజు సీతారాంచంద్రరావుగారి అధ్యక్షతన సుమారు 50 మంది కళాభిమానులు, పురప్రముఖుల సమావేశం ఒకటి జరిగి 1961 ఫిబ్రవరి నెలలో శ్రీ త్యాగరాజ తృతీయఉత్సవాలు విజయవంతముగా నిర్వహించుటకుగాను 27 మందితో కూడిన ఒక ఆహ్వాన సంఘమును ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు. దాని వివరాలు ఇవి-

అధ్యక్షులు: గాయం శీతారాంరెడ్డి పట్టణ మున్సిపల్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు: కొంతిరెడ్డి వెంకటరెడ్డి. ఉపాధ్యక్షులు: నార్సరాజు సీతారాంచంద్రారావు, కోశాధ్యక్షులు: కామిశెట్టి చిన నర్సయ్య, (ప్రధాన కార్యదర్శి) కోటా నారాయణ, సంయుక్త కార్యదర్శి బ్రహ్మారెడ్డి.

సభ్యులు: 21 మంది వివిధ గ్రామాలకు చెందినవారు.

ఆహ్వాన సంఘం: డి. జ్యోతి అధ్యక్షులు, నాచరావు, ఉపాధ్యక్షులు, వీరేపల్లి సుబ్బారావు ఉపాధ్యక్షులు, పి. రాంకోటేశ్వర్రావు ప్రధానకార్యదర్శి, కామిశెట్టి రాంమూర్తి సంయుక్త కార్యదర్శి, వంకాయల వీరయ్య కోశాధ్యక్షులు. 13 మంది సభ్యులు.

గతకొద్దిరెండు సంవత్సరాల నుండి ఈ గ్రామంలో శ్రీ త్యాగరాజ ఉత్సవాలు విజయవంతముగా జరుగుచున్నవి. 3 రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలలో వేలకొలది జనం పాల్గొంటూ వుంటారు.

ఉత్సవ నిర్వాణ కమిటీలు మూడు వేల రూపాయల విరాళాల సేకరణకు కార్యక్రమంను ఆరంభించినవి.

## సినీమా హాలులో పొగత్రాగుడు

ఇల్లెందు, డిసెం 13

హరిజన సేవా సంఘం ఆర్గనైజర్ శ్రీ ఆలేటి బోమయ్యగారు సినిమా హాలులో పొగత్రాగుట పోలీసుశాఖాధికారులు అరికట్టించాలని యీ దిగువ ప్రకటన చేయుచున్నారు:

స్థానిక సినిమా హాలులో పొగత్రాగ గూడదని పెద్దపెద్ద అక్షరాలతో తెలుగు, ఇంగ్లీషులలో అందరికీ బాగా కనపడు లాగున సినిమా హాలు యజమానులు వ్రాయించారు. కాని ప్రజలు చూస్తూకూడా పొగత్రాగుట మానజాలకుండా వున్నారు పొగత్రాగుడు మూలముగా కొంత మంది ప్రజలు చాలాయిబ్బందిపడుచున్నారు. పొగత్రాగుటకు ముఖ్యకారణం పోలీసువారలు అరికట్టుట జరుగనందువలననే - ఐందోబస్తుకు వెళ్లు పోలీసు జవానులు పొగత్రాగుట చూస్తూ ఏమీ చేయజాలక వారితో పాటు పోలీసులుకూడా పొగసేవించుతున్నారు. ఆరోగ్య దృష్ట్యా పొగత్రాగుటనుపోలీసువారుఅరికట్టుటజరుగాలి. ప్రభుత్వ ఆదేశాల ప్రకారము స్థానిక పోలీసు అధికారులు యీ విషయమై గట్టి చర్యలు జరుపాలని మనవి చేయుచున్నాను.

ఈ విషయముపై లోగడ స్థానిక పోలీసు అధికారులకు పొగత్రాగుట అరికట్టాలని తెలుపుకొనగా ఆ అధికారులు నిర్లక్ష్యం చేయుట జరిగినది.

## తిమ్మాపూర్‌లో గాంధీ విగ్రహ స్థాపన

మెదక్, డిసెం 13

తిమ్మాపూర్ గ్రామంలో గాంధీజీ శిలావిగ్రహస్థాపననుసమితి అధ్యక్షుడు శ్రీరామ్ రాజయ్య చేశారు.

కార్యక్రమము ప్రభాతఫేరితో ప్రారంభమైంది.

తరువాత జరిగిన బహిరంగసభలో గ్రామ పెద్దలు వుపన్యసించారు. బాపూజీ కలలుకన్న గ్రామ రాజ్య స్థాపనను గురించి జిల్లాకు అభివృద్ధి అధికారి మాట్లాడారు.

## జోగిపేటకు టెలిఫోన్ ఎక్స్‌ఛేంజ్ సౌకర్యం

జోగిపేట, డిసెం 13

జోగిపేట విరశాలంనుండి కోరుచున్న టెలిఫోన్ ఎక్స్ఛేంజికి శ్రీ కృష్ణరాజ్ సబ్‌డివిజనల్ యింజనీర్ గారు ప్రారంభోత్సవంచేశారు ఇట్టి ప్రారంభోత్సవం అకస్మాత్తుగా జర్గినను కోరిన కోరిక ఫలింపచేసే కామధేనువులాగా ధైర్య సాహసాలు పట్టుదలగల ప్రజా ప్రతినిధియైన శ్రీ బస్వమాణయ్యగారు వ్యాపారస్తులను మరియు పై అధికారులను ప్రయత్నించి యింతవరకు ఏర్పడిన పి. సి. వో. టెలిగ్రాం సౌకర్యమేగాక ప్రతి దుకాణంకు కార్యాలయములకు సౌకర్యం నిమిత్తం ఈ ఎక్స్ఛేంజి ప్రారంభోత్సవం అతిసంతోషంగా అఫీసర్‌లు, ప్రజలు, వ్యాపారస్తుల కూడికలో జరిగినది. సుమారు 25 ఫోనులు తీసుకొని 6 వేలకు పైగా ధనం ప్రభుత్వమునకు చెల్లించారు. శ్రీ వందేమాతరం రాంచందర్ రావు గారు సందేశమిస్తూ జోగిపేటకు కల్గుచున్న సౌకర్యం అభివృద్ధి ప్రశంసించుతూ ఆఫీసర్లు, ప్రజా ప్రతినిధులు ఏకాభిప్రాయంతో నడిస్తేనే దేశం బాగుపడుననుచు ఒకరికొకరు చిన్న అనే భావన వదలాలన్నారు. శ్రీ కృష్ణమాచారిగారు జోగిపేట స్థల ప్రభావమేమో కాని ఇక్కడి ప్రతివ్యక్తి ఉత్సాహం అభ్యుదయాభివృద్ధి ప్రధాన వెళుతుంటారు. ఎక్కడ లేని బ్యాంకు, ఎక్స్ఛేంజి ఇందుకు తార్కాణమన్నారు. ఏ ఉద్యమంలోనైనను అగ్రస్థాన మందుకొనుచున్న మీరు ఈ ఫోను సౌకర్యంతో ద్విగుణీకృతోత్సాహంతో గ్రామాభివృద్ధి చేయాలన్నారు. శ్రీ కృష్ణరాజ్ గారు ప్రారంభించుచు మా కర్తవ్యాన్ని నెరవేర్చుటకు మీరందరు సహకరించారని సంతోషం ప్రకటించారు. శ్రీ వందేమాతరంగారు శ్రీ బస్వమాణయ్య యమ్. యల్. ఎ. గారు అసెంబ్లీలో ప్రవేశించేటి ఇంగ్లీషును పోల్చుచు నేడు పి. యు. సి. పరీక్ష ఇచ్చిన విషయంను తెల్పుచు పట్టుదల నుదాహరించుచు ప్రశంసించారు. శ్రీ బస్వమాణయ్యగారు ఉపన్యసిస్తూ ఇక్కడ ఎన్ని పార్టీలున్నను మంచి పనులలో ఈ విధంగాకలిసికట్టుగా పనిచేయడం వలననే అన్ని సౌకర్యంలు సమకూరునన్నారు. ఇందులో తనుమనో ధనంలతో సహకరించిన వారందరికి ధన్యవాదములన్నారు. జోగిపేట వారు ప్రభుత్వానికి అనేక మొత్తంలు ఋణంగాయిస్తున్నారు కాన వీరికి సౌకర్యములు కలుగ చేయాలన్నారు. సమావేశాధ్యక్షులైన శ్రీ మున్సిఫ్ సా॥ గారు సమావేశం సమాప్తం చేస్తూ అధికారులుప్రతినిధులలోభేదము లేదన్నారు. దీనిచే దేశం లాభపడునని సెలవిచ్చారు.

## అఖిల భారత సాంఘిక విద్యా దినోత్సవము

గోరెపల్లి, డిసెం 13

తాండూరు తాలూకాకు చెందిన గోరెపల్లి గ్రామంలో" అఖిల భారత సాంఘిక విద్యాదినోత్సవం" వైభవంగ జరుపబడినది. ఉ॥ 6-30 ప్రభాతఫేరి, ఊరేగింపు 7-15ని. జండా వందనము ఉపసర్‌పంచ్ శ్రీ వెంకటరెడ్డి గారిచే జరుపబడినది. తదుపరి "సాంఘిక విద్య"అను అంశముపై స్థానిక ప్రధానోపాధ్యాయులు శ్రీఅల్లాడి మల్లేశంగార్లు, శ్రీఅనిమిరెడ్డి. శ్రీమహబూబ్ సాబ్‌గార్లు ఉపన్యసించిరి. బాలురకు మిఠాయిపంచి 9 గం. అటల పోటీలు జరిపి అందు గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు శ్రీ వెంకట్‌రెడ్డి గారిచే పంచబడినవి. ఊరేగింపులో మరియు సమావేశములో గ్రామములోని ప్రజలలో 75 శాతం హాజరయిరి.

## దుబ్బాకలో గ్రామనాయక శిక్షణ శిబిరం

మెదక్, డిసెం 13

గ్రామ నాయక శిక్షణ శిబిరాన్ని దుబ్బాక పంచాయతీ సమితి భూమపల్లిలో ఏర్పరచింది. సర్‌పంచ్ శ్రీరాజ్‌రెడ్డి జాతీయ పతాకఆవిష్కరణ జరిపారు. శిబిరాన్ని సిద్దిపేట శాసన సభ్యులు శ్రీ పి. వి. రాజేశ్వరరావు ప్రారంభించారు. శ్రీ రాజేశ్వరరావు తమప్రారంభోపన్యాసంలో గ్రామోద్ధరణకు గ్రామ సహాయకులు పూనుకొన వలయుననీ, కనుక గ్రామవాసులు శిక్షణావశ్యకతను గుర్తించాలని అన్నారు.

## రామాయంపేటలో పశు ప్రదర్శనం

మెదక్, డిసెం 13

జిల్లా స్థాయిలో రామాయంపేటలో పశు ప్రదర్శనం యీ నెలలో జరిగింది.

సమితి జిల్లాకుల నుండి 30 పశువులు యిందులో పెట్టబడినవి. చివరి రోజున దుబ్బాకసమితికి చెందినవాటిని ఉత్తమమైనవిగా నిర్ణయించి వాటికి బహుమతులు పంచారు.

## న్యూయార్కు-పత్తి

న్యూయార్కు, డిశంబరు 9

| | | |
|---|---|---|
| ప్రారంభం | 32 | 38 |
| ముగింపు | 32 | 40 |



1960 డిసెంబరు 11వ తేదీన వెలమహాస్టలు సమావేశంసందర్భంలోజరిగిన సమావేశంలో రాజా వెంకట ముత్యంరావు జటప్రోలు రాజా సాహెబ్‌ను పుష్పమాలాలంకృతులను చేశారు. రాజా వెంకటముత్యంరావు వెలమ హాస్టలుకు రు. 33348 లు విరాళ మిచ్చారు.

## విద్యార్థి సంరక్షకుల వార్షికోత్సవము

వరంగల్, డిసెంబర్ 13

ప్రభుత్వ కేంద్ర ప్రాథమిక పాఠశాల మౌలాలీలో విద్యాకమిటీ మరియు ఉపాధ్యాయుల పక్షమున సంరక్షకుల వార్షికోత్సవము శ్రీ జె. వెంకటేశ్వరరావు, ఎం. ఎ. బి. ఇ. డి. విద్యాశాఖాధికారి అధ్యక్షతనజరుపబడెను.

ఈ ఉత్సవములో సుమారు 300 విద్యార్థుల సంరక్షకులుమరియు విద్యాభిమానులు పాల్గొనిరి. విద్యాకమిటీవారు, సంరక్షకులతో సంభోధించి పాఠశాలఎడల శ్రద్ధచూపుటయెంతేని అవసరమని సూచించిరి. తదనంతరం బాలురచే సాంస్కృతిక కార్యక్రమములు ప్రదర్శింపబడెను. బాలురకార్యక్రమములు చూచి ప్రేక్షకులు ముగ్ధులైరి. విద్యాకమిటీవారు శ్రీమల్లికార్జున్ రావు, శ్రీబలరాం, శ్రీకొమురయ్య, శ్రీడా॥ నరేంద్రనాథ్, శ్రీవీరస్వామి, శ్రీసింగారం మొదలగువారలు పాఠశాల అభివృద్ధికొరకై తాము సదా సంసిద్ధులమై యున్నామనిరి.

శ్రీ వీరారెడ్డి బి.ఎ.బి.ఇ.డి. ఉప విద్యా శాఖాధికారిగారు పాఠశాల ఉపాధ్యాయ వర్గము ఐకమత్యముతో ప్రణాళికేతర పనులను కూడా నిర్వహించుచున్నారనిరి.

అధ్యక్షోపన్యాసములో వారు తెలిపించిన బాలుర సాంస్కృతిక వినోదములను గురించి ప్రేక్షకులకు ఆహ్లాదకరమగునట్లుగా యున్నవనిరి.

# రాకపోకలు

సహకార, దేవాదాయాల శాఖా మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి డిసెంబర్ 21వ తేదీ ఉదయం 7 గంటలకు బయలుదేరి భద్రాచలం వెడుతారు. ఆయన డిసెంబర్ 26, 27 తేదీలలో చెర్ల కూనవరం పర్యటిస్తారు.

ప్రణాళికా శాఖా మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి డిసెంబరు 15వ తేదీ ఉదయం 8 గంటలకు బయలుదేరి మెదక్ వెడతారు. అక్కడినుంచి మంజీర, పోచారమువెళ్ళి అదేరోజు మధ్యాహ్నం 2న్నరగంటలకుహైదరాబాదుకు తిరిగివస్తారు.

ఆర్థిక, న్యాయశాఖల మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి డిసెంబరు 17న ఉదయం 7-30 గం. లకు బయలుదేరి పెదకొడమగుండ్ల (వల్నాడు తాలూకా) వెడతారు. చర్ల గుడిపాడు, గురజాలలో కూడ పర్యటించి అదేరోజు సాయంత్రం 6 గం. లకు హైదరాబాదు బయలుదేరుతారు.

పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు డిసెంబరు 15వ తేది ఉదయం 8 గం. లకు బయలుదేరి మెదక్ వెడతారు, తరువాత, పోచారముకు కూడ వెళ్లి అదేరోజు సాయంత్రం 6 గం. లకు హైదరాబాదుకు వస్తారు.

## తిరుప్పావు ఉత్సవాలు

తిరుమలై తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో బాలాజీభవనములో ఈనెల 15 నుండి 1961 జనవరి 14 వరకు తిరుప్పావు ఉత్సవం జరుపబడుతుంది. దీనికి శ్రీ ఆరావముదుఅయ్యంగార్ ప్రారంభోత్సవం చేస్తారు. ఈ ఉత్సవాన్ని అగ్నిహోత్రం రామానుజతాతాచార్ (కుంభకోణం) నిర్వహిస్తారు. ప్రతిరోజు ఉదయం 6-30నుండి 7-30 వరకు తిరుప్పావు పఠన జరుగుతుంది. సాయంత్రం 6-30 నుండి 8 గంటలవరకు తిరుప్పావుపై ప్రసంగాలు ఉంటాయి.

## డిల్‌చక్కు ఉత్పత్తి

బ్రిటిషు సంస్థతో ఒప్పందం

హైదరాబాద్, డిసెం 13

బ్రిటిషు సంస్థ మెస్సర్సు కీయర్నీ అండ్ ట్రెకర్-సి.వి.ఏ. లిమిటెడు, హైదరాబాదులోని ప్రాగాటూల్సు కార్పొరేషన్ 1960 అక్టోబరు 26 వ తేదీన సంతకాలు చేసిన ఒప్పందము ఫలితంగా ప్రాగాటూల్సు కార్పొరేషనుకు అంతర్జాతీయ ప్రమాణాల మేరకు డ్రిల్‌చక్కు తయారు చేయడానికి నమూనాలను, తయారీ పద్ధతులను, సాంకేతిక విజ్ఞానాన్ని సమకూర్చడానికి బ్రిటిషు సంస్థ అంగీకరించింది. భారతీయ సాంకేతిక సిబ్బందికి శిక్షణ సౌకర్యాల కల్పనకు కూడా అంగీకరించింది. ఈ ఒప్పందం ఫలితముగా ప్రపంచ ప్రసిద్ధి చెందినఉత్పరికరాలను భారతదేశం తొలిసారిగా దేశీయావసరాలకేగాక ఎగుమతికి కూడా తయారు చేయగలదు. ప్రాగాటూల్సు కార్పొరేషను తరపున యూరప్‌లో ఆర్థిక వ్యవహారాల భారత కమీషనరు జనరల్ శ్రీ టి. స్వామినాథన్ ఐ.సి.యస్. బ్రిటిషు సంస్థ తరపున శ్రీ ఇ. ఆరాస్ లండను లోని ఇండియా భవనంలో ఆ ఒప్పందంపై సంతకాలు చేశారు.

ప్రాగాటూల్సు కార్పొరేషను విస్తరణ కార్యక్రమం క్రింద మరో బ్రిటిషు సంస్థ మెస్సర్సు యఫ్.ప్రాల్ అండ్ కో తోడ్పాటుతో రేఘచక్కులనూ, మెస్సర్సు ఎ. ఎ. జోన్సు అండ్ షిప్‌మన్ లిమిటెడు తోడ్పాటుతో టూల్ అండ్ కట్టర్ గ్రైండర్లు తయారవుతాయి. కొత్త ఫ్యాక్టరీకి, యంత్రపరికరాలకు 1 1/2 కోట్ల రూపాయలు వ్యయమయ్యే ప్రతిపాదనలను భారత ప్రభుత్వం మంజూరు చేసింది.

## పరిస్థితుల కనుగుణంగా బాధ్యత నిర్వహించాలి

వరంగల్ ఉపాధ్యాయ సభలో శ్రీ రాంలాల్ హితవు

వరంగల్, డిసెం 13

ఉద్యోగుల న్యాయమైనకోరికలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సదా పానుభూతితో పరిశీలిస్తుందని డిసెంబర్ 10న వాన్మకొండ ప్రభుత్వమాధ్యమిక పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయుల సభలోమాట్లాడుచు విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ ఎన్. రాంలాల్ అన్నారు.

అధికార వికేంద్రీకరణవలన కలిగిన మార్పుల కనుగుణంగా ఉపాధ్యాయులు తమవిధులను శ్రద్ధతో నెరవేర్చాలని వారుకోరారు.

జిల్లా పరిషత్తుల పంచాయత్‌సమితుల ఆధ్వర్యంలో నిర్వహింపబడుచున్న పాఠశాలలందలి ఉపాధ్యాయుల గోడును తెలియజేయు విజ్ఞప్తి పత్రాన్ని యీ సభ నేర్పాటుచేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం శ్రీ రాంలాల్‌కు సమర్పించింది.

వికేంద్రీకరణవల్ల విద్యాశాఖకు పరిషత్తులకు, సమితులకు ఎట్టి అధికారాలున్నవో తెలియుటలేదనీ, దీనివల్ల అహోమయ పరిస్థితి ఏర్పడిందనీ, ఉపాధ్యాయులు విద్యాభివృద్ధిలో తగు పాత్ర తీసికొనుటకు విద్యాప్రణాళికలో వారికి తగు పాత్ర కల్పించాలనీ పైవిజ్ఞప్తిపత్రంలో పేర్కొనబడింది.

వరంగల్ ఎమ్.జి.ఎమ్. వైద్యాలయంలో చికిత్స నందుచున్న మహబూబాబాద్ ప్రధానోపాధ్యాయుని శ్రీ రాంలాల్ వైద్యాలయమునకు వెళ్ళి పరామర్శించారు.

మహబూబాబాదు ఉపాధ్యాయుల సభలోమాట్లాడుచు ఉపాధ్యాయులు రక్షణకై తగుచర్యలుతీసుకోబడినవనీ, ఇక వారు భీతిమాని తమ విధులు సక్రమంగా నిర్వర్తించాలనీ శ్రీ రాంలాల్ కోరారు.





మెసర్స్ శిల్పసూర్యనారాయణ
మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్-హైదరాబాదు
ఫోన్ నెం. 4412


హైదరాబాద్, డిసంబర్ 13

(క్వింటల్ ధరలు)

| | | |
|---|---|---|
| నానకరాంబు | 50-20 | 52-00 |
| గర్కులు | 41-50 | 43-50 |
| పాలకుర్కులు | 47-00 | 50-00 |
| 24 నంబర్లు | 64-80 | 66-00 |
| బంగారుతీగెలు | 60-70 | 65-00 |
| గుజ్జులు | 51-00 | 53-00 |
| గొటెలియ్యం | 40-00 | 42-00 |
| కుసుమలియ్యం | 58-00 | 59-10 |
| దొడ్డియ్యం | 48-20 | 50-90 |
| నెంబర్లు ౩॥ | 51-00 | 53-80 |
| సాంబర్లు | 62-50 | 66-00 |
| కొత్తసాంబర్లు | 54-00 | 57-00 |
| మాకలు | 32-00 | 44-00 |
| వరంగల్ సాం॥ | 72-00 | 73-00 |
| బన్సీగోధుమలు | 62-00 | 65-00 |
| కుస్మలు | 60-00 | 64-00 |
| కందులు పెద్దవి | 40-00 | 46-00 |
| కందులు చిన్నవి | 38-00 | 42-00 |
| మినుములు | 40-00 | 48-00 |
| పెసలు | 47-00 | 48-00 |
| పెల్లం కొ॥ | 36-00 | 50-00 |
| పెసళ్ళు కొ॥ | 40-00 | 46-00 |
| తెల్లజొన్నలు | 37-50 | 47-50 |
| పచ్చజొన్నలు | 81-50 | 84-75 |
| మిరపకాయలు | 135-00 | 180-00 |
| పసుపు | 100-00 | 108-00 |
| ఉల్లిగడ్డ కొ॥ | 15-00 | 26-00 |
| చింతపండు కొ॥ | 45-00 | 90-00 |
| నల్ల పులువలు | 37-00 | 42-00 |
| తెల్లనువ్వులు | 108-00 | 120-00 |
| వడ్లు | 40-00 | 42-00 |
| పెద్ద కందిపప్పు | 60-00 | 66-00 |
| పెసరపప్పు | 53-50 | 58-00 |
| పెసరపప్పు | 56-25 | 57-15 |
| మినుపపప్పు | 60-00 | 60-75 |
| ఆముదాలు | 66-00 | 67-00 |
| శనకపిండి | 62-50 | 64-30 |
| ఇలాతిదాన చ॥ 18 | 79-00 | 75-00 |
| యెర్రనువ్వులు | 104-00 | 108-00 |
| యెర్ర బొబ్బర్లు | 50-00 | 51-00 |
| క్విట్‌లో ధరలు | | |
| అల్లం | 50-00 | 55-00 |
| యెల్లిగడ | 38-00 | 50-00 |
| పల్కునపెసె | 182-50 | |
| ధనియాలు కొ॥ | 60-00 | 105-00 |
| శర్కరి, గోధుమలు | | |
| లంకవస్త్రులు | 39-00 | 40-00 |
| యెర్రగోధుమలు | 48-50 | 50.00 |
| పత్తిగింజలు | 34-50 | 35-50 |
| శర్కరిలు | 68-00 | 80-00 |
| లంకపప్పు | 39-00 | 40-00 |

ఈ క్రారము యీరోజు అయిన రలు వ్రాయించాము. గిట్టిన సరుకులు పనచ్చును; తెప్పించుకో వచ్చును.

## వెండి, బంగారు ధరలు

నిర్దంబర్ బజారు, ఫోన్ నెం. 4830

హైదరాబాద్, డిసంబర్ 13

| | |
|---|---|
| బంగారం | 133.25 |
| అశోక్ చీపులు | 133-50 |
| సవరను | 69-00 |
| వెండి 100 తుః | 226-00 |
| చిల్లర | 2-31 |


చిక్కడపల్లిలో 4 ఇండ్ల
వేలం అమ్మకము
ప్రతి ఇల్లు సుమారు 800 చ. గజముల స్థలములో నిర్మించబడి, నల్లా, లైటు డ్రైనేజి మున్నగు సౌకర్యములు గలిగియున్న వాటిని 18-12-1960 ఆదివారం ఉ॥ 10-0 గం॥ వేలం వేయబడును. రిజిస్టరీ అయిన తరువాత స్వాధీనపరుచబడును. స్వర్ణావకాశమును వినియోగించుకోండి.
సూఫి బ్రదర్స్ అండ్ గుడ్‌విల్ ప్రాపర్టీ ఆక్షనీర్స్ జాంబాగ్‌రోడ్, అశోక్‌టాకీస్ వద్ద రిజిష్టర్డు నెం. 837.
(A. A.)

4 వ సంయుక్త వారం!
మంజీరా ఫిల్మ్స్ వారి
చివరకు మిగిలేది
నిర్మాత: వి.పురుషోత్తమరెడ్డి
దర్శకత్వం: జి.రామినీడు
సాగర్ మనోహర్
హైదరాబాద్ సికింద్రాబాద్
రామా- వరంగల్
ఆటల సమయాలు: 6-00, 9-30.
(Trupix) —విజయ విడుదల.

అల్జీరియా
మృతులసంఖ్య
వెయ్యివరకూ ఉన్నదని
సమితిసంఘంలో వెల్లడి
ఐక్యరాజ్యసమితి, డిసెం 13
గత 48 గంటలలో సుమారు 1000 మంది అల్జీరియన్లు చంపబడ్డారని ఐక్యరాజ్య సమితి రాజకీయ సంఘంలో బర్మాకు చెందిన ఉతంత్ చెప్పారు. తమకందిన సమాచారాన్నిబట్టి ఆ వివరాలిచ్చానన్నారు.
60 మందే చనిపోయారట
అల్జీర్స్, డిసెం 13: ఫ్రెంచిసమాచార శాఖాధికారి జాక్వెస్ అల్జీరియా కలతలలో 60 మంది చనిపోయారనీ అందులో నలుగురు ఐరోపా వారనీ అన్నారు.

20 వ సంయుక్త వారము
వి. వి. వి. యస్. యమ్. వారి
భక్తి విక్రమార్క

శాయ్‌టాకీస్ రీగల్
బొల్లారం హైదరాబాద్
నేడు 2 ఆటలు: 6-0, 9-30.
మరియు హైహిందీ- సూర్యాపేట్ ప్రేమ్- నల్గొండ.
— అమర్ పిక్చర్స్ విడుదల.

16-12-60 శుక్రవారంనుండి
మ్యాటినీతో ప్రారంభం
దేవదాస్
(తెలుగు)
(కొత్త ప్రింటు)
తా॥ నాగేశ్వరావు, సావిత్రి.
మినర్వా
సికింద్రాబాద్.
ఆటలు: 2-30, 6-0, 9-30.
ఉదయశ్రీ విడుదల.
(Nima)

16-12-60 శుక్రవారం విడుదల
మీ సీట్లను ముందుగా బుక్‌చేసుకోండి!
ప్రముఖ నగరములలో మహోన్నత దృశ్యముల చూచి ఆనందించండి.
ఈగిల్ ఫిల్మ్స్
సింగపూర్
EAGLE'S SINGAPORE
SHANTI SAMANTA SHANKER JAIKISHAN

తా॥ పద్మినీకపూర్, పద్మిని, మరియు మెనడె, శశికల, మదన్‌పురి కె. ఎన్. సింగ్, విలిన్, హెలెన్ మరియు ఆగ.
దర్శకత్వం: శక్తి సామంత్.
సంగీతం: శంకర్ జైకిషన్.
రాయల్ హైద్రాబాదు. కృష్ణా హైద్రాబాదు.
శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-15, 3-30, 6-30, 9-30 గం॥
అలంకార్. సికింద్రాబాదు.
శుక్ర, శని 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
ఆదివారం 4 ఆటలు: 12-15, 3-30, 6-30, 9-30 గం॥
రాయల్ మరియు అలంకార్‌లలో ప్రవేశరుసుము:
రు. 3/-, 2-50, 2/-, 1-50, 1-00, 0-50,
కృష్ణాలో రు. 1-50, 1-20, 0-90, 0-70, 0-50.
రాయల్ మరియు అలంకార్ థియేటర్లలో ఉ॥ 11-0 నుండి 1-0 గం॥ ఆటల సమయములలో హెచ్చు తరగతులకు అడ్వాన్స్ బుకింగ్.
(Trupix) —మహేశ్వరి పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి
ఎం.ఆర్. ఎం. ప్రొడక్షన్సు
మా వూరి అమ్మాయి
లిబర్టి హైద్రాబాద్ ప్రకాష్ మంగల్‌హాట్, హైద్రాబాద్ అలంకార్ సికింద్రాబాద్.
ఆటలు: 6-0 మరియు 9-30.
ఉన్నత తరగతులకు అడ్వాన్సుబుకింగ్ గలదు.
(Trupix) —కర్నాటక ఫిల్మ్స్ విడుదల.

16-12-60 నుండి విడుదల
గగుర్పాటు కలిగించు నృత్యము, శ్రావ్యమైన పాటలతో వినోదమునిచ్చు ఉత్తమ చిత్రము.

(గేవాకలర్ నృత్యములు) (తెలుగు)
తా: అంజలి, నాగేశ్వరరావు, రేలంగి, గిరిజ, గుమ్మడి, సూర్యకాంతం.
కమల్ హైద్రాబాదు ప్యారడైజ్ సికింద్రాబాదు మార్కండేయ వరంగల్ మోహన్ నిజామాబాదు.
ఆటలు: 2-30, 6-0, 9-30.
కమల్ టాకీసులో నూతనరేట్లు: రు. 3/50, 2/50, 2/- 1/50, 1/- 0-50. న పై.
—ఈ సు ఇండియా విడుదల.
Trupix.


Edited Printed and Published by N. Narotham Reddy MA for the Golkond Publication Limitd At the Golkonda Printing Prees Hyderabad